

# పల్లె వెలుగు


తెలుగు జాతీయ దిన పత్రిక

అవినీతిపై నిఘా

RNI-APTEL/2012/46499

GST No.37ACDFM5465G1Z1

నిత్య స్ఫూర్తి ప్రదాత టాగూర్




సంపుటి : 14 | సంచిక : 128 | తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ | ఎడిటర్ : మహేష్ యాదవ్ | 08-05-2026 | పేజీలు :12 | వెల :03/-


## టిటిడి నెయ్యి కొనుగోళ్లపై కమిటీ



అమరావతి బ్యూరో : తిరుమల తిరుపతి దేవస్థానంలో నెయ్యి కొనుగోళ్లకు సంబంధించిన అంశాలపై విచారణ జరిపిన వన్‌మ్యాన్ కమిటీ నివేదిక ఆధారంగా రాష్ట్ర ప్రభుత్వం హై లెవల్ కమిటీని ఏర్పాటు చేసింది. పరిపాలన శాఖ జి.ఓ 900ను గురువారం జారీ చేసింది. ఇంతకుముందు ప్రభుత్వం జి.ఓ.ఆర్.టి నెం.458 ద్వారా వన్‌మ్యాన్ కమిటీని నియమించగా, ఆ కమిటీ ఏప్రిల్ 24న తన నివేదికను సమర్పించింది.

## మిథోస్ ఎఐ కొత్త ముప్పు



ఆంథ్రోపిక్ అభివృద్ధి చేసిన అధునాతన కృత్రిమ మేధస్సు మోడల్ 'మిథోస్' ఇప్పుడు ప్రపంచవ్యాప్తంగా భద్రత రంగంలో కొత్త ముప్పును తెస్తుంది.. దీనిపై ప్రభుత్వాలను వేగంగా స్పందించేలా చేస్తోంది. కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ అగ్రశ్రేణి బ్యాంకర్లతో నిర్వహించిన ఉన్నత సమావేశంలో ప్రధాన చర్చగా నిలిచింది.

## హంటా వైరస్ కలకలం




అమరావతి : ప్రపంచాన్ని గతంలో అనేక వైరస్‌లు వణికించాయి. 19 మహమ్మారి, దాని వేరియంట్ల ప్రభావం ఇంకా పూర్తిగా తగ్గకముందే, తాజాగా హంటా వైరస్‌పై చర్చ మళ్లీ మొదలైంది. ఒక క్రూయిజ్ షిప్‌లో ముగ్గురు మరణించిన ఘటనతో ఈ వైరస్‌పై ఆందోళనలు పెరిగాయి. అయితే ప్రకారం, ప్రస్తుతం సాధారణ ప్రజలకు ప్రమాదం తక్కువగానే ఉందని చెబుతోంది.

# పాలనలో వేగం –అభివృద్ధికి మార్గం



ప్రభుత్వ యంత్రాంగం పనితీరుపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్పష్టమైన లక్ష్యాలను నిర్దేశించారు. అమరావతిలో కలెక్టర్ల కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ పాలనలో సమూల మార్పులు రావాలని ఆకాంక్షించారు. ప్రభుత్వ సేవలు కేవలం గణాంకాలకు పరిమితం కాకుండా.. క్షేత్రస్థాయిలో ప్రజలకు చేరినప్పుడే నిజమైన అభివృద్ధి సాధ్యమవుతుందని స్పష్టం చేశారు.సీఎం చంద్రబాబు మాట్లాడుతూ.. 'ప్రజల్లో 90 శాతం సంతృప్తి సాధించడం అనేది కేవలం ఒక లక్ష్యం మాత్రమే కాదు.. అధికారుల తప్పనిసరి బాధ్యత. ప్రజల ముఖాల్లో కనిపించే సంతోషమే అధికారుల అసలైన 'ప్రోగ్రెస్ రిపోర్ట్'.

# మమతకు షాక్ అసెంబ్లీ రద్దు



పశ్చిమ బెంగాల్ అసెంబ్లీని ఆ రాష్ట్ర గవర్నర్ ఆర్.ఎన్. రవి గురువారం రద్దు చేశారు. ముఖ్యమంత్రి పదవికి తృణమూల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు మమతా బెనర్జీ రాజీనామా చేయకపోవడంతో.. గవర్నర్ ఈ నిర్ణయం తీసుకున్నారు. బెంగాల్‌లో శనివారం కొత్త ప్రభుత్వం కొలువుదీరనుంది. శుక్రవారం బీజేపీ శాసనసభాపక్షం సమావేశం కానుంది. ఈ సమావేశంలో శాసనసభాపక్ష నేతను ఎమ్మెల్యేలు ఎన్నుకోనున్నారు. అసెంబ్లీ రద్దుతో మమతా బెనర్జీ ప్రభుత్వాన్ని గవర్నర్ రవి బర్తరఫ్ చేసినట్లు అయింది. 294 స్థానాలు ఉన్న పశ్చిమ బెంగాల్ అసెంబ్లీకి రెండు విడతలుగా ఎన్నికలు జరిగాయి. మే 4వ తేదీన ఈ ఎన్నికల ఫలితాలు వెలువడ్డాయి. పశ్చిమ బెంగాల్ రాష్ట్రంలో అధికారాన్ని బీజేపీకి ఓటర్ కట్టబెట్టాడు. దీంతో సొంతంగా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసే స్పష్టమైన మెజార్టీ ఓటర్ ఇచ్చారు.




# అమరావతిలో 500 పడకల సామర్థ్యంతో ఆసుపత్రి

ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి వైద్య రంగంలో మరో భారీ మైలురాయిని అధిగమించింది. ప్రజారాజధానిలో అత్యాధునిక వైద్య సేవలను అందుబాటులోకి తెచ్చే లక్ష్యంతో ప్రముఖ వైద్య సంస్థ కృష్ణా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ తన శాఖను ఏర్పాటు చేయనుంది. దీనికి సంబంధించి ఏపీ సీఆర్‌డీఏ అధికారులతో కిమ్స్ యాజమాన్యం గురువారం అధికారికంగా లీజు ఒప్పందం కుదుర్చుకుంది.నిడమర్రులో 2 ఎకరాల కేటాయింపు అమరావతిలోని మంగళగిరి మండలం, నిడమర్రు రెవెన్యూ గ్రామ పరిధిలో ఈ ఆసుపత్రి నిర్మాణానికి ఏపీ సీఆర్‌డీఏ 2 ఎకరాల భూమిని లీజు ప్రాతిపదికన కేటాయించింది.

**ఆసుపత్రి ప్రత్యేకతలు:**

మొత్తం 500 పడకలతో ఈ మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రిని నిర్మించనున్నారు. గుండె సంబంధిత వ్యాధులు, న్యూరో సర్జరీ, నెఫ్రాలజీ వంటి అన్ని రకాల కీలక విభాగాల్లో అత్యాధునిక వైద్య సేవలు ఇక్కడ అందుబాటులోకి రానున్నాయి. అమరావతి రాజధాని ప్రాంత ప్రజలకే కాకుండా, పరిసర జిల్లాల ప్రజలకు కూడా అత్యున్నత ప్రమాణాలతో కూడిన కార్పొరేట్ వైద్యం చేరువ కానుంది.రాజధానిలో మౌలిక సదుపాయాల కల్పనతో పాటు, వైద్య, విద్యా రంగాలకు ప్రభుత్వం పెద్దపీట వేస్తోంది.

# జీడీడీపీ లక్ష్యం రూ.62,751 కోట్లు

మాట్లాడుతున్న సీఎం చంద్రబాబు



తలసరి ఆదాయం రూ.2,29,866

రాష్ట్రంలో 24వ స్థానంలో కర్నూలు జిల్లా

స్థూల ఉత్పత్తిలో 15వ స్థానం

కలెక్టర్ల సమావేశంలో దిశానిర్దేశం చేసిన సీఎం చంద్రబాబు

హాజరైన మంత్రి టీజీ భరత్, కలెక్టర్ డా. సిరి

జిల్లా ఆర్థికాభివృద్ధికి సూచికగా నిలిచే జిల్లా స్థూల ఉత్పత్తి (జీడీడీపీ), జిల్లా తలసరి ఆదాయం (పీసీ) వృద్ధి రేటులో 2025–26లో జిల్లా బాగా వెనుకబడింది. తలసరి ఆదాయంలో ప్రమాదకర స్థాయిలో 24వ ర్యాంక్‌తో సరిపుచ్చుకోవాల్సి వచ్చింది. 2026–27 ఆర్థిక సంవత్సరంలో వృద్ధి రేటు సాధించాలని, జిల్లా స్థూల ఉత్పత్తి రూ.62,751కోట్లు సాధించాలని కలెక్టర్‌కు సీఎం చంద్రబాబు సూచించారు. వ్యవసాయం సహా అనుబంధ రంగాలు, పారిశ్రామిక, సేవా రంగాల్లో గణనీయమైన పెరుగుదల సాధించాలని దిశానిర్దేశం చేశారు.

# ఇండియా కూటమి ఇక లేనట్టే –డీఎంకే



ఇంటర్నెట్ డెస్క్: తమిళనాట విజయ్ సారథ్యంలోని టీవీకే పార్టీకి కాంగ్రెస్ మద్దతు ప్రకటించడం ఇండియా కూటమిలో పెను కలకలం రేపుతోంది. ఈ విషయంలో డీఎంకే సీనియర్ నేత టీకేఎస్ ఇళంగోవన్ మరోసారి తీవ్ర వ్యాఖ్యలు చేశారు. ఇండియా కూటమి కథ ముగిసిందని అన్నారు. ఎంతో కాలంగా అండగా నిలిచిన డీఎంకేను కాంగ్రెస్ మోసం చేసిందని మండిపడ్డారు. కాంగ్రెస్ నిష్క్రమణ తరువాత వీసీకే, లెఫ్ట్ పార్టీలు డీఎంకే వెంట ఉంటాయా? అన్న ప్రశ్నకు కూడా ఇళంగోవన్ బదులిచ్చారు. తమకు నచ్చిన మార్గాన్ని ఎంచుకునే స్వేచ్ఛ వారికి ఉంటుందని అన్నారు.

# తమిళ రాజకీయాల్లో బిగ్ ట్విస్ట్

## –విజయ్‌కు మద్దతు

తమిళనాడు రాజకీయాల్లో 2026 అసెంబ్లీ ఎన్నికల ఫలితాల తర్వాత ఊహించని పరిణామాలు చోటుచేసుకుంటున్నాయి. నటుడు విజయ్ స్థాపించిన తమిళగ వెట్రి కళగం 108 సీట్లతో అతిపెద్ద పార్టీగా అవతరించింది. ఈ నేపథ్యంలో ప్రభుత్వ ఏర్పాటుకు అవసరమైన మ్యాజిక్ ఫిగర్ (118) కోసం ఇతర పార్టీల మద్దతు కీలకంగా మారింది.మళ్ళీ తెరపైకి రిసార్టు రాజకీయాలు గవర్నర్ నిర్ణయంపైనే అందరి కళ్లు



తమిళనాడు రాజకీయ వేదికపై మళ్ళీ 'రిసార్టు రాజకీయాలు' వేడెక్కాయి. గత కొద్దిరోజులుగా నెలకొన్న అనిశ్చితికి తెరదించుతూ, త్వరలోనే ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయబోతోందని ఆ పార్టీ సీనియర్ నాయకుడు అన్బళగన్ ధీమా వ్యక్తం చేశారు. రాష్ట్రంలో ఎవరూ ఊహించని విధంగా ఒక 'అద్భుతం' జరగబోతోందని ఆయన వ్యాఖ్యానించడం ఇప్పుడు రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశమైంది. 118 మంది ఎమ్మెల్యేల మద్దతు మాకే అన్బళగన్ మీడియాతో మాట్లాడుతూ.. 'మాకు ప్రస్తుతం 118 మంది ఎమ్మెల్యేల మద్దతు లభిస్తోంది. రాజ్యాంగ బద్ధంగా, ప్రజాస్వామ్య బద్ధంగా మేమే ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తాం. ఇతర పక్షాల మద్దతు కూడా మాకు లభించబోతోంది' అని ఆయన పేర్కొన్నారు.

# మహానాడు కమిటీ కన్వీనర్‌గా లోకేశ్

నెల్లూరు జిల్లాలో టీడీపీ మహానాడు నిర్వహించనున్నారు. ఈ నిర్వహణ కోసం వివిధ కమిటీలను పార్టీ హైకమాండ్ నియమించింది. అందుకు సంబంధించిన వివరాలను గురువారం విడుదల చేసింది.శ్రీపొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా కోవూరు నియోజకవర్గ పరిధిలోని ఇఫ్కో కిసాన్ సెజ్ వేదికగా టీడీపీ మహానాడు- 2026 ను నిర్వహించనున్నారు. మహానాడు నిర్వహణకు వివిధ కమిటీలను పార్టీ హైకమాండ్ నియమించింది. మొత్తం 21 కమిటీలను నియమించింది. సమన్వయ కమిటీ కన్వీనర్‌గా పార్టీ జాతీయ కార్యనిర్వాహక అధ్యక్షుడు నారా లోకేశ్ నియమించింది. ఈ మహానాడు మే 27న ప్రారంభమై.. 29వ తేదీతో ముగియనుంది.



మహానాడు నిర్వహణ కోసం మే 6వ తేదీన ఇఫ్కో కిసాన్ సెజ్‌లో భూమి పూజ నిర్వహించారు. మంత్రులు నారాయణ, ఆనం రామనారాయణ రెడ్డి, 20 వేల మంది డెలిగేట్స్ ఈ మహానాడుకు వస్తారని.. మూడో రోజు బహిరంగ సభ నిర్వహించనున్నారు.

# దళిత బిడ్డకు దక్కని గౌరవం

**బండి ఆత్మకూరు పల్లె వెలుగు మే 7:**



బండి ఆత్మకూరులో ని అంగన్వాడి సెంటర్లో ఆనందమ్మ టీచర్ గా పని చేస్తూ ఉంది. రెక్కల కష్టంతో పిల్లలను చదివించింది. చిన్న కూతురు పెద్దపాటి సాత్విక ఇటీవల వెలువడిన పదవ తరగతి పరీక్ష ఫలితాలలో మండలంలోని టాపర్గా నిలిచింది. ఫలితాలలో 595 మార్కులు సాధించి మట్టిలో మాణిక్యంలా నిలిచింది. ఫలితాలు వెలువడి పది రోజులు అవుతున్నప్పటికీ విద్యాశాఖకు సంబంధించిన ఏ ఒక్క అధికారి కానీ, ప్రజా ప్రతినిధులు కానీ, సాత్వికను అభినందించలేదు, ప్రశంసించలేదు. కేవలం సాత్విక ఒక దళిత బిడ్డ అయిన కారణంగానే, ప్రజా ప్రతినిధులు అధికారులు, ఈ విషయంపై దృష్టి సారించలేదని సామాన్యులు విమర్శలు గుప్పిస్తున్నారు. కేవలం ఒక ప్రైవేట్ పాఠశాలలో చదివిన కారణంగానే సాత్వికను అధికారులు దూరం పెట్టారా? అన్న అనుమానం కూడా తలెత్తుతూ ఉంది. దళిత కుటుంబంలో పుట్టి ప్రభుత్వ పాఠశాలలకు ధీటుగా ఉన్నత మార్కులు సాధించిన సాత్వికను అభినందించడంలో విద్యాశాఖ అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

# విప్లవ జ్యోతి అల్లూరి సీతారామరాజు వర్ధంతి

**ఘనంగా నివాళులర్పించిన**

**అడిషనల్ ఎస్పీలు హుస్సేన్ పీరా , కృష్ణమోహన్ .**



**పల్లెవెలుగు కర్నూలు క్రైమ్.**



కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఆదేశాల మేరకు కర్నూలు అడి షనల్ ఎస్పీలు హుస్సేన్ పీరా, కృష్ణ మోహన్ జిల్లా పోలీసు కార్యా లయంలో అల్లూరి సీతారా మరాజు వర్ధంతి సంధర్బంగా ఆ యన చిత్రపటానికి పూలమా లలు వేసి ఘనంగా నివాళులు అర్పిం చారు. ఈ సందర్భంగా అడిషనల్ ఎస్పీ హుస్సేన్ పీరా మాట్లాడుతూ అల్లూరి సీతరామరాజు వంటి మహనీయుల ఆశయాలను స్ఫూ ర్తిగా తీసు కుని, దేశ సేవలో ప్రతి ఒక్కరూ పునరంకితం కావాలన్నారు. బ్రిటిష్ సామ్రాజ్యవాదాన్ని గడ గడలాడించిన ధీశాలి అల్లూరి సీతరామరాజు అని ,సాయుధపోరాటం ద్వారానే స్వేచ్ఛ సాధ్యమని నమ్మిన మహనీయుడన్నారు.గిరిజనుల హక్కుల కోసం, వారిపై జరుగుతు న్న దోపిడీకి వ్యతిరేకంగా మన్యం ప్రజలనుఏకం చేశారన్నారు. అల్లూరి సీతారామరాజు చూపిన ధైర్యం, దేశభక్తి ప్రతి భారతీయుడి గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపో తాయన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఐలు నారాయణ, జావేద్, ఆర్ ఎస్సైలు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# ఏ కోడూరులో ధర్తి మాత బచావో అభియాన్

**బండి ఆత్మకూరు పల్లె వెలుగు మే 7 :**




బండి ఆత్మకూరు మండల పరిధిలో ఉన్న ఏ కోడూరు గ్రామంలో గురువారం ధర్తీ మాత బచావో అభియాన్ కార్యక్రమాన్ని వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో చేపట్టారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా తాసిల్దార్ పద్మావతమ్మ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వ్యవసాయ అధికారి పవన్ కుమార్ మాట్లాడుతూ రైతులు సగటున ఎకరాకు రెండు బస్తాల యూరియా వానకారుకు, మరియు ఎకరాకు మూడు బస్తాలు ఎండాకారుకు వాడుకోవాలని సూచించారు. మోతాదుకు మించి ఎరువులను వాడటం వల్ల రైతులకు నష్టమే జరుగుతుందని అన్నారు. రసాయన ఎరువులకు ప్రత్యామ్నాయంగా జీవన ఎరువులను, సేంద్రియ ఎరువులను రైతులు వినియోగించుకోవాలని అన్నారు. రసాయనిక ఎరువుల వాడకాన్ని తగ్గించి నాణ్యమైన దిగుబడులను పొందాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ శ్రీనివాసులు, వీఆర్వో వెంకటరమణ,రైతు సేవా కేంద్రం సిబ్బంది శ్రీనివాసరెడ్డి రైతులు తదితరులు పాల్గొన్నారు.

# నంద్యాల జిల్లా పోలీస్ కార్యాలయంలో ఘనంగా అల్లూరి సీతారామరాజు వర్ధంతి వేడుక






**పల్లె వెలుగు నంద్యాల క్రైమ్.**

విప్లవ జ్యోతి,మన్యం వీరుడు శ్రీ అల్లూరి సీతారామరాజు వర్ధంతిని పురస్కరించుకొని నంద్యాల జిల్లా ఎస్పీ సునీల్ షొరాణ్ ఐపీఎస్ ఆదేశాలమేరకు జిల్లా పోలీసుశాఖ ఆధ్వర్యంలో ఆర్మ్డు రిజర్వు డీఎస్పీ శ్రీనివాసరావు అల్లూరి సీతారామరాజు వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పోలీస్ అధికారులు పూలమాలలు వేసి, పుష్పాలు సమర్పించి ఘనంగా నివాళు లర్పించడం జరిగింది. ఈ సందర్భంగా పోలీస్ అధికారులు మాట్లాడుతూ అల్లూరి సీతారామరాజు బ్రిటిష్ పాలనపై సాయుధ పోరాటం చేసిన గొప్ప భారత స్వతంత్ర సమరయోధుడు. గాంధీజీ సహాయ నిరాకరణ ఉద్యమ కాలంలో సాయుధ పోరాటం ద్వారానే స్వతంత్రం వస్తుందని నమ్మారు. ఆంధ్రప్రదేశ్ గిరిజనులను సమీకరించి 1922 రంపా తిరుగుబాటునకు నాయకత్వం వహించారు. గెరిల్లా పోరాటంతో బ్రిటిష్ సైన్యాన్ని వనికించిన ఆయనను మన్యం వీరుడుగా పిలుస్తారు. విల్లు, బాణాలు, తుపాకిలతో సైన్యాన్ని ఎదుర్కొన్నారు. 1924 మే 4న చింతలపల్లి అడవుల్లో ఆయన అమరులయ్యారు. స్వాతంత్ర్య సంగ్రామంలో ఆయన చూపిన తెగువ, పట్టుదల మనందరికి ఆదర్శనీయం, స్ఫూర్తిదాయకమని, ఈ సందర్భంగా ఆ మహావీరుడిని ప్రతి ఒక్కరం స్మరించుకోవాలన్నారు.ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వారు ఆయన గౌరవార్థం విశాఖపట్నం ఏజెన్సీ ప్రాంతానికి అల్లూరి సీతారామరాజు జిల్లాగా నామకరణం చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏ ఆర్ డీఎస్పీ తో పాటు స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ మల్లికార్జున గుప్తా, ఏ ఏ ఓ కృష్ణారెడ్డి, సి సి నాగరాజు, జిల్లా పోలీసు సంఘం అధ్యక్షుడు స్వామి నాయక్ ,రిజర్వ్ ఇన్స్పెక్టర్లు బాబు, విజయ్, సురేష్ బాబు, ఆర్ ఎస్ ఐ లు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# పేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వడంలో చిత్తశుద్ధి లేని పాలకులకు ప్రజలే బుద్ధి చెబుతారు

**ప్రభుత్వ భూములు ప్రైవేటు కార్యాలయాలకు లీజుల పేరుతో ఇచ్చే కన్నా పేద ప్రజలకు ఇళ్ల స్థలాలు ఇవ్వండి. సిపిఐ పట్టణ కార్యదర్శి కె ప్రసాద్..**




అన్ని వెలుగు నంద్యాల రూరల్.

రాష్ట్రంలో ఏ పార్టీ అధికారంలో ఉంటే ఆ పార్టీ నేతలు ప్రజా ప్రయోజనాల కోసం ఉన్న ప్రభుత్వ భూములను పార్టీ కార్యాలయాల పేరుతో లీజులకు తీసుకోవడం దుర్మార్గమని. పేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వలేని పాలకులకు ప్రజలే తనకు బుద్ధి చెబుతారు. పట్టణంలోని సాయిబాబా నగర్లోని సిపిఐ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో సిపిఐ పట్టణ కార్యదర్శి కె ప్రసాద్ సిపిఐ జిల్లా సమితి సభ్యులు డి శ్రీనివాసులు సిపిఐ పట్టణ సహాయ కార్యదర్శి భూమని శ్రీనివాసులు మహిళా సమాఖ్య పట్టణ కార్యదర్శి సుశీలమ్మ సిపిఐ నాయకులు ప్రసాద్ రవికుమార్ పాల్గొన్నారు. అనంతరం సిపిఐ పట్టణ కార్యదర్శి కె ప్రసాద్ మాట్లాడుతూ రాష్ట్రంలో అధికారంలోకి తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం వచ్చి రెండు సంవత్సరాలు కావస్తున్న నేటి వరకు ఇచ్చిన హామీలు అరకురా తప్ప అసలైన పేదలకు పట్టణ ప్రాంతాల్లో రెండు సెంట్లు భూమి ఇచ్చి ఇంటి నిర్మాణానికి 5 లక్షల రూపాయలు ఇస్తానని హామీ ఇచ్చారని అది ఇంతవరకు నెరవేరుకపోగా ప్రభుత్వ భూములను పార్టీ కార్యాలయాలకు తీసుకోవడం దుర్మార్గమని అన్నారు. నంద్యాల జిల్లా ఏర్పడి నాలుగేళ్లు పూర్తవుతున్న తరుణంలో, నాడు వైఎస్సార్సీపీ ప్రభుత్వం వ్యవసాయ పరిశోధన సంస్థ భూములను కలెక్టరేట్, మెడికల్ కాలేజీ కోసం తీసుకున ప్పుడు ప్రస్తుత మంత్రి ఎన్.ఎం.డి ఫరూక్ తీవ్రంగా వ్యతిరేకించారని వారు గుర్తు చేశారు. నాడు ప్రతిపక్ష నేతగా ప్రశ్నించిన ఫరూక్, నేడు అధికారంలోకి రాగానే మార్కెట్ యార్డుకు చెందిన రెండెకరాల భూమిని ఏడాదికి కేవలం వెయ్యి రూపాయల లీజుతో టీడీపీ జిల్లా కార్యాలయం కోసం తీసుకోవడం దుర్మార్గమని గతంలో వైఎస్సార్సీపీ ఎమ్మెల్యే రవిచంద్ర కిషోర్ రెడ్డిని విమర్శించిన మీరు, ఈరోజు అదే బాటలో ఎలా వెళ్తారని ఈ విషయం మీద ఇప్పటికైనా ప్రభుత్వం పునరాలోచించు కోవాలన్నారు. నంద్యాల పట్టణ శివారులోని చాబోలు, రైతునగరం వంటి గ్రామాల్లోనూ నాయకులు ప్రభుత్వ భూములను ఆక్రమించి అమ్ముకుంటున్న అధికార పార్టీ నాయకులు నిమ్మకి నీరెత్తినట్లు ఉంటున్నారు. పార్టీ కార్యాలయాల కోసం జీఓలు తెచ్చుకోవడంలో ఉన్న ఉత్సాహం పేదల ఇళ్ల స్థలాలపై ఎందుకు లేదని ప్రశ్నించారు. వెంటనే పట్టణ ప్రజలకు ప్రభుత్వ భూములలో పేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని, లేని పక్షంలో నిరుపేదలను సమీకరించి పెద్ద ఎత్తున ఆందోళనలు నిర్వహిస్తామని అన్నారు.

# అవసరం మీదకే ఎరువుల వాడకం -కేంద్ర బృందం

**బండి ఆత్మకూరు పల్లె వెలుగు మే 7 :**



రైతులు అవసరం మేరకే ఎరువులను వాడుకోవాలని కేంద్ర బృందం సూచించింది. గురువారం బండి ఆత్మకూరు మండల పరిధిలో ఉన్న బి కోడూరు గ్రామంలో రైతులతో ముఖాముఖి కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కేంద్ర బృందం సభ్యులు డిప్యూటీ డైరెక్టర్ ఆఫ్ ఫెర్టిలైజర్స్ రవీంద్ర యాదవ్ ఎక్స్టెన్షన్ ఎడ్యుకేషన్ ఇన్స్టిట్యూట్ ప్రొఫెసర్ మధు శేఖర్ లు మాట్లాడుతూ, జిల్లాలో యూరియా, డిఏపీలు సమృద్ధిగా ఉన్నాయని పేర్కొన్నారు నానో యూరియా, నానో డిఏపి, జీవన ఎరువులను ఉపయోగించి భూసారాన్ని పెంచుకోవాలని తెలిపారు. జిల్లా వ్యవసాయ అధికారి సున్నా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ రైతులు ఆందోళనతో ముందస్తుగా ఎరువులనుకొనుగోలు చేయాల్సిన అవసరం లేదన్నారు.యూరియా, డిఏపీలకు ప్రత్యామ్నాయంగా నానో యూరియా, నానో డీఏపీలతోపాటు జీవన ఎరువుల వాడకాన్ని ప్రోత్సహించాలని అన్నారు. ఈ సందర్భంగా గ్రామాల్లోని ప్రధాన పంటల వివరాలు,ఆ పంటలకు వినియోగించే ఎరువుల మోతాదు గురించి రైతులను అడిగి తెలుసుకున్నారు. తొలకరి వర్షాలు కురిసిన వెంటనే పచ్చి రొట్టె ఎరువులు అయిన జీలుగ, పిల్లి పెసర లేదా 25 నుంచి 30 రకాల విత్తనాలు కలిగిన పీఎండీఎస్ కిట్లను సాగు చేయడం అలవర్చుకోవాలని అన్నారు. జీవన ఎరువులైన అజోల్ల,అజోస్ప యిరిల్లా, పోష్ప బ్యాక్టీరియా, మైకోరైజ, మరియు నానో ఎరువులు పంటల సాగులో వినియోగించుకోవాలన్నారు. డీఏపీ అధికంగా వాడటం వల్ల కలిగే నష్టాలను గురించి రైతులకు రైతు సేవా కేంద్రం సిబ్బంది అవగాహన కార్యక్రమాలను నిర్వహించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నంద్యాల ఇన్చార్జి ఏడి జయప్రకాష్ రెడ్డి టెక్నికల్ ఏవో కళ్యాణ్ మండల వ్యవసాయ అధికారి పవన్ కుమార్ వ్యవసాయ విస్తరణ అధికారులు లక్ష్మయ్య సువాసిని స్థానిక రైతులు పాల్గొన్నారు.

# కళారాధన ఉచిత లలిత కళల వేసవి శిక్షణా శిబిరం ఘనంగా ప్రారంభం





జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించిన కళారాధన అధ్యక్ష కార్యదర్శులు డాక్టర్ మధుసూదనరావు, డాక్టర్ రవి కృష్ణ.

20 అంశాలలో, 32 మంది శిక్షకులతో నెలరోజుల పాటు ఉచిత శిక్షణ శిబిరం.

జూన్ రెండవ తేదీ ముగింపు ఉత్సవం.

పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.

కళారాధన సాంస్కృతిక సంస్థ నంద్యాల ఆధ్వర్యంలో, నంద్యాల ఐఎంఏ, మహిళా వైద్య విభాగం, నంద్యాల లయన్స్ క్లబ్ సంయుక్త సహకారంతో నిర్వహిస్తున్న ఉచిత లలిత కళలు,క్రీడల వేసవి శిక్షణా శిబిరాన్ని స్థానిక కేఎన్ఎం పురపాలక పాఠశాల ఆవరణలో కళారాధన అధ్యక్ష కార్యదర్శులు డాక్టర్ మధుసూదనరావు, డాక్టర్ రవి కృష్ణ, ఆంధ్రప్రదేశ్ లయన్స్ క్లబ్ ల సమాఖ్య మాజీ చైర్మన్ ఏ. వి.ఆర్. ప్రసాద్, కే.ఎన్.ఎం. పాఠశాల ప్రధానోపాధ్యాయులు అసదుల్లా కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి లాంఛనంగా ప్రారంభించారు. కళారాధన అధ్యక్షులు డాక్టర్ మధుసూదనరావు అధ్యక్షతన, ప్రధాన కార్యదర్శి డాక్టర్ రవి కృష్ణ, కార్య నిర్వాహక కార్యదర్శులు అన్నెం శ్రీనివాసరెడ్డి ,పత్తి రంగనాథ్, సాహితీ విభాగం కార్యదర్శి డాక్టర్ నీలం వెంకటేశ్వర్లు నిర్వహణలో జరిగిన ప్రారంభోత్సవ కార్యక్రమంలో కళారాధన అధ్యక్షులు డాక్టర్ మధుసూదన్ రావు మాట్లాడుతూ ఈ సంవత్సరం మే 1వ తేదీ నుండి జూన్ 2 వ తేదీ వరకు “కళా సాధన-2026“ వేసవి శిబిరం నిర్వహించడం జరుగుతున్నదని, ఈరోజు లాంఛనంగా ప్రారంభించామన్నారు. వేసవి సెలవులను బాలలు, యువత సద్వినియోగం చేసుకోవాల్సిందిగా కోరారు. ఏవిఆర్ ప్రసాద్ మాట్లాడుతూ కళలు, క్రీడలు బాలల మానసిక, వ్యక్తిత్వ వికాసానికి దోహదం చేస్తాయని తద్వారా చదువులో కూడా రాణించడానికి అవకాశాలు మెరుగవుతాయని అన్నారు. క్రమ శిక్షణ, ఏకాగ్రత మెరుగవుతాయని అన్నారు. ప్రధానోపాధ్యాయులు అసదుల్లా మాట్లాడుతూ కళారాధన గత 25 సంవత్సరాలుగా క్రమం తప్పకుండా ఇంత చక్కటి కార్యక్రమం ఒక కళాయజ్ఞంగా నిర్వహించడం అభినందనీయమన్నారు. బాలలకు వేసవి సెలవులు సద్వినియోగం చేసుకోవడానికి ఇది ఒక గొప్ప అవకాశం అన్నారు. డాక్టర్ రవి కృష్ణ మాట్లాడుతూ శిక్షణ పొందిన బాలబాలికల చేత శిబిరం ముగింపు కార్యక్రమంలో ప్రదర్శనలు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. శిబిరంలో పాల్గొన్న అందరికీ ప్రశంసా పత్రం అందజేస్తామన్నారు. శిబిరంలో శిక్షణ పొందడానికి, ముగింపు ఉత్సవంలో ప్రదర్శనలు ఇవ్వడానికి ఎటువంటి రుసుము చెల్లించాల్సిన అవసరంలేదని తెలిపారు. ప్రదర్శనలకు అవసరమైనటువంటి కాస్ట్యూమ్స్, మేకప్ , లైటింగ్ సౌండ్ సిస్టం ఏర్పాట్లు అన్ని కూడా కళారాధన ఆధ్వర్యంలో చేస్తామన్నారు. కోచ్ లకు గౌరవ పారితోషికం అందజేస్తామన్నారు. కోచ్ లకు ప్రతిరోజు అల్పాహారం ఏర్పాటు చేశామని చెప్పారు. ఈ సమావేశంలో కలయన్స్ క్లబ్ అధ్యక్షులు సోమేసుల నాగరాజు, క్యాంప్ కోఆర్డినేటర్ లు మజీద్, వెంకటేశ్వర్లు ,కోచ్ లు గణేష్ ,కళ్యాణి, లలితా సరస్వతి, సుహాసిని, ప్రజ్వల,మానస,రజాక్ బాలరాజు,,శివకుమార్,సుదర్శనం,బాలకృష్ణ,నాగేంద్ర,రాజేంద్ర,సతీష్ ,మధు,సీతారాం,వెంకటరాజు,రాజ్ కుమార్,తరుణ్,నిలయ్,సాయి,సత్యనారాయణ, దామోదర్,సమీర్, ఫణి, శిక్షణ పొందుతున్న 350 మంది బాలబాలికలు, యువత, బాలల తల్లితండ్రులు పాల్గొన్నారు.

# రెడ్ క్రాస్ సేవలు ఎనలేనివి







రాష్ట్ర గవర్నర్/ఏపీ రెడ్ క్రాస్ రాష్ట్ర ప్రెసిడెంట్ అబ్దుల్ నజీర్ . ప్రపంచ రెడ్ క్రాస్ దినోత్సవం సందర్భంగా ఏపీ రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో అన్ని జిల్లాల రెడ్ క్రాస్ చైర్మన్ లతో రాష్ట్ర గవర్నర్ సమావేశం.

పల్లె వెలుగు అమరావతి.

ఆంధ్రప్రదేశ్లో రెడ్ క్రాస్ సేవలు అద్భుతంగా ఉన్నాయని గౌరవ ఆంధ్రప్రదేశ్ గవర్నర్ మరియు రాష్ట్ర రెడ్ క్రాస్ ప్రెసిడెంట్ అబ్దుల్ నజీర్ తెలిపారు . రెడ్ క్రాస్ రాష్ట్ర చైర్మన్ వై డి రామారావు, వైస్ చైర్మన్ రామచంద్రరాజు రాష్ట్ర జనరల్ సెక్రెటరీ మరియు సీఈవో అశ్విని కుమార్, ఫరీదా ఐఏఎస్ రిటైర్డ్ ఆధ్వర్యంలో విజయవాడ లోక్ భవన్ (గవర్నర్ కార్యాలయం) నందు జరిగిన ప్రపంచ రెడ్ క్రాస్ దినోత్సవం కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గవర్నర్ హాజరయ్యారు. అన్ని జిల్లాల రెడ్ క్రాస్ చైర్మన్ లకు ఆంధ్రప్రదేశ్ శాఖ సేవలలో దేశంలోనే మొదటి స్థానం సాధించాలని సందేశం ఇచ్చారు . రాష్ట్ర చైర్మన్ వై డి రామారావు మాట్లాడుతూ వివిధ జిల్లాల్లో రెడ్ క్రాస్ చేస్తున్న సేవా కార్యక్రమాల గురించి వివరిస్తూ గౌరవ నంద్యాల జిల్లా కలెక్టర్ నంద్యాల జిల్లా రెడ్ క్రాస్ ప్రెసిడెంట్ రాజకుమారి గనియా ఆధ్వర్యంలో నంద్యాల జిల్లాలో రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న బ్లడ్ స్టోరేజ్ సెంటర్, జన ఔషధీ మెడికల్ షాప్, మీ ఇంటికి మీ డాక్టర్ ప్రాజెక్టు గురించి ప్రస్తావించి అభినందించారు. నంద్యాల రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ దస్తగిరి పర్ల మాట్లాడుతూ నంద్యాల జిల్లాలో రెడ్ క్రాస్ సేవా కార్యక్రమాల విస్తరణకు సహకరించిన రాష్ట్ర కమిటీకి, గౌరవ జిల్లా కలెక్టర్ కి ధన్యవాదాలు తెలిపారు. రేపు నంద్యాల రెడ్ క్రాస్ బ్లడ్ స్టోరేజ్ సెంటర్లో, నంద్యాల ప్రభుత్వ హాస్పిటలలో ప్రపంచ రెడ్ క్రాస్ దినోత్సవం ఘనంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

# మీ కోసమే వచ్చాం





బండి ఆత్మకూరు పల్లె వెలుగు మే 7 :

గ్రామాలలో సమస్యలు పరిష్కరించేందుకు మీకోసమే మీ ముందుకు వచ్చాం! నేరుగా మీ ఊరికే వచ్చాం“ మీ సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తాం అంటూ మండల తహసిల్దార్ పద్మావతమ్మ పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు జిల్లా కలెక్టర్ రాజకుమారి గనియ ఉత్తర్వుల మేరకు బండి ఆత్మకూరు మండల పరిధిలో ఉన్న కడమల కాలువ గ్రామంలో ఒక నెల -ఒక గ్రామం - నాలుగు సందర్శనలు అనే వినూత్నమైన కార్యక్రమానికి ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో తహసిల్దార్ మాట్లాడుతూ మండలంలో ఎంపిక చేసిన గ్రామంలో ప్రతినెల నాలుగు గురువారాలలో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించబడతాయని పేర్కొన్నారు. గ్రామస్తుల నుండి రెవిన్యూ శాఖతోపాటు అన్ని ప్రభుత్వ శాఖలకు సంబంధించిన ఫిర్యాదులు వినతులను స్వీకరించబడటం జరుగుతుందని తెలిపారు. ప్రజాల సమస్యలపై స్థల పరిశీలనలు నిర్వహించడం, విచారణలు చేపట్టడం, సంబంధిత శాఖల సమన్వయంతో సమస్యలను త్వరితగతిన పరిష్కరించబడటం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో పురుషోత్తం, రీ సర్వే డిప్యూటీ తాసిల్దార్ శ్రీనివాసులు రెవెన్యూ ఇన్స్పెక్టర్ సర్వేయర్ నాగ ప్రసాద్, వీఆర్వో వెంకటేశ్వర్లు, విలేజ్ సర్వేయర్ అనూష తో పాటు వివిధ శాఖలకు చెందిన అధికారులు పాల్గొన్నారు.ప్రజా సమస్యల పరిష్కారం కొరకు అధికారులు అందరూ చర్యలు తీసుకుంటారని తహసిల్దార్ పద్మావతమ్మ తెలిపారు . ఈ సందర్భంగా పలువురు రైతులు పంట పొలాల్లో తాము ఎదుర్కొంటున్న సమస్యలను గురించి అధికారులకు వినతి పత్రాలు సమర్పించారు.

# తస్మాత్ జాగ్రత్త -మద్యం సేవించి వాహనాలు నడిపిన వారికి జైలు శిక్ష



పల్లె వెలుగు నంద్యాల క్రైమ్.

నంద్యాల 3 టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో మద్యం సేవించి వాహనం నడిపిన వ్యక్తిపై పోలీసులు కేసు నమోదు చేసినారు. ఈ కేసులో నిందితుడు ఎం. శ్రీనివాస రెడ్డి, వయస్సు 27 సంవత్సరాలు వెలమపేట, తూర్పు గోదావరి జిల్లా , పై సెక్షన్ 185 మోటార్ వెహికల్స్ చట్టం కింద కేసు నమోదు చేసి గౌరవ 2 వ అదనపు జ్యుడీషియల్ మేజిస్ట్రేట్ ఆఫ్ సెకండ్ క్లాస్, నంద్యాల వారి న్యాయస్థానంలో హాజరుపరచగా, కోర్టు విచారణ అనంతరం నిందితుడికి 3 రోజుల సింపుల్ ఇంప్రిజన్మెంట్ (జైలు శిక్ష) విధించినారు. మద్యం సేవించి వాహనాలు నడపడం వలన రోడ్డు ప్రమాదాలు జరిగి అమాయక ప్రజల ప్రాణాలు ప్రమాదంలో పడే అవకాశాలు అధికంగా ఉన్నందున, ప్రజలు తప్పనిసరిగా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని నంద్యాల 3 టౌన్ పోలీసులు సూచించారు.

# ఎగ్ కార్ట్ పథకంతో స్వయం ఉపాధి

పల్లె వెలుగు మే 7 :

కార్ట్ యూనిట్ ను లబ్ధిదారునికి అందజేసిన ఎంఎల్ఎ ఆనందరావు అల్లవరం ఎగ్కార్ట్ పథకం గ్రామీణ మహిళల సాధికారతకు, స్వయం ఉపాధి అవకాశాల పెంపుకు దోహదపడుతుందని అమలాపురం ఎంఎల్ఎ అయితాబత్తుల ఆనందరావు అన్నారు. నేషనల్ ఎగ్ కోఆర్డినేషన్ కమిటీ ఆధ్వర్యంలో మంజూరు చేయబడిన యూనిట్ను లబ్ధిదారురాలైన వనచర్ల సత్యవతి కి ఆదివారం ఎంఎల్ఎ ఆనందరావు అందజేశారు. ఈ సందర్భంగా ఎంఎల్ఎ మాట్లాడుతూ ఎగ్ కార్ట్ యూనిట్ గ్రామీణ మహిళలకు స్వయం ఉపాధి అవకాశాలను కల్పించడమే కాకుండా, ఆరోగ్యకరమైన ఆహార పదార్థాల ఉత్పత్తికి దోహదపడుతుందని తెలిపారు. ఎగ్ కార్ట్ వంటకాలు ప్రోటీన్లు, ఫైబర్, ఖనిజ లవణాలు సమృద్ధిగా ఉండటంతో ప్రజల ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయని వివరించారు.

# సిరిమానోత్సవంతో ముగిసిన తిరుణాల జ్యోతులు



**దొర్నిపాడు మే 8 పల్లె వెలుగు న్యూస్**

మండల కేంద్రమైన దొర్నిపాడు గ్రామంలో గత మూడు రోజులుగా గణాధి చౌడేశ్వరిదేవి, గంగాభవాని మహంకాళి అంకాలమ్మ దేవతల తిరుణాల, జ్యోతి ఉత్సవాలు అంగరంగ వైభవంగా ఘనంగా గ్రామ పెద్దలు ప్రజల సహకారంతో నిర్వహించారు, గురువారం తిరుణాల,జ్యోతుల ముగింపు రోజున గ్రామంలో సిరిమాను రథోత్సవంతో గ్రామంలో ఉత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు సనాతన ధర్మం ఆచారాలను పాటిస్తూ గ్రామంలో ఎలాంటి ఘర్షణలు చోటు చేసుకోకుండా సిరిమానుపై వడ్లవీరభద్ర ఆచారిని కూర్చుండబెట్టి పూజలు చేస్తూ గ్రామంలో పైరు పంటలు బాగా పండి, సిరిసంపదలతో కలకలాడుతూ ఉండాలని ఆచారి కొబ్బరికాయలను సమర్పిస్తూ చౌడేశ్వరి దేవి, గంగాభవాని అంకాలమ్మ దేవాలయం,చుట్టూ ప్రదక్షణలు చేస్తూ తిరునాళ్ల మహోత్సవాలనుముగించారు,ఈ ఉత్సవ కార్యక్రమాల్లో వేలాది మంది ప్రజలు పాల్గొని ముగ్గురమ్మల దైవకార్యాన్ని విజయవంతం చేశారు, ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు ప్రజలు కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# 575 పైన మార్కులు సాధించిన పదవ తరగతి విద్యార్థులను సత్కరించిన సూర్య బళ్లాని



**బేతంచెర్ల మే 7 (పల్లెవెలుగు)**

బేతంచెర్ల పట్టణంలోని అమ్మవారి శాలలోని వాసవి మరియు వనితా క్లబ్ ఆధ్వర్యంలో 2026 పదో తరగతి పరీక్షల్లో ఎన్నో కష్టాలను అధిగమించి ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు 575 /600 సాధించి అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు సూర్య బల్లాని సన్మాన కార్యక్రమం చేయడం జరిగింది. ఈ సన్మాన కార్యక్రమం మరియు వారికి చిరు బహుమతిని సత్కరించి దీనికి దాతగా ముందుకు వచ్చిన మన బల్లాని బ్రాంచ్ అధినేత సూర్య బల్లాని వాసవి మరియు వనితా క్లబ్ అధ్యక్షులు రమణ మరియు గీత మాధవి సత్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ డిస్టిక్ వి209ఖ గవర్నర్ లింగం నాగ శైలజ మరియు మండల ఆర్యవైశ్య సంఘం కందగడ్డల జనార్ధన్ మరియు జోనల్ చైర్పర్సన్ సుధీర్ స్కూల్స్ ఉపాధ్యాయులు,విద్యార్థుల తల్లిదండ్రులు మరియు తదితర ఆర్యవైశ్య నాయకులు ఇందులో పాల్గొన్నారు.

# 'కలికిరి ప్రీమియర్ లీగ్' క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం

**క్రీడాస్ఫూరితో ఆడాలి : మాజీ ముఖ్యమంత్రి కిరణ్ కుమార్‌రెడ్డి కలికిరి :**

**అన్నమయ్య మే 7 ( పల్లె వెలుగు )**



అన్నమయ్య జిల్లా కలికిరి జూనియర్ కాలేజీ గ్రౌండ్‌లో కలికిరి ప్రీమియర్ లీగ్ (కెపిఎల్) క్రికెట్ టోర్నమెంట్‌ను బుధవారం ప్రారంభించారు. ఏడు రోజులపాటు ఈ పోటీలు జరగనున్నాయి. మొత్తం ఏడు జట్లు పోటీ పడనున్నాయి. చివరి రోజు విజేతలకు బహుమతులు ప్రదానం చేయనున్నారు. ఈ పోటీలను మాజీ సిఎం కిరణ్ కుమార్ రెడ్డి, పీలేరు ఎమ్మెల్యే నల్లారి కిషోర్ కుమార్‌రెడ్డి ప్రారంభించారు. వారు మాట్లాడుతూ..యువతలో క్రీడా స్ఫూర్తిని పెంపొందించేందుకు ఇలాంటి టోర్నమెంట్లు దోహద పడతాయని, గెలుపోటములతో సంబంధం లేకుండా క్రీడాకారులు క్రీడా స్ఫూర్తితో ఆడాలన్నారు. క్రీడలతో శారీరక, మానసిక దృఢత్వం పెరుగుతుందని అన్నారు. కార్యక్రమంలో సాగర్ బ్యాంకు చైర్మన్ నల్లారి చంద్రకుమార్ రెడ్డి, క్రీడాకారులు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కాటమరాజు ప్రకృతి, పర్యావరణ, పశుసంపద పరిరక్షకుడు





**మహానంది. మే 07 (పల్లె వెలుగు ):**

ప్రకృతి, పర్యావరణ, పశుసంపద పరిరక్షకులుగా ఇతర ప్రాణులను జంతువులను సమాన దృష్టితో కాటమరాజు చూసే వారు అని ఒక రాజు అయినప్పటికీ ఆయనను పూజిస్తే వర్షాలు కురిసి ప్రకృతి సస్యశ్యామలంగా మారుతుంది అని అఖిలభారత కాటమరాజు సంస్కృతి పరిరక్షణ సమితి వ్యవస్థాపకుడు చైర్మన్ డాక్టర్ చింతల మోహన్ రావు యాదవ్ పేర్కొన్నారు. మహానంది మండలం శ్రీ నగరం గ్రామం సమీపంలో దొరి బావి వద్ద వెలసిన పురాతన కాటమరాజు విగ్రహాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు గురువారం నిర్వహించారు. దొర్రి బావి వద్ద ఉన్నఅతి పురాతనమైన కాటమరాజు విగ్రహం నేటికీ దర్శనమిస్తున్నది. ఇక్కడ గతంలో పెద్ద సంఖ్యలో రైతులు గ్రామస్తులు కాటమరాజుకు జంతుబలులిచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించి దొరి బావి గంగమ్మ వద్ద పూజలు నిర్వహించేవారు.కాటమరాజు విగ్రహానికి ఎంతో విశిష్టత ఉంది. ఆలయానికి వెళ్లే రహదారి ఆలయ స్థలం కబ్జాకు గురి కావడంతో నేడు కనుమరుగైనది.అఖిల భారత కాటమరాజు సంస్కృతి పరిరక్షణ సమితి వ్యవస్థాపక చైర్మన్ డాక్టర్ చింతల మోహన్ రావు మాట్లాడుతూ ప్రకృతి పరిరక్షకుడైన కాటమరాజును ప్రతి ఒక్కరూ పూజించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు.పూర్వం దొర్రి భావి వద్ద సుమారు 10 ఎకరాల బంజర్ పొలము ఉండేది.కాలక్రమంగా స్థానిక ఆక్రమణదారులు కాటమరాజు భూమితో పాటు దొర్రి భూమిని మరియు రస్త భూమిని ఆక్రమించి సాగు చేస్తున్నడంతో కాటమరాజు ఆలయం కనుమరుగైనదని ఆవేదన వ్యక్తం చేశారు.అధికారులు స్పందించి దురాక్రమనకు గురైన 10 ఎకరాల పొలాన్ని గుర్తించి ఆలయానికి వెళ్లే రహదారిని ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.మండల జిల్లా రెవెన్యూ అధికారుల దృష్టికి తీసుకొని వెళ్లి భూ కబ్జా దారుల నుంచి విముక్తి కలిగిస్తామని పేర్కొన్నారు. కార్యక్రమంలో సమితి సభ్యులు జనరల్ సెక్రెటరీ బి. నాగన్న యాదవ్, కోశాధికారి డాక్టర్ బండారు నాగేశ్వరరావు, కాటమరాజు సంస్కృతి పరిరక్షణ సమితి జిల్లా అధ్యక్షులు కాజా శ్రీనివాసు, శివ, రమణయ్య పలువురు పాల్గొన్నారు.

# రైతుల గోడు పట్టించుకోని కూటమి ప్రభుత్వం: నంద్యాల మార్కెట్ యార్డ్ వద్ద వైసీపీ భారీ నిరసన









**మద్దతు ధర ఏది? - మార్కెట్ యార్డ్ సాక్షిగా కూటమి సర్కార్‌పై విరుచుకుపడ్డ వైసీపీ నేతలు.**

**రైతుల పక్షాన పోరాటం ఆపేది లేదు: ఎమ్మెల్సీ ఇసాక్ బాష హెచ్చరిక. ఆర్బీకేల వ్యవస్థను నిర్వీర్యం చేశారు: రాష్ట్ర సి ఈ సి పీ.పీ. నాగిరెడ్డి విమర్శ.**

**పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.**

రాష్ట్రంలో అధికారంలో ఉన్న కూటమి ప్రభుత్వం రైతుల కష్టాలను గాలికొదిలేసిందని విమర్శిస్తూ నంద్యాల జిల్లాలో వైసీపీ శ్రేణులు గళమెత్తాయి. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని ప్రభుత్వం పండించిన పంటలకు కనీస మద్దతు ధర కల్పించడంలో ఘోరంగా విఫలమైందని ఆరోపిస్తూ.. నేడు నంద్యాల టేక్కె మార్కెట్ యార్డ్ వద్ద వైసీపీ ఆధ్వర్యంలో భారీ నిరసన కార్యక్రమం నిర్వహించారు.ఈ నిరసనలో ఎమ్మెల్సీ ఇసాక్ బాష, రాష్ట్ర సిఈసి పీ.పీ. నాగిరెడ్డి సహా పలువురు ముఖ్య నాయకులు పాల్గొని ప్రభుత్వ వైఖరిని తీవ్రంగా ఖండించారు. రబీ, ఖరీఫ్ సీజన్లలో రైతులకు అవసరమైన యూరియా, పురుగుమందులను సకాలంలో అందించలేక ప్రభుత్వం రైతులకు తీరని అన్యాయం చేసిందని వారు మండిపడ్డారు. ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ.. "రైతు పండించిన జొన్న, మొక్కజొన్న, వరి, పసుపు పంటలకు ప్రభుత్వం మద్దతు ధర ప్రకటించినా.. ఆచరణలో మాత్రం కొనుగోలు చేయకుండా రైతులను నట్టేట ముంచుతోంది. గత వైసీపీ ప్రభుత్వంలో వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆర్బీకేల ద్వారా విత్తనాలు, ఎరువులు అందించి రైతులకు వెన్నుదన్నుగా నిలిచారు. కానీ నేడు కూటమి ప్రభుత్వం రైతుల శ్రేయస్సును విస్మరిస్తోంది" అని విమర్శించారు. వెంటనే ప్రభుత్వం స్పందించి కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని, పార్టీలకు అతీతంగా రైతులకు న్యాయం చేయాలని వారు డిమాండ్ చేశారు. లేని పక్షంలో రైతులకు మద్దతుగా రాష్ట్రవ్యాప్తంగా పోరాటాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైసీపీ నాయకులు, మహిళా విభాగం ప్రతినిధులు, నంద్యాల మండల అధ్యక్షులు మరియు అధిక సంఖ్యలో రైతులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ ఇసాక్ బాష, రాష్ట్ర సిఇసి పీ పీ నాగిరెడ్డి, రాష్ట్ర రైతు విభాగం కార్యదర్శి రత్న బాబు చౌదరి, నంద్యాల నియోజక వర్గ పరిశీలకుడు సూర్యనారాయణ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు దాల్మిల్ అమీర్, రాష్ట్ర మహిళా విభాగం కార్యదర్శి శశికళ రెడ్డి, మాజీ మున్సిపల్ ఛైర్పర్సన్ మాబున్నీ సా, వైసీపీ నంద్యాల మండల అధ్యక్షుడు బసవేశ్వర రెడ్డి, నంద్యాల నియోజకవర్గ రైతు విభాగం అధ్యక్షుడు రామసుబ్బారెడ్డి, వైసీపీ జిల్లా కార్యదర్శులు శివనాగిరెడ్డి, దేవనగర్ బాషా, గోస్పాడు మాజీ ఎంపీపీ ఆర్థర్ సైమన్, జిల్లా మేధావుల విభాగం అధ్యక్షుడు రసూల్ ఆజాద్, జిల్లా అధికార ప్రతినిధి అనీల్ అమృత రాజ్, టీవీ రమణ, మాజీ కౌన్సిలర్లు, మాజీ సర్పంచ్లు,వైసీపీ నాయకులు, రైతులు పాల్గొన్నారు.

# ఆర్టీసీ బస్టాండ్ ఆకస్మిక తనిఖి చేసిన ఆర్ ఎం రజియా సుల్తానా







**పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.**

నంద్యాల పట్టణంలోని స్థానిక ఆర్టీసీ బస్టాండ్ నందు ఆర్టిసి ఆర్ యం రజియా సుల్తానా ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్ఎం మాట్లాడుతూ బస్టాండులో పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని వ్యాపారస్తులకు తెలిపారు. అనంతరం బస్టాండ్ ఆవరణలో ఉన్న నాగ సాయి డార్మెంట్రి నందు పరిశీలించారు. డార్మెంటరీ వారు తాగిన మందు కాళీ బాటలను రోడ్డుపైకి విసిరి వేస్తున్నారని, వాహనదారులు, బాటచారులు ఫిర్యాదు ఇవ్వడంతో ఆర్ఎం డార్మెంటరీ నిర్వాహకులకు మందలించడం జరిగినది. బస్టాండ్ ఆవరణలో ఉన్న వ్యాపారస్తులు వర్షం వచ్చినప్పుడు రోడ్డు వసతి సరిగా లేదని, మోకాళ్ల లోతు నీళ్లు నిలబడుతున్నాయని ఆర్ ఎం దృష్టికి తీసుకోని వెళ్ళగా ప్రభుత్వం దగ్గర తగిన బడ్జెట్ లేకపోవడంతో రోడ్డు వేయడం కొద్దిగా జాప్యం జరుగుతుందని తెలిపారు . డ్రైనేజ్ సమస్య తీర్చిన తర్వాత రోడ్డు సమస్య కూడా తీరుస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ డిఎం మాధవిలత, ఆత్మకూర్ డిఎం వినోద్ కుమార్, ఆర్టీసీ ఎస్ ఎ ఎస్ ఐ ఉదయభాస్కర్ తో పాటు మున్సిపల్ అధికారులు, ఆర్టీసీ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలోనే వసతులు సౌకర్యాలు





**బండి ఆత్మకూరు పల్లె వెలుగు మే 7:**

విద్యా రంగానికి సంబంధించి ప్రభుత్వ పాఠశాలల లోనే అన్ని రకాల వసతులు సౌకర్యాలు ఉన్నాయని, మండల విద్యాశాఖ అధికారి యశోద పేర్కొన్నారు. గురువారం బండి ఆత్మకూరు లోని అంగన్వాడీ కేంద్రాలను యశోద సందర్శించారు. అంగన్వాడీ కేంద్రాలలో ఐదు సంవత్సరములు పైబడిన పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించే విధంగా అంగన్వాడి టీచర్లు తల్లిదండ్రులను ప్రోత్సహించాలని సూచించారు. ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలలో విద్యాబోధన జరుగుతూ ఉందని ఆమె పేర్కొన్నారు. క్వాలిఫైడ్ టీచర్లతో పాఠశాలల్లో విద్యాబోధన జరుగుతున్న విషయాన్ని తల్లిదండ్రులు గుర్తించాలని అన్నారు. పాఠశాలల్లో విశాలమైన గదులు అన్ని వసతులు సౌకర్యాలను ప్రభుత్వం కల్పించడం జరిగిందని అన్నారు. గ్యారెంటెడ్ ఫౌండేషనల్ లిటరసి, మరియు న్యూమరిసి ద్వారా ఒకటి నుండి 5వ తరగతి విద్యార్థిని విద్యార్థుల కోసం ప్రభుత్వం ప్రత్యేకంగా కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగిందని అన్నారు. దీని ద్వారా పాఠశాల విద్యార్థులలో చదవడం రాయడంతో పాటు ప్రాథమిక లెక్కలు నేర్చుకొని సామర్థ్యాన్ని పెంచడమే లక్ష్యమని పేర్కొన్నారు. స్మార్ట్ టీవీల ద్వారా పాఠశాలలలో విద్యాబోధన జరుగుతుందని, ఆధునిక విద్యా విధానంలో ఏదో ఒక విప్లవాత్మకమైన మార్పు అని అన్నారు. ఇది తరగతి గదులను మరింత ఆసక్తికరంగా మారుస్తుందని, వీడియోలు యానిమేషన్లు చిత్రాలను ఉపయోగించి సంక్షిప్తమైన అంశాలను సులభంగా ప్రభుత్వ పాఠశాలలో బోధించడం జరుగుతుందని అన్నారు. పాఠశాలలో చదివే విద్యార్థులకు చక్కని యూనిఫామ్ తో పాటు, మధ్యాహ్న భోజన పథకం ద్వారా, భోజన సౌకర్యాలు కూడా కల్పించడం జరుగుతుందని అన్నారు. విద్యార్థులలో మానసిక ఎదుగుదల కొరకు పాఠశాలల్లో ప్రత్యేకంగా యోగా అభ్యాసాల ద్వారా ప్రత్యేక క్లాసులను నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వం అమలు చేసే పథకాలన్నీ, ప్రభుత్వ పాఠశాలల్లో అమలు చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. ఎన్నో వసతులు, సౌకర్యాలు ఉన్న ప్రభుత్వ పాఠశాలలలో తమ పిల్లలను చేర్పించి పాఠశాలల అభివృద్ధికి తోడ్పాటు అందించాలని మండల విద్యాశాఖ అధికారి యశోద విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మెయిన్ మండల ప్రజా పరిషత్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుధాకర్ రెడ్డి, సిఆర్పిలు అజమతుల్లా, పుల్లయ్య, ఉపాధ్యాయులు మహబూబ్బాషా, నాగపుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# వేర్వేరు కేసుల్లో ముగ్గురు అరెస్ట్ 50 లక్షల చోరీ సొత్తు స్వాధీనం



ఎస్పీ బిందు మాధవ్

**కాకినాడ : పల్లె వెలుగు మే 7:**

జిల్లాలో వరుస చైన్ స్నాచింగ్‌లు, ఇంటి దొంగతనాలు, మోటార్ సైకిల్ చోరీలకు పాల్పడుతున్న ముగ్గురు నిందితులను కాకినాడ పోలీసులు అరెస్ట్ చేశారు. వారి వద్ద నుంచి 50 లక్షల 16 వేల విలువైన బంగారం, వెండి వస్తువులు, నగదు, మోటార్ సైకిళ్లను స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసులకు సంబంధించి గురువారం జిల్లా ఎస్పీ జి బిందు మాధవ్ విలేకరులకు వివరాలను తన కార్యాలయంలో వెల్లడించారు. కాకినాడ-2 టౌన్, సర్పవరం, పిఠాపురం, ఇంద్రపాలెం, కోరింగ పోలీస్ స్టేషన్ల పరిధితో పాటు కోనసీమ జిల్లా దాక్షారామం లో నమోదైన 12 కేసులను పోలీసులు ఛేదించగా వీటిలో ఏడు చైన్ స్నాచింగ్‌లు, రెండు ఇంటి దొంగతనాలు, ఒక ఏటీఎం కార్డు మోసం, రెండు మోటార్ సైకిల్ చోరీ కేసులు ఉన్నాయన్నారు. చైన్ స్నాచింగ్ కేసుల్లో అరెస్టైన పల్లా సురేంద్ర కుమార్, రంగాల శ్రీనివాసరెడ్డి వద్ద నుంచి 320 గ్రాముల బంగారం, 600 గ్రాముల వెండి, 40 వేల నగదు, ఒక ద్విచక్రవాహనాన్ని స్వాధీనం చేసుకున్నామన్నారు. వీటి విలువ 46 లక్షల 50 వేల రూపాయలని ఎస్పీ చెప్పారు. మరో నిందితుడు రచ్చ నాగ సతీష్ కుమార్ అలియాస్ బబ్లు వద్ద నుంచి 430 గ్రాముల వెండి, మూడు మోటార్ సైకిళ్లను స్వాధీనం చేసుకున్నారు. వీటి విలువ 3 లక్షల 66 వేల వరకు ఉంటుందని చెప్పారు. నిందితులు ఒంటరిగా వెళ్తున్న మహిళలు, వృద్ధ మహిళలను లక్ష్యంగా చేసుకుని చైన్ స్నాచింగ్‌లకు పాల్పడుతున్నట్లు తెలిపారు. ఏటీఎంల వద్ద వృద్ధులకు సహాయం చేస్తున్నట్లు నటించి కార్డులు మార్చి నగదు దోచుకునే వారని పేర్కొన్నారు. తాళాలు వేసి ఖాళీగా ఉన్న ఇళ్లను గుర్తించి దొంగతనాలు చేయడం, బయట పార్క్ చేసిన మోటార్ సైకిళ్లను దొంగిలించడం వీరి నేర ప్రవృత్తి గా వెల్లడైందన్నారు. బంగారు గొలుసు దొంగతనాల ముద్దాయిలను బుధవారం సామర్లకోట రోడ్ లోను, మోటార్ సైకిల్ దొంగతనం కేసులో ముద్దాయిని వలసపాకలలో అరెస్ట్ చేసినట్టు చెప్పారు. విహార యాత్రలకు ఇల్లు వదిలి దూర ప్రాంతాలకు వెళ్లేటప్పుడు స్థానిక పోలీసులకు తెలియజేస్తే తాము వచ్చి ఎల్ హెచ్ఎంఎస్ అనే పరికరాన్ని అమర్చుతామని దానిని వినియోగికోవాలని ఎస్పీ సూచించారు. ఈ కేసులను ఛేదించిన ఏఎస్పీ పాటిల్ దేవరాజ్ మనీష్, ఎస్బి డిఎస్పి కెవివి సత్యనారాయణ, సీసీఎస్ సీఐ వి కృష్ణ, కాకినాడ టూ టౌన్ సిఐ ఆర్ అప్పలనాయుడు, సామర్లకోట క్రైమ్ సీఐ ఆర్ అంకబాబు, కాకినాడ-2 టౌన్ ఎస్ఐ బుజ్జిబాబు, సర్పవరం ఎస్ఐ ఎం ఏసుబాబు, సిబ్బందిని జిల్లా ఎస్పీ బిందు మాధవ్ అభినందించారు.

# సామాన్యుడికి అందని ద్రాక్షగా 'ఉచిత ఇసుక పాలసీ'

**లారీ యజమానులు, ఇసుక కొనుగోలు దారుల ఆందోళన**

**-పెరవలి : పల్లె వెలుగు మే 7:**



ప్రభుత్వం అమలు చేస్తున్న ఉచిత ఇసుక పాలసీ సామాన్యుడికి అందని ద్రాక్షగా ఉంది. ఉభయ గోదావరి జిల్లాలలో పలువురు నాయకుల పర్యవేక్షణలో ఇసుక ర్యాంపుల నిర్వహణ సాగుతుందని లారీ యజమానులు, ఇసుక కొనుగోలు దారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఓపెన్ ఇసుక రీచ్‌లలో సౌకర్యాల మేరకు 5 యూనిట్లు ఇసుక ఎగుమతికి రూ.1800 నుంచి 2 వేలు వసూలు చేయాల్సి ఉండగా, నేరుగా లారీలు నదిలోకి వెళ్లి ఎగుమతి చేసుకునే అవకాశం ఉన్న ర్యాంపుల్లో సైతం ఒక్కో లారీకి రూ.4500 వసూలు చేస్తున్నా విధానాన్ని నిరసిస్తూ టిప్పర్ లారీ యజమానులు లారీలు నిలుపుదల చేసి సమ్మె చేశారు. ఇప్పటికీ ర్యాంపులలో కొందరు నాయకులు దోపిడీ, లారీలు రోడ్డెక్కితే కేసులు పేరుతో విజిలెన్స్, మైనింగ్ పోలీసు శాఖల ఇబ్బందులతో లారీల మనుగడ ప్రశ్నార్థకంగా మారుతోందని లారీ యజమానులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పడవల ద్వారా ఇసుక తెచ్చి ఎగుమతి చేసే జీడిగుంట, వాడపల్లి, ఔరంగాబాద్, కొవ్వూరు, పలు ర్యాంపులలో రూ.3 వేల నుంచి రూ.4 వేలు వసూలు చేస్తుంటే రెండు రోజులు క్రితం ఓపెన్ అయిన పెండ్యాల ర్యాంపులో 5 యూనిట్లు లారీ ఇసుకకు రూ.5500 ధర నిర్ణయించడంపై లారీ యజమానులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. రెండు రోజుల ఆందోళనల అనంతరం రూ.500 తగ్గించి రూ.5 వేలు వసూలు చేస్తున్నారు. ఈ పరిస్థితుల్లో ఉభయ గోదావరి జిల్లాల టిప్పర్ లారీ యూనియన్ నాయకులు మంత్రి క్యాంపు కార్యాలయంలో సోమవారం మంత్రి కొల్లు రవీంద్రను స్వయంగా కలిసి వారు ప్రస్తుతం పడుతున్న ఇబ్బందులను వివరించారు. అక్రమ కేసులు బనాయించకుండా ఓపెన్ రీచ్‌లలో ఇసుక ప్రభుత్వ నిర్ణీత ధరకే వసూలు చేసే విధంగా తగు చర్యలు తీసుకోవాలని కోరారు. సమస్యలను పరిష్కరిస్తామని మంత్రి హామీ ఇచ్చినట్టు యూనియన్ నాయకుడు రావూరి తెలిపారు.

## 15 నుండి జాతీయ స్థాయి నాటిక పోటీలు



**పర్చూరు :**

మండల పరిధిలోని వీరన్నపాలెం గ్రామంలో 9వ జాతీయస్థాయి ఆహ్వాన నాటికల పోటీలను ఈనెల 15వ తేదీ నుండి మూడురోజుల పాటు నిర్వహిస్తున్నట్లు కళానికేతన్ వీరన్నపాలెం కమిటీ అధ్యక్షులు గోరంట్ల యమునా కుమార్ తెలిపారు. గురువారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో నాటికల పోటీలకు సంబంధించిన బ్రోచర్ ను ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సమాజానికి కనువిప్పు కలిగించే అన్నదాత, విడాకులు కావాలి, అమ్మ చెక్కిన బొమ్మ, మంచి మనసులు, దీపం కింద చీకటి చిటికెన వ్రేలు, జనరల్ బోగీలు, సహన, మమ్మల్ని బ్రతకనివ్వండి తదితర నాటికలను ఇందులో ప్రదర్శిస్తున్నట్లు చెప్పారు. ప్రతి నాటికకు ప్రదర్శనా పారితోషికం కింద 22 వేలు , మొదటి బహుమతి 15 వేలు, రెండవ బహుమతి 10 వేలు,మూడవ బహుమతి 5వేలు నగదు తో పాటు జ్ఞాపికలను ప్రదానం చేస్తామని తెలిపారు. నాటికల పోటీల్లో ప్రదర్శించే నాటికలకు సంబంధించి మొత్తము 15 విభాగాలలో వ్యక్తిగత బహుమతులు కూడా ఇవ్వనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. పరిసర ప్రాంత ప్రజలు ,కళాభిమానులు, అందరూ నాటికలను తిలకించి సజాభివృద్ధికి తోడ్పాడాలని ఆయన కోరారు. కార్యక్రమంలో కమిటీ కార్యదర్శి యార్లగడ్డ రామకృష్ణ, సంయుక్త కార్యదర్శి గోరంట్ల హరికృష్ణ, కోశాధికారి గోరంట్ల సురేంద్రబాబు, సభ్యులు కొల్లా శ్రీనివాసరావు, రాజేంద్ర కుమార్, శ్రీనివాసరావు లు పాల్గొన్నారు.

## విజయనగరంలో ముగిసిన రాష్ట్ర స్థాయి తైక్వాండో పోటీలు



**విజయనగరం జిల్లాకు ఓవరాల్ ఛాంపియన్‌షిప్**

**విజయనగరం టౌన్ :**

స్థానిక రాజీవ్ క్రీడా ప్రాంగణంలో మూడు రోజుల పాటు అత్యంత ఉత్సాహంగా జరిగిన 5వ ఏపీ కప్ స్టేట్ తైక్వాండో ఛాంపియన్‌షిప్-2026 పోటీలు గురువారం ఘనంగా ముగిశాయి. ఈ పోటీలలో ఆతిథ్య విజయనగరం జిల్లా క్రీడాకారులు అద్భుత ప్రతిభ కనబరిచి ఓవరాల్ ఛాంపియన్‌షిప్‌ను కైవసం చేసుకున్నారు. న్యూ ఆంధ్రప్రదేశ్ తైక్వాండో అసోసియేషన్ ఆధ్వర్యంలో మే 5 నుంచి 7వ తేదీ వరకు నిర్వహించిన ఈ పోటీల ముగింపు సందర్భంగా అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి వేణుగోపాల్ రావు వివరాలను వెల్లడించారు. రాష్ట్రవ్యాప్తంగా వివిధ జిల్లాల నుంచి సుమారు 600 మంది క్రీడాకారులు ఈ టోర్నీలో పాల్గొన్నారని, క్రీడాకారుల మధ్య నెలకొన్న పోటీతత్వం రాష్ట్ర తైక్వాండో స్థాయిని చాటి చెప్పిందని ఆయన పేర్కొన్నారు. ముఖ్యంగా క్యోరుగి విభాగంలో విజయనగరం జిల్లా 394 పాయింట్లతో అగ్రస్థానంలో నిలిచి ఛాంపియన్‌గా అవతరించింది. విశాఖపట్నం జిల్లా 350 పాయింట్లతో ద్వితీయ స్థానాన్ని, తూర్పు గోదావరి జిల్లా 239 పాయింట్లతో తృతీయ స్థానాన్ని దక్కించుకున్నాయి. పూమ్సే విభాగంలో కృష్ణా జిల్లా 124 పాయింట్లతో ఓవరాల్ ఛాంపియన్‌గా నిలిచి తన ఆధిపత్యాన్ని చాటుకుంది. క్రీడాకారులు అద్భుత ప్రతిభ కనబరిచి ఓవరాల్ ఛాంపియన్‌షిప్‌ను కైవసం చేసుకున్నారు. న్యూ ఆంధ్రప్రదేశ్ తైక్వాండో అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ పోటీల ముగింపు సందర్భంగా అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి వేణుగోపాల్ రావు వివరాలను వెల్లడించారు. యువ క్రీడాకారుల్లో ఆత్మవిశ్వాసం, క్రమశిక్షణను పెంపొందించడమే లక్ష్యంగా ఈ పోటీలు నిర్వహించినట్లు వేణుగోపాల్ రావు తెలిపారు. భవిష్యత్తులో జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించేలా క్రీడాకారులను తీర్చిదిద్దుతామని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమం విజయవంతానికి సహకరించిన అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు అచ్చం నాయుడు, కోశాధికారి నాయబ్ రసూల్, వివిధ జిల్లాల కార్యదర్శులు, కోచ్‌లు , క్రీడాకారుల తల్లిదండ్రులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. విజేతలకు నిర్వాహకులు బహుమతులు, ప్రశంసా పత్రాలను అందజేశారు.

# కార్పొరేట్ విధానాలపై పెరుగుతున్న ప్రతిఘటన

**పల్లె వెలుగు మే 7:**

ఉత్తర భారతదేశంలో పలు రాష్ట్రాల్లో ఇటీవల జరిగిన కార్మిక పోరాటాలు, ఆందోళనలు, నిరసనలు ఇవన్నీ సామాన్యుల సంక్షేమం కన్నా కార్పొరేట్ ప్రయోజనాలే మిన్నగా భావించే బిజెపి ప్రభుత్వం అనుసరించే విధానాలకు వ్యతిరేకంగా బలమైన సందేశాన్ని పంపించాయి. కార్మిక వర్గంలో ముఖ్యంగా జాతీయ రాజధాని ప్రాంతం (ఎన్.సి.ఆర్) వంటి పారిశ్రామిక ప్రాంతాల్లో పెరుగుతున్న తీవ్రమైన అసంతృప్తిని ఈ నిరసనలు ప్రముఖంగా చాటి చెప్పాయి. ఎన్.సి.ఆర్ లోని అనేక ఫ్యాక్టరీల్లో చాలామంది కార్మికులు ఆర్థికంగా వెనుకబడిన గ్రామాలకు చెందిన వలస కార్మికులే. తమ జీవనోపాధులను వెతుక్కుంటూ వచ్చినవారే. అయితే వారు ఇక్కడకు వచ్చిన తర్వాత బానిస తరహా పని పరిస్థితుల్లో చిక్కుకుపోతున్నారు. బహుళ జాతి కంపెనీలు, ప్రధానమైన భారతీయ సంస్థలకు చెందిన ఫ్యాక్టరీల్లో ఎక్కువమంది కాంట్రాక్ట్ కార్మికులుగా పనిచేస్తుంటారు. వీరికి మౌలికమైన కార్మిక హక్కులేవీ వర్తించవు. కార్మిక చట్టాలు విస్తారంగా ఉల్లంఘించబడతాయి. నెలవారీ వేతనాలు రూ.10వేలు నుండి రూ.12వేలు మధ్యలో వుంటాయి. తరచుగా నిర్దేశిత కనీస వేతనాల కంటే ఇవి తక్కువగానే వుంటాయి. అనేక ఫ్యాక్టరీల్లో కార్మికులకు కార్మిక సంఘాల్లో చేరే లేదా సంప్రదించే వెసులుబాటు వుండదు, దీంతో వారికి సమిష్టి బేరసారాల శక్తి లేకుండా పోతోంది. చాలా తరచుగా వారు రోజుకు 13గంటలు పనిచేయాల్సిన పరిస్థితులు వుంటాయి. దీనికి తోడు పెరుగుతున్న ద్రవ్యోల్బణం వారి పరిస్థితిని మరింత అధ్వాన్నం చేస్తుంది. ఇక దాదాపు రెండు దశాబ్దాల క్రితం చివరిసారిగా సవరించిన కనీస వేతనాలు ఇప్పటికీ కాలం చెల్లినవిగానే మిగిలిపోయాయి. ఇఎస్ఐ, ప్రావిడెంట్ ఫండ్ లేదా గ్రాట్యుటీ వంటి చట్టబద్ధమైన ప్రయోజనాల గురించి చాలామంది కార్మికులు కనీసం వినను కూడా వినలేదు ! ఇలాంటి అమానవీయ పని పరిస్థితులన్నీ కలిసి ఒక్కసారిగా విస్తృతమైన నిరసనలు, ఆందోళనలకు దారి తీశాయి. కార్మికులు ఎదుర్కొంటున్న ఈ ఇబ్బందులు, సమస్యలను పరిష్కరించడానికి బదులుగా ప్రభుత్వ కార్మిక శాఖ నిష్క్రియాపరంగా వుండిపోయింది. కార్మికులు సాగించే పోరాటాలను, నిరసనలను అణచివేయడానికి బిజెపి ప్రభుత్వం పోలీసు బలగాలను ప్రయోగించింది. కార్పొరేట్ ప్రయోజనాలు, కార్మికుల మధ్య జరుగుతున్న ఈ ఘర్షణలో సిఐటియు ( ది సెంటర్ ఆఫ్ ఇండియన్ ట్రేడ్ యూనియన్స్ ) కీలకమైన మద్దతును అందించింది. కార్మికుల కాంట్రాక్టీకరణను సిఐటియు ఎల్లప్పుడూ తీవ్రంగా వ్యతిరేకిస్తూనే వచ్చింది. కానీ, యజమానులకు మాత్రం ఉపాధి భద్రతను, కార్మికుల ప్రయోజనాలను నిరాకరించడానికి ఇదొక సాధనంగా మారింది. కాంట్రాక్ట్ కార్మికులపై





ఆధారపడడం ఎక్కువైన కొద్దీ యావత్ కార్మిక లోకం హక్కులకు ఎదురుదెబ్బ తగులుతుందని, కార్మికులు విభజనకు గురవుతారని ఏళ్ళ తరబడి సిఐటియు హెచ్చరిస్తూనే వచ్చింది. కాంట్రాక్ట్ కార్మికులతో పోలిస్తే పర్మినెంట్ ఉద్యోగులు కొంత మెరుగైన పరిస్థితులతో లబ్ది పొందుతారు. అదే సమయంలో కాంట్రాక్ట్ కార్మికులు మాత్రం దాడులను ఎదుర్కొంటూనే వుంటారు. బిజెపి నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన కొత్త లేబర్ కోడ్‌లను సిఐటియు తీవ్రంగా వ్యతిరేకిస్తోంది. చాలా చట్టాలు అమల్లో వున్నప్పటికీ పాలక వర్గాల మద్దతు కలిగిన బహుళజాతి కంపెనీలు, భారత కార్పొరేట్ సంస్థలు కార్మికులను దోపిడీ చేస్తూనే వున్నాయి. లేబర్ కోడ్‌లను తీసుకురావడంతో, ఇక కార్పొరేట్ సంస్థలు కార్మికులను ఉక్కిరిబిక్కిరి చేయడం మరింత ఉధృతమైంది. తద్వారా కార్మికులు మరింత దోపిడీకి గురవుతున్నారు. కార్మికుల భద్రతను, బేరాసారాల శక్తిని పణంగా పెట్టి యజమానులకు వెసులుబాటును పెంపొందించడం ద్వారా లేబర్ కోడ్‌లు ప్రధానంగా కార్పొరేట్ ప్రయోజనాలనే నెరవేరుస్తున్నాయని సిఐటియు భావిస్తోంది. ఈ లేబర్ కోడ్‌లను పూర్తిగా రద్దు చేయాలని సిఐటియు డిమాండ్ చేస్తోంది. ఆ స్థానంలో పటిష్టమైన రక్షణాత్మక చట్టాన్ని పునరుద్ధరించాలని కోరింది. కాంట్రాక్టు కార్మికులు, స్కీమ్ వర్కర్లతో సహా మొత్తంగా కార్మికులందరికీ కనీస వేతనాలకు హామీ కల్పించాలన్నది ప్రస్తుతం సాగుతున్న కార్మిక పోరాటాల్లో సిఐటియు కీలక డిమాండ్‌గా వుంది. ప్రతి ఒక్క కార్మికుడు గౌరవప్రదమైన జీవితాన్ని గడిపేందుకు, ఆహారం, నివాసం, విద్య, ఆరోగ్య సంరక్షణ వంటి మౌలిక అవసరాలు తీరేందుకు సరిపడా వేతనాన్ని అందుకోవాలని సిఐటియు కోరుతోంది. పెరుగుతున్న ద్రవ్యోల్బణం, ఖర్చులకు అనుగుణంగా కనీస వేతనాలను క్రమం తప్పకుండా సవరించాలని, ఈ రక్షణను అన్ని కేటగిరీల కార్మికులకు ఎలాంటి మినహాయింపు లేకుండా వర్తింపు చేయాలని సిఐటియు పదే పదే పిలుపిస్తోంది. ఎక్కడ నిరసనలు జరిగినా సిఐటియు అనుబంధ సంఘాలు, కిసాన్ సభ, డివైఎఫ్ఐ, ఎస్ఎఫ్ఐ కార్యకర్తలు, సభ్యులందరూ నిరసనలకు దిగిన కార్మికులకు తోడ్పాటునందిస్తుంటారు. సిపిఎం ప్రధాన కార్యదర్శి, ఇతర నేతల జోక్యం కార్మిక శక్తి మనోధైర్యాన్ని పెంపొందించింది. ఫిబ్రవరి 12న పిలుపు ఇచ్చిన జాతీయ సమ్మె ప్రాంతాల వారీగా కార్మికులందరినీ సమీకరించి, సమాయత్తపరిచింది. సమ్మె సందర్భంగా ఇచ్చిన నినాదాలు అనేకమందికి స్ఫూర్తినిచ్చాయి. మోడీ ప్రభుత్వ కార్పొరేట్ అనుకూల విధానాలను అలాగే మతోన్మాద ధోరణులతో కార్మిక వర్గం ఐక్యతను బలహీనపరిచే ప్రయత్నాలను బట్టబయలు చేయడానికి దోహదపడ్డాయి. సంఘీభావాన్ని ప్రదర్శించాలంటూ సిఐటియు ఇచ్చిన పిలుపునకు అత్యధికంగా స్పందన లభించింది. అనేక రాష్ట్రాల్లో కార్మికులు మద్దతుగా వీధుల్లోకి వచ్చారు. ఈ ఉద్యమం కార్మిక వర్గం ఐక్యతను ప్రదర్శించింది. కొత్త రకమైన దిశా నిర్దేశాన్ని అందించింది. ఉత్తర భారతంలో కార్మికులు సాగిస్తున్న పోరాటాలు ఒక ప్రాథమిక వాస్తవాన్ని నొక్కి చెప్పాయి. సమైక్యతే కార్మిక శక్తి యొక్క అత్యంత గొప్ప బలం. సంఘటితం అయినపుడు, ఏ శక్తి కూడా వారి గళాన్ని నిలువరించలేదు. ఈ నిరసనలు, కాంట్రాక్టీకరణకు వ్యతిరేకంగా నిరంతరంగా సాగుతున్న ప్రతిఘటనను చూపించాయి. దీనితో పాటుగా కార్మిక వ్యతిరేక చట్టాల పట్ల గల దృఢమైన వ్యతిరేకతను వ్యక్తం చేశాయి. ఇది ప్రభుత్వాలపై, యజమానులపై వాస్తవ ఒత్తిడిని తీసుకురాగలుగుతుంది. మరింత మెరుగైన వేతనాలు, మౌలిక హక్కుల సాధన కోసం జరుపుతున్న పోరు క్రమంగా గౌరవం, న్యాయం, మరింత మెరుగైన భవితవ్యం కోసం సాగించే విస్తృత పోరాటంగా రూపుదాల్చింది. ఈ పోరాటంలో సిఐటియు దృఢమైన స్తంభంగా నిలిచింది. కార్మికులందరినీ సమీకరిస్తోంది. కార్మిక విధానాలను అస్థిరపరిచే, కార్మిక సంఘాల కార్యకలాపాలను అణచివేసే లక్ష్యం కలిగిన విధానాలకు వ్యతిరేకంగా స్పష్టమైన దిశా నిర్దేశాన్ని అందిస్తోంది. ముందున్న మార్గం అనేక సవాళ్ళతో కూడుకున్నదే, అయితే, స్థిరమైన, సమైక్య అన్యాయాన్ని సవాలు చేయవచ్చని ఉత్తర భారతంలో కార్మికులు ప్రదర్శించిన కృత నిశ్చయం రుజువు చేసింది. దోపిడీతో కూడిన కాంట్రాక్టీకరణకు స్వస్తి చెప్పాలని డిమాండ్ చేయడం, కొత్త లేబర్ కోడ్‌లను తిరస్కరించడం, సార్వత్రిక కనీస వేతనాల కోసం పట్టుబట్టడం ద్వారా కార్మిక వర్గం తక్షణ ఉపశమనం కావాలని కోరడమే కాదు, మొత్తంగా దేశంలోని కార్మిక సంబంధాల భవిష్యత్‌ను కూడా పునర్నిర్మిస్తోంది. ఈ పరిణామాలన్నీ కార్మిక హక్కుల పునరుద్ఘాటనకు సంకేతం. ఇటువంటి ఉద్యమాలు విజయవంతం కావడమనేది ప్రాంతాలవారీగా, రంగాల వారీగా కార్మికులు కొనసాగించే ఐక్యత, సంఘటితమవడంపై ఆధారపడి వుంటుంది. ఈ పోరాటం ఉధృత రూపాన్ని సంతరించుకుంటున్నందున సమిష్టి కార్యాచరణతో అర్థవంతమైన మార్పును తీసుకురావచ్చన్న ఆశను కలిగిస్తోంది. అలాగే కొద్దిమంది కార్పొరేట్ల కన్నా పెద్ద సంఖ్యలోని కార్మిక లోకానికి ఆర్థిక పురోభివృద్ధి ప్రయోజనాలు అందేలా చూడాలని హామీ కల్పిస్తోంది.

# నిత్య స్ఫూర్తి ప్రదాత టాగూర్ –జాతీయ గీత సృష్టికర్త

**పల్లె వెలుగు మే 7:**

భారతదేశానికి జాతీయ గీతాన్ని అందించిన ప్రసిద్ధ కవి, బహుముఖ ప్రజ్ఞాశాలి రవీంద్రనాథ్ టాగూర్. 'గీతాంజలి' కావ్యానికి 1913లో సాహిత్యంలో నోబెల్ బహుమతి పొందిన తొలి ఆసియావాసిగా రవీంద్రుడు ఖ్యాతి పొందారు. కవి, నవలాకర్త, రచయిత, నాటకకర్త, వ్యాసకర్త, కథా రచయిత, సంగీత కర్త, తత్వవేత్త, సంఘ సంస్కర్త, విద్యావేత్త, భాషావేత్త, వ్యాకరణ పండితుడు, చిత్రకారుడు అయిన రవీంద్రనాథ్ టాగూర్ 1861 మే 7న దేవేంద్రనాథ టాగూర్ శారదా దేవి దంపతులకు జన్మించారు. బాల్యంలో ఇంటి నాలుగు గోడల మధ్య గడిపిన టాగూర్‌కు బయటి ప్రపంచం అద్భుతంగా తోచేది. పాఠశాలకు వెళ్లడం ఇష్టపడకడఇంటి దగ్గరే క్రమశిక్షణతో వ్యాయామం, గణితం, చరిత్ర, భూగోళ పాఠాలు, చిత్రలేఖనం, ఆటలు, ఆంగ్లం, సంగీతం, భౌతిక శాస్త్రం, సంస్కృతి వ్యాకరణం, ఆంగ్ల సాహిత్యం చదవడం, మాతృభాషపై పట్టు సాధించడం వంటివి చేసేవారు. బహుముఖ ప్రజ్ఞాశాలి రవీంద్రనాథ్ టాగూర్ ఇంగ్లాండ్ వెళ్లి పబ్లిక్ స్కూళ్లలో చేరి ఆంగ్ల సాహిత్యంపై మక్కువ పెంచుకున్నారు. అక్కడ ఉండగానే భగ్న హృదయం' అనే కావ్యాన్ని రచించారు. ఇంగ్లాండ్‌లో ఏడాదిన్నర పాటు ఉన్నప్పటికీ ఎలాంటి డిగ్రీ పొందకుండానే మాతృభూమికి తిరిగి వచ్చారు. 1883లో మృణాళినీ దేవిని వివాహమాడిన టాగూర్డబాల్యంలోనే పలు పద్యాలు, వ్యాసాలు, విమర్శలు రచించి ప్రచురించారు. రవీంద్రనాథ్ టాగూర్ బెంగాలీలో రచించిన 'గీతాంజలి' నోబెల్ పురస్కారం పొందిన



తొలి భారతీయ రచనగా నిలిచింది. 1901లో బాలల మనో వికాసం కోరిన టాగూర్ ఆ దిశగా ఐదుగురు విద్యార్థులతో "శాంతినికేతన్ విశ్వభారతి గురుకుల విశ్వవిద్యాలయాన్ని" స్థాపించారు. అదే క్రమంలో 1919లో కళా భవన్ స్థాపించి విభిన్న కళలను నేర్పించడంతో పాటుగా తానూ స్వయంగా నేర్చుకున్నారు. 'ప్రతిభ', 'ప్రకృతి వికృతి' లాంటి పలు నాటకాలు రచించారు. అదే విధంగా 'గోరా' లాంటి ప్రఖ్యాత నవలలు రచిస్తూనే చిత్రకళ, సంగీత శాస్త్రంలో సాధన చేశారు. జాతీయ గీత సృష్టికర్త చిన్ననాటి నుంచే జాతీయ భావాలను పుణికిపుచ్చుకున్న టాగూర్ దేశభక్తి గీతాలను ఆలపించేందుకు ఇష్టపడేవారు. 1896లో జరిగిన కలకత్తా కాంగ్రెస్ సదస్సులో తొలిసారి బంకించంద్ర చటర్జీ రచించిన 'వందేమాతరం' గీతాన్ని ఆలపించారు. 1950 జనవరి 24న భారత రాజ్యాంగ సభ కమిటీడటాగూర్ రచించిన 'జనగణమన'ను జాతీయ గీతంగా, బంకించంద్ర చటర్జీ రచించిన 'వందేమాతరం'ను జాతీయ గేయంగా ప్రకటించింది. దేవుడు రైతు, శ్రామికుడి రూపంలో ఉన్నాడని బోధించిన టాగూర్ సృజనశీల ఆలోచనలు అన్ని కాలాలకు అనువైనవిగా పేరు తెచ్చుకున్నాయి. 'ప్రతిభ', 'ప్రకృతి వికృతి' లాంటి పలు నాటకాలు రచించారు. అదే విధంగా 'గోరా' లాంటి ప్రఖ్యాత నవలలు రచిస్తూనే చిత్రకళ, సంగీత శాస్త్రంలో సాధన చేశారు. జాతీయ గీత సృష్టికర్త చిన్ననాటి నుంచే జాతీయ భావాలను పుణికిపుచ్చుకున్న టాగూర్ దేశభక్తి గీతాలను ఆలపించేందుకు ఇష్టపడేవారు. తన సుదీర్ఘ జీవితంలో రెండు వేలకు పైగా పాటలు రచించారు. అణగారిన వర్గాల పక్షపాతి అయిన టాగూర్ శాంతి, సామరస్యాల వంటి సార్వత్రిక విలువల స్థాపనకు కృషి చేశారు. రెండవ ప్రపంచ యుద్ధం మిగిల్చిన విధ్వంసాలకు చలించిన రవీంద్రనాథ్ టాగూర్ మానసికంగా కుంగిపోయి అనారోగ్యానికి గురయ్యారు. వ్యాధి తీవ్రత పెరగడంతో 1941 ఆగష్టు 7న తుది శ్వాస విడిచారు. మాతృభూమి, మానవ సంబంధాల పట్ల అచంచల విశ్వాసం కలిగిన టాగూర్ కృషి ప్రపంచ సాహిత్యంలో చిరస్థాయిగా నిలిచిపోతుంది. తన సుదీర్ఘ జీవితంలో రెండు వేలకు పైగా పాటలు రచించారు. అణగారిన వర్గాల పక్షపాతి అయిన టాగూర్ శాంతి, సామరస్యాల వంటి స్థాపనకు కృషి చేశారు. తన సుదీర్ఘ జీవితంలో రెండు వేలకు పైగా పాటలు రచించారు. అణగారిన , సార్వత్రిక విలువల "గురుదేవ్, విశ్వకవి"గా పిలుచుకునే రవీంద్రనాథ్ టాగూర్ జాతీయ గీత సృష్టికర్తగా భారతీయుల మదిలో నిలిచిపోయారు. విద్య, కళ, మానవతావాదంపై టాగూర్ ఆలోచనలుడ జీవితంలో అర్థాన్ని, సౌందర్యాన్ని అన్వేషిస్తూడప్రజల హృదయాల్లో ప్రతిధ్వనిస్తూనే ఉంటాయి.

# ఇష్టారాజ్యంగా కూరగాయలు ధరలు

**కానరాని ధరల పట్టిక..**

**పట్టించుకోని అధికారులు**



**పత్తికొండ :**

సామాన్యుడికి కూరగాయలు కూడా అందని ద్రాక్షగా మారాయి. పత్తికొండలో కూరగాయల నిర్వాహకులు ఇష్టారాజ్యంగా కూరగాయల ధరలు పెంచడంతో సామాన్య ప్రజలు కొనుగోలు చేయడానికి ఇబ్బంది పడుతున్నారు. రోజురోజుకు బహిరంగ మార్కెట్ లో కూరగాయల ధరలు కిలో టమోటా 50, పచ్చిమిరప 60, ఉర్ల గడ్డలు 40, బెండకాయ 40,క్యారెట్ 60,ముల్లంగి 60, ఎర్రగడ్డ 40, వంకాయ 50, క్యాబేజీ 60, పూతగడ్డ 40 ధరలు పెరిగాయి. కూరగాయల ధరలు పెరగడంతో పాటు పూట గడవడానికి ఇబ్బందిగా ఉందంటూ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మార్కెట్లలో కూరగాయలు పండించే రైతుల కు గిట్టుబాటు ధర లభించడం లేదు. కూరగాయల నిర్వాహకులు ధరల పట్టిక ఏర్పాటు చేయకపోవడంతో పాటు ఇష్టారాజ్యంగా ధరల పెంచుతున్నారని ప్రజలు ఆవేదన వ్యక్తం చేశారు. కూరగాయల నిర్వాహకులు, పర్యవేక్షణ అధికారులు కుమ్మక్కై అమాయక ప్రజల నుండి సొమ్ము ను దోపిడీ చేస్తున్నారని ప్రజలు మండిపడుతున్నారు. ఇప్పటికైనా ధరల నియంత్రణపై సమగ్ర విచారణ చేపట్టి నిర్వాహకులకు చర్యలు తీసుకోవాలని ప్రజల డిమాండ్ చేస్తున్నారు.

# పనుల్లో ఆలస్యం చేస్తే ఉపేక్షించేది లేదు



**కోట నందూరు**

కోట నందూరు పోలవరం నిర్మాణ పనులను ఆలస్యం చేస్తే ఉపేక్షించేది లేదనే కాంట్రాక్టర్లను మంత్రి నిర్మల రామానాయుడు హెచ్చరించారు. శనివారం తుని ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్‌లో పోలవరం నిర్మాణ పనులపై ఆయా శాఖ అధికారులతో ఆయన సమీక్ష సమావేశశం నిర్వహించారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడారు. జూన్ నాటికి మొదటి దశ పనులు పూర్తి చేసి అనకాపల్లి వరకూ గోదావరి జలాలు తరలించాలని సిఉం చంద్రబాబు ఆదేశించారని అన్నారు. ఉత్తరాంధ్రలో సాగు, తాగు, పారిశ్రామిక అవసరాలు తీర్చడంలో గోదావరి జలాలు ఎంతో కీలకం అన్నారు. ఉత్తరాంధ్రకు గోదావరి జలాలు తరలించడానికి, పోలవరం ఎడమ ప్రధాన కాలువే ఆధారమని అన్నారు. అనకాపల్లి కేంద్రంగా వస్తున్న భారీ పరిశ్రమలకు సైతం నీటి సమస్య లేకుండా గోదావరి జలాలు అందిస్తామని చెప్పారు. గత ఐదేళ్ల వైఎస్.జగన్ పాలనలో పోలవరం ఎడమ కాలువ కోసం ఒక్క రూపాయి ఖర్చు చేయలేదన్నారు. పోలవరం లెఫ్ట్ కెనాల్ పనులను ప్రీ క్లోజర్ చేసి ఉత్తరాంధ్ర ప్రజల చేసింది ఏమీ లేదని విమర్శించారు. పోలవరం లెఫ్ట్ కెనాల్ సామర్థ్యాన్ని 17,500 క్యూసెక్కుల నుంచి 8,122 క్యూసెక్కులకు తగ్గిస్తూ ఉత్తరాంధ్ర ప్రయోజనాలకు వైఎస్.జగన్ అడ్డుపడ్డారని అన్నారు. అధికారంలోకి రాగానే ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రాధాన్యతగా పోలవరం ప్రాజెక్టును, లెఫ్ట్ కెనాల్ పనులను అభివృద్ధిపై దష్టి సాధించారని అన్నారు. కూటమి ప్రభుత్వం రూ.1460 కోట్లు ఖర్చు చేసి, జూన్ నాటికి అనకాపల్లి వరకూ గోదావరి జలాలు తీసుకెళ్ళేలా పనులు పూర్తిచేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో యనమల రాజేష్, చింతమనేడు అబ్బాయి పాల్గొన్నారు.

## దేశ పవర్ లిఫ్టింగ్ పోటీల్లో గోల్డ్ మెడల్ సాధించిన మంత్రాలయం వాసి



**మంత్రాలయం : పల్లె వెలుగు మే 7:**

దేశంలో జరిగిన ఇండియన్ పవర్ లిఫ్టింగ్ పోటీల్లో గోల్డ్ మెడల్ తో పాటు రెండు సిల్వర్ మెడల్స్ను సాధించి మంత్రాలయం విద్యార్థులను టిడిపి నియోజకవర్గ ఇంచార్జ్ ఎన్ రాఘవేంద్ర రెడ్డి సోదరులు మంచాల సొసైటీ చైర్మన్ ఎన్ రామకృష్ణారెడ్డి అభినందించారు. గురువారం మండల పరిధిలోని మాధవరం గ్రామంలోని ఆయన స్వగృహంలో క్రీడాకారులను శాలువలతో సన్మానించి మెడల్స్ను వేసి సత్కరించారు. రాజస్థాన్ రాష్ట్రంలోని ఉదయపూర్ లో నిర్వహించిన ఇండియన్ పవర్ లిఫ్టింగ్ పోటీల్లో స్థానిక రాఘవేంద్ర నగర్ కాలనీకి చెందిన చిన్న నాగయ్య గోల్డ్ మెడల్ సాధించగా, వినయ్ బ్రాంజ్ మెడల్, నరసింహులు సిల్వర్ మెడల్స్ను సాధించి నియోజకవర్గానికే గర్వకారణంగా నిలిచిన నేపథ్యంలో యువకులను అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల యువత జాతీయ స్థాయిలో రాణించడం ఎంతో ఆనందంగా ఉందని అన్నారు. కష్టపడి సాధన చేస్తే ఉన్నత స్థాయికి చేరుకోవచ్చనడానికి వీరు ఆదర్శం అన్నారు. శ్రమించి సాధన చేస్తే ఏదైనా సాధ్యమని నిరూపించారని కొనియాడారు. యువతకు స్ఫూర్తిగా నిలిచిన మీరు మరింత సాధన చేసి మరింత రాణించాలని సూచించారు. భవిష్యత్తులో కూడా క్రీడాకారులకు అన్ని విధాలుగా ప్రోత్సాహం అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పిడి రవీంద్ర పిఈటి నరసింహ రాజు పాల్గొన్నారు.

## ఫోటో రైట్ అప్02: ఫిజియోథెరపీ క్లినిక్ ను ప్రారంభిస్తున్న ఎంపీడీవో ఎస్ఎం భాష





**కోసిగి, మే - 07 ( పల్లె వెలుగు ) :**

గ్రామీణ ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్యం అందించి వారి వ్యాధిని నయం చేయడమే ప్రతి డాక్టర్ ప్రథమ లక్ష్యమని ఎంపీడీవో ఎస్.ఎం భాష అన్నారు. గురువారం గ్రామంలోని మెయిన్ రోడ్డు లో నూతన రహమతుల్లా ఫిజియోథెరపీ క్లినిక్ ను డాక్టర్ కె. అబ్దుల్ రెహమాన్ అధ్యక్షతన , క్లినిక్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మారుమూల ప్రాంతమైన కోసిగిలో నరాలకు సంబంధించి మరియు పక్షవాతానికి సంబంధించి క్లినిక్ ఏర్పాటు చేయటం హర్షించదగ్గ విషయమన్నారు. ముఖ్యంగా ఈ క్లినిక్ లో అనుభవజ్ఞులైన డాక్టర్లచే వైద్యం చేయటం , అత్యాధునిక పరికరాలతో స్కానింగ్ మిషన్లు ఏర్పాటు చేయటం ఎంతో గర్వించదగ్గ విషయమన్నారు.. ఈ క్లినిక్ నందు పక్షవాతం,నడుము నొప్పి , మోకాళ్ళ నొప్పి , నరాలు బలహీనత వంటి తదితర సమస్యలపై ప్రత్యేకంగా చికిత్స అందిస్తారన్నారు. ఈ కార్యక్రమంలో కే. ఇస్మాయిల్ , కే.మహమ్మద్ , కే.నజీర్ , కే. మెహబూబ్ , కే.మన్సూర్ , లో పాల్గొన్నారు.

## మే 12న కొలువు దీరనున్న అస్సాం కొత్త ప్రభుత్వం

**గౌహతి : పల్లె వెలుగు మే 7:**



అస్సాంలో ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ఎన్డిఎ ఘన విజయం సాధించింది. దీంతో అక్కడ వరుసగా మూడోసారి ఎన్డిఎ ప్రభుత్వం అధికారంలోకి రానుంది. మే 12న బిజెపి నేతృత్వంలోని ఎన్డిఎ ప్రభుత్వం కొలువుదీరనుందని అస్సాం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రవి కోటా వెల్లడించారు. ఈ ప్రమాణస్వీకార కార్యకమానికి ప్రధాని నరేంద్ర మోడీతోపాటు, పలువురు కేంద్ర మంత్రులు, బిజెపి పాలిత ముఖ్యమంత్రులు, డిప్యూటీ సిఎంలు హాజరుకానున్నారు. గౌహతిలోని ఖానాపారాలోని వెటర్నరీ ఫీల్డ్ (ప్రతిష్టాత్మక వ్యవసాయ విశ్వవిద్యాలయం)లో ప్రమాణ స్వీకార కార్యక్రమం జరగనుందని ఆయన తెలిపారు. కాగా, సిఎంగా మూడోసారి హిమంతబిశ్వ శర్మ ప్రయాణస్వీకారం చేయనున్నారు. ప్రభుత్వ ఏర్పాటుకు కేంద్రం నుంచి పరిశీలకుడిగా జెపి నడ్డాను బిజెపి అధిష్టానం నియమించింది. ఇప్పటికే హిమంతబిశ్వశర్మ తన సిఎం పదవికి రాజీనామా చేశారు.

# సమస్యల పరిష్కారంపై స్పందించకపోతే ఈ నెల 28 న సెక్రటేరియట్‌ను ముట్టడిస్తాం :యుటిఎఫ్

**కలెక్టరేట్ (కృష్ణా) : పల్లె వెలుగు మే 7:**



ఉద్యోగులు, ఉపాధ్యాయుల సమస్యల పై ప్రభుత్వం స్పందించకుంటే ఈ నెల 28 న సెక్రటేరియట్ ముట్టడిస్తాం అని యు టి ఎఫ్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె ఎస్ ఎస్.ప్రసాద్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఉపాధ్యాయ, ఉద్యోగ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఢ. ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ కృష్ణా జిల్లా శాఖ ఆధ్వర్యంలో రణభేరి 3.02 కార్యక్రమంలో భాగంగా బుధవారం కలెక్టరేట్ ధర్నా చౌక్ వద్ద ‘ నిరాహార దీక్ష ‘ నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.ఎస్.ఎస్ ప్రసాద్ మాట్లాడుతూ.. ఉపాధ్యాయుల పెండింగ్ సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం నిర్లక్ష్య ధోరణి అవలంబిస్తోందన్నారు. 12 వ పీఆర్సీ అమలు, పెండింగ్ డీఏలు, బకాయిల చెల్లింపు, మెమో-57 అమలు, హెల్త్ స్కీమ్ వంటి కీలక అంశాలపై ఇప్పటికీ స్పష్టమైన నిర్ణయాలు తీసుకోకపోవడం దురదృష్టకరమన్నారు. సీపీఎస్ రద్దు చేసి మెమో-57 ప్రకారం పాత పెన్షన్ విధానం అమలు చేస్తామని ఇచ్చిన హామీని ప్రభుత్వం పూర్తిగా విస్మరించిందని విమర్శించారు. ఉద్యోగులు, ఉపాధ్యాయల సమస్యల పట్ల ప్రభుత్వం సానుకూలంగా స్పందించని పక్షంలో ఈ నెల 28 న సెక్రటేరియట్ ముట్టడికి వెనుకాడబోమని స్పష్టం చేశారు. ప్రభుత్వ పాఠశాలల పరిస్థితి రోజురోజుకూ దిగజారుతోందని, సరైన ప్రణాళికల లోపంతో విద్యా వ్యవస్థ దెబ్బతింటోందని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యా రంగంపై తగినంత నిధులు ఖర్చు చేయడంలో విఫలమైందని ఆరోపించారు. దీనివల్ల పేద, మధ్యతరగతి విద్యార్థులు తీవ్రంగా నష్టపోతారని, ప్రైవేట్ విద్యాసంస్థలు అధిక ఫీజులతో ప్రజలను దోపిడీ చేస్తున్నాయని విమర్శించారు. ఉద్యోగ నియామకాల విషయంలో ప్రభుత్వం స్పష్టత లేకుండా వ్యవహరిస్తోందని, గతంలో వేలల్లో జరిగిన డీఎస్సీ నియామకాలు ప్రస్తుతం గణనీయంగా తగ్గిపోయాయని, తాత్కాలిక ఉద్యోగాలే పెరుగుతున్నాయన్నారు. ఆర్థిక వ్యవహారాల్లో పారదర్శకత లేదన్నారు, ఒక డీఏ కోసం రూ.1100 కోట్లు విడుదల చేశామని ప్రభుత్వం ప్రకటించినప్పటికీ ఉపాధ్యాయులకు పూర్తి స్థాయిలో అందలేదన్నారు. ప్రస్తుతం ఐదు డీఏలు బకాయిగా ఉన్నాయని 2023లో అమలు చేయాల్సిన పీఆర్సీ 32 నెలలు గడిచినా అమలు కాకపోవడం ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనమన్నారు. ఎన్నికల ముందు పీఆర్సీ ప్రకటించి, తిరిగి అధికారంలోకి వస్తే అమలు చేస్తామన్న ధోరణి ప్రజలను మోసం చేసే ప్రయత్నమని ఆరోపించారు. ప్రైవేట్ పాఠశాలల్లో ఉపాధ్యాయులు తక్కువ జీతాలతో పనిచేస్తున్న పరిస్థితిని చూపిస్తూ, ప్రభుత్వ ఉపాధ్యాయులపై అనవసర విమర్శలు మోపడం సరైంది కాదన్నారు. ఉపాధ్యాయుల ఉమ్మడి పోరాటాల ద్వారానే సమస్యలకు పరిష్కారం సాధ్యమని స్పష్టం చేశారు. పీఆర్సీ కమిటీ చైర్మన్‌ను వెంటనే నియమించాలని, ఆ నియామకంలో యూటీఎఫ్ కీలక పాత్ర పోషించాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ఈ దీక్షలో యు టి ఎఫ్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఎం డి. శౌఖత్ హుస్సేన్,జె.లెనిన్ బాబు,పలువురు ఉపాధ్యాయని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# నేతన్నలకు ఆర్థిక భరోసాగా మంత్రి కొల్లు రవీంద్ర

**కలక్టరేట్ (కృష్ణా) : పల్లె వెలుగు మే 7:**



రాష్ట్ర ప్రభుత్వం కల్పిస్తున్న ఉచిత విద్యుత్ పథకం నేతన్నల ఆర్థిక భరోసాకు ఎంతగానో దోహదపడుతుందని రాష్ట్ర గనులు భూగర్భవనరులు ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు. బుధవారం మంత్రి ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ళ నారాయణరావు, డీసీఎంఎస్ చైర్మన్ బండి రామకృష్ణ లతో కలిసి నగరంలోని 29వ డివిజన్ చింతగుంటపాలెంలో పర్యటించి ఐదుగురు చేనేత కార్మికులకు ఉచిత విద్యుత్ సౌకర్యం కల్పించే ధ్రువీకరణ పత్రాలను అందజేశారు. మంత్రి మగ్గం గుంతలో కూర్చుని మగ్గం నేశారు. ధ్రువీకరణ పత్రాలు అందుకున్న వారిలో పృద్వి వెంకటేశ్వరరావు, ఎర్ర రామలింగేశ్వరరావు, ఆకురాత సులోచన, భూసం లత, ఉమ్మటి మహేశ్వరరావు ఉన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి మాట్లాడుతూ చేనేత కార్మికులకు ఉచిత విద్యుత్ పథకాన్ని ఏప్రిల్ 1వ తేదీ నుండి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా ప్రారంభించడం జరిగిందన్నారు. చేనేత, మరమగ్గాల రంగాలను బలోపేతం చేయాలనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం ఈ పథకాన్ని అమలు చేస్తుందన్నారు. ఇందులో భాగంగా చేనేత మగ్గాలకు 200 యూనిట్ల వరకు, మర మగ్గాలకు 500 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్తు సౌకర్యం కల్పించిందన్నారు. సుమారు 93 వేల చేనేత కార్మిక కుటుంబాలు, 11,488 మరమగ్గాల యూనిట్లకు ఈ పథకం ద్వారా లబ్ధి చేకూరుతోందన్నారు. ఇందుకోసం ప్రభుత్వం 150 కోట్ల రూపాయల మేరకు ఖర్చు భరిస్తోందన్నారు. సగటున ఒక్కో చేనేత కుటుంబానికి నెలకు 780 రూపాయల మేరకు విద్యుత్ శాఖ బిల్లు కలిసి వస్తోందన్నారు. మచిలీపట్నం నియోజకవర్గంలో పట్టణ ప్రాంతంలోనీ చింతగుంటపాలెం, గొడుగుపేటలలో 122 చేనేత కుటుంబాలు ఉన్నాయని, చిన్నాపురంలో మరో 160 చేనేత కుటుంబాలు ఉన్నాయన్నారు. చేనేత కార్మికులకు 50 సంవత్సరాలకే పింఛను మంజూరు చేస్తున్నామన్నారు. తమ ప్రభుత్వం 2014-19లో 100 కోట్ల రూపాయల మేరకు రుణాలను మాఫీ చేసి చేనేత సంఘాల ఆర్థిక బలోపేతానికి కృషి చేసిందన్నారు. అంతేకాకుండా చేనేత వస్త్రాల నిల్వలు ఉండడంతో ప్రత్యేక తగ్గింపు ధరలతో ఆప్కో ద్వారా కొనుగోలు చేసి ఆదుకోవడం జరిగిందన్నారు.కేంద్ర ప్రభుత్వం రంగులు, వర్క్ షెడ్డు వంటి వాటికి ఆర్థిక సహాయం గతంలో అందించేదని, గత ప్రభుత్వ కాలంలో అవన్నీ కనుమరుగయ్యాయని, , వాటిని దశలవారీగా పునరుద్ధరించేందుకు తమ ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు.ఆర్ టి సి చైర్మన్ కొనకళ్ళ నారాయణరావు మాట్లాడుతూ చేనేత వృత్తినే నమ్ముకుని చాలామంది కొనసాగుతున్నారన్నారు. వారి శ్రమను గౌరవించి వారి కుటుంబాలను బలోపేతం చేసి వస్త్ర రంగాన్ని ప్రోత్సహించడానికి రాష్ట్ర ప్రభుత్వం ఉచిత విద్యుత్ పథకాన్ని అమలు చేస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో డీసీఎంఎస్ చైర్మన్ బండి రామకృష్ణ, మునిసిపల్ కమిషనర్ బాపిరాజు, చేనేత శాఖ అభివృద్ధి అధికారులు రామయ్య, లోకేష్, ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు విద్యాసాగర్, మునిసిపల్ మాజీ చైర్మన్ మోటమర్రి బాబా ప్రసాద్, స్థానిక నాయకులు వెంకటస్వామి, సత్యనారాయణ, నారాయణ ఖాజా తదితర అధికారులు అనధికారులు పాల్గొన్నారు.

# ఖరీఫ్ వేళ -నకిలీ విత్తనాల గోల

**కర్నూలు అగ్రికల్చర్ : పల్లె వెలుగు మే 7:**



జిల్లాలో రైతుల పరిస్థితి ముందు నుయ్యి వెనుక గొయ్యి అన్న చందంగా మారింది. ఒకవైపు పండించిన పంటకు గిట్టుబాటు ధర లేకపోవడం వల్ల రైతులు ఇబ్బంది పడుతుంటే మరోవైపు నకిలీ విత్తనాల సమస్య మరింత ఝటిలంగా మారింది. ఖరీఫ్ కు ముందు చాలా కంపెనిలు వచ్చి రైతులకు విత్తనాలు ఇచ్చి వెళు తుంటాయి. అయితే ఆ విత్తనాలు నాసిరకమైనవిగా ఉంటున్నాయని రైతులు ఆందోళన చెందుతున్నారు. ఎకరానికి సగంపైగా పంట ఉండటం లేదని నిత్యం అధికారుల ముందు తమ గోడు వెళ్ళబోసుకుంటున్నారు. విత్తనాల కంపెనిల సిబ్బందిని అడిగితె పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పంట సాగుకు ముందు నగరంలో ఆఫీస్ ఓపెన్ చేయడం వాళ్ళ బిజినెస్ అయిపోయాక మొఖం చాటేస్తున్నారు. 20 నుండి 30 కంపెనిలు రైతుల చుట్టూ తిరుగుతున్నారు. జిల్లా వ్యాప్తంగా అన్ని గ్రామాల్లో ఇదే పరిస్థితి కనిపిస్తుంది. జిల్లాలో ప్రధాన పంటలుగా పత్తి, వేరు శనగ, కంది, మొక్కజొన్న, వరి,ఉల్లి,మిర్చి 4లక్షల హెక్టార్లలో సాగుచేస్తున్నారు. జులై నెల మధ్య వరకు దాదాపు 2 లక్షల హెక్టర్ల పంట సాగులోకి రాగా, ఆగస్టు చివరికల్లా 4లక్షల హెక్టర్ల పంట సాగుకు సిద్ధం అవుతుంది. 2024 నుండి 2025 మధ్యలో దాదాపు 1లక్ష ఎకరాల పంట నకిలీ విత్తనాల పాలైంది. నష్టపోయిన రైతులను పట్టించుకోని అధికారులు, పాలకులు : ప్రతీ సంవత్సరం నకిలీవిత్తనాల ఎఫెక్ట్ తో ఇబ్బంది పడుతున్న రైతులను ఇటు అధికారులు,అటు ప్రభుత్వాలు పట్టించుకోవడం మానేశారు. కంపెనీల ప్రతినిధులకు రైతులు ఎన్ని సార్లు తమ గోడు వెళ్ళబోసుకున్నా ఫలితం లేకుండా పోతుంది. దీంతో రైతులు గత్యంతరం లేక ధర్నాలు, నిరసనలు చేసి కాలం వెళ్లదీస్తున్నారు. ప్రస్తుతం రైతులు సేద్యానికి పొలాలను సిద్ధం చేస్తున్నారు. ఈ సమయంలో నకిలీ గ్యాంగ్ గ్రామాలకు చేరి నకిలీ విత్తనాలను అమ్ముతున్నారు. విత్తనాల మాఫియా : నకిలీ విత్తనాల మాఫియా జిల్లాలో పెరిగిపోతుంది. గతంలో కేవలం జిల్లా కేంద్రంలో మాత్రమే ఉన్న ఈ మాఫియా ప్రస్తుతం ఆదోని, ఎమ్మిగనూరు, నంద్యాల, ఆత్మకూరు వంటి ప్రాంతాలకు పాకిపోయింది. ఉమ్మడి జిల్లా నుండి ప్రతీ సంవత్సరం దాదాపు రూ.5నుండి రూ. 10 కోట్ల మేర వ్యాపారం చేసుకుంటున్నారు. విత్తనాల యజమానులు స్థానిక రాజకీయ నాయకులతో కుమ్మక్కు అవుతున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. నాయకుల కనుసన్నల్లో ఈ వ్యవహారం జరుగుతుండడంతో అధికారులు మంకెందుకులే అన్నట్టు వెళ్లిపోతున్నారని చర్చ జరుగుతుంది. 2023 నుండి ఇదే తీరు : నకిలీ విత్తనాల వల్ల ప్రతీ సంవత్సరం అధిక సంఖ్యలో పంట నష్టపోతుంది. 2023 లో దాదాపు 20 లక్షల హెక్టర్ల పంట నష్టపోగా, 2024 లో పంట నష్టం అంచన 25 లక్షల హెక్టర్లకు చేరింది. 2025లో దీని అంచనా దాదాపు 30 లక్షలకు చేరింది. కేవలం 10 లక్షల హెక్టర్ల పంట మాత్రమే ఈ నకిలీ విత్తనాల నుండి బయటపడిందని అంచనా. ఎకరానికి సగం పంట నష్టపోతున్నాం : మునిస్వామి రైతు నకిలీ విత్తనాల సమస్య జిల్లావ్యాప్తంగా అధికంగా ఉంది. ప్రతి సంవత్సరం నకిలీ విత్తనాల వల్ల ఎకరంలో సగం పంట నష్టపోతుంది. వంట చేతికి వచ్చే సమయానికి పెట్టుబడి డబ్బులు కూడా చేతికి రావడం లేదు. వ్యవసాయం చేయాలంటే రైతులకు కష్టాలు తప్పడం లేదు.

# ట్రాఫిక్ నిబంధనలే రక్షణ కవచం: నిబంధనలు అతిక్రమిస్తే ప్రాణాలకే ముప్పు



డ్రైవింగ్ స్కూల్ నిర్వాహకులు, డ్రైవర్లతో ట్రాఫిక్ పోలీసుల ప్రత్యేక సమావేశం



**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో**

రహదారి నిబంధనలను తూచా తప్పకుండా పాటించినప్పుడే రోడ్డు ప్రమాదాలను నివారించగలమని కర్నూలు ట్రాఫిక్ సీఐ మన్సురుద్దీన్ అన్నారు. జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఆదేశాల మేరకు, గురువారం స్థానిక ట్రాఫిక్ పోలీస్ స్టేషన్‌లో డ్రైవింగ్ స్కూల్ యజమానులు, పాఠశాల మరియు కళాశాల వాహనాల డ్రైవర్లతో ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ మన్సురుద్దీన్ మాట్లాడుతూ కీలక అంశాలను వెల్లడించారు: నిబంధనలే ప్రాణాధారం: వాహనం నడిపే ప్రతి ఒక్కరూ రహదారి భద్రతా నియమాలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని, ముఖ్యంగా విద్యార్థులను తీసుకెళ్లే డ్రైవర్లు మరింత బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. దృశ్యరూపంలో అవగాహన: ప్రమాదాలు ఎలా జరుగుతాయి? వాటిని ఎలా నివారించవచ్చు? అనే అంశాలపై ప్రత్యేక వీడియోలను ప్రదర్శించారు. హెల్మెట్ ధరించకపోవడం, సీట్ బెల్ట్ లేకపోవడం వల్ల జరిగే ప్రాణనష్టాన్ని కళ్లకు కట్టినట్లు వివరించారు. అతివేగం.. అకాల మరణం: అతివేగం, అజాగ్రత్త డ్రైవింగ్ వల్ల కలిగే అనర్థాలను వివరిస్తూ.. మద్యం సేవించి వాహనాలు నడపడం నేరమే కాకుండా మృత్యువును ఆహ్వానించడమేనని హెచ్చరించారు. డ్రైవింగ్ స్కూళ్ల బాధ్యత: కొత్తగా డ్రైవింగ్ నేర్చుకునే వారికి కేవలం వాహనం నడపడమే కాకుండా, ట్రాఫిక్ సిగ్నల్స్ మరియు రోడ్డు క్రమశిక్షణపై ప్రాథమిక అవగాహన కల్పించాలని నిర్వాహకులకు సూచించారు. ఈ సమావేశంలో డ్రైవింగ్ స్కూల్ యజమానులు, పలు విద్యాసంస్థల డ్రైవర్లు మరియు ట్రాఫిక్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు. 'సేఫ్ డ్రైవింగ్ – సేఫ్ కర్నూలు' నినాదంతో ప్రతి ఒక్కరూ బాధ్యతగా మెలగాలని పోలీసులు పిలుపునిచ్చారు.

# చలివేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే కోట్ల జయసూర్య ప్రకాష్ రెడ్డి





**పల్లె వెలుగు -డోన్**

ఎండల తీవ్రత దృష్ట్యా ప్రజల దాహార్తిని తీర్చేందుకు పురపాలక సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని డోన్ శాసనసభ్యులు కోట్ల జయసూర్య ప్రకాష్ రెడ్డి గురువారం ప్రారంభించారు. పట్టణంలోని శేగు టాకీస్ సమీపంలో, రైల్వే స్టేషన్ వెళ్లే ప్రధాన మార్గంలోని అమ్మ హోటల్ వద్ద ఈ చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు. రిబ్బన్ కత్తిరించి కార్యక్రమాన్ని ప్రారంభించిన అనంతరం ఎమ్మెల్యే స్వయంగా బాటసారులకు మంచి నీరు అందజేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎండలు మండిపోతున్న ఈ తరుణంలో ప్రజలకు తాగునీటి సౌకర్యం కల్పించడం అత్యంత ప్రాధాన్యత కలిగిన అంశమని ఆయన పేర్కొన్నారు. వేసవి తీవ్రత దృష్ట్యా పట్టణంలోని ప్రధాన కూడళ్లలో చలివేంద్రాలు ఏర్పాటు చేయడం వల్ల బాటసారులకు, సామాన్యులకు ఎంతో ఊరట లభిస్తుందని తెలిపారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా మరిన్ని చోట్ల ఇలాంటి సౌకర్యాలు కల్పించాలని, చలివేంద్రాల్లో నిరంతరం స్వచ్ఛమైన నీరు అందుబాటులో ఉండేలా చూడాలని పురపాలక అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో డోన్ మున్సిపల్ చైర్మన్ ప్రసాద్ గౌడ్, వలసల రామకృష్ణ, రాఘవేంద్ర గౌడ్, శ్రీనివాసులు, అధికారులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# ప్రతి కార్యకర్తకు అండగా ఉంటాం

**ఫోటో రైట్ అప్01: కార్యకర్త కుటుంబానికి నగదు అందజేస్తున్న పాలకుర్తి.తిక్కా రెడ్డి**



**కోసిగి, మే -07 (పల్లెవెలుగు) :**

ప్రతి కార్యకర్తకు అండగా ఉంటామని టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహణ కార్యదర్శి పాలకుర్తి.తిక్కా రెడ్డి అన్నారు. గురువారం గ్రామంలోని మైనారిటీ కాలనీలో నివాసముంటున్న ఐ.టీడీపీ మండల కార్యదర్శి ఆరిగిద్ద.హుస్సేన్ కుటుంబాన్ని పరామర్శించడానికి వచ్చారు. హుస్సేన్ భార్యకు ఊపిరితిత్తుల సమస్య ఉండటంతో పరామర్శించి వైద్య ఖర్చులకోసం సొంత నిధులతో 50 వేల రూపాయలు ఆర్థిక సహాయం చేశారు. స్థానిక బీరప్ప దేవాలయంలో కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో టిడిపి కార్యకర్తకు ఏ సమస్య వచ్చినా అండగా ఉంటామన్నారు. మెరుగైన వైద్యం కోసం రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు చంద్రబాబు నాయుడు మరియు లోకేష్ దృష్టికి తీసుకెళ్లి పార్టీ తరఫున మంచి చికిత్స అందించేందుకు కృషి చేస్తామన్నారు. గతంలో హుస్సేన్ భార్యను చికిత్స నిమిత్తం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో చూపించడానికి వెళితే సరైన వైద్యం చేయలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. అదేవిధంగా తహశీల్దార్ కార్యాలయంలో టిడిపి కార్యకర్తలకు పనులు చేయడం లేదని కేవలం వైసీపీ కార్యకర్తలకే పనులు చేస్తున్నారని , అదేవిధంగా టిడిపిలో కొనసాగుతున్న తమ్ముళ్లకు స్థానిక ప్రభుత్వ కార్యాలయంలో అయితే నేమి, పార్టీలో అయితే నేమి కలుపుకుపోవడం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయంపై అధిష్టానం దృష్టికి తీసుకెళ్లి ప్రతి టిడిపి కార్యకర్తకు న్యాయం జరిగేలా పనులు జరిగేలా చూస్తామన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కొండగేని. వీరారెడ్డి , చిన్నతాయన్న , వీరారెడ్డి , ఉమర్ సాబ్ , మహాదేవ , పెండ్యాల భరద్వాజ్ శెట్టి , రవితేజ శెట్టి , పంపన్న , శ్రీనివాసులు , హుస్సేన్ , డీలర్. నరసన్న ఆయా గ్రామాల టిడిపి నాయకులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల్లోనే ఉజ్వల భవిష్యత్తు: డీఈఓ ఎల్. సుధాకర్





**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో**

ప్రతి బిడ్డకు నాణ్యమైన విద్యను అందించడమే ప్రభుత్వ లక్ష్యమని, తల్లిదండ్రులందరూ తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించాలని జిల్లా విద్యాశాఖాధికారి ఎల్. సుధాకర్ పిలుపునిచ్చారు. గురువారం కల్లూరు మండలంలో ఎంఈఓలు శ్రీనివాసులు, వనజకుమారి అధ్యక్షతన నిర్వహించిన 'బడిబాట' కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. షరీన్ నగర్ సర్కిల్‌లో భారీ మానవహారం ఈ సందర్భంగా షరీన్ నగర్ వైఎస్ఆర్ సర్కిల్ వద్ద విద్యాశాఖ అధికారులు, ఉపాధ్యాయులు భారీ మానవహారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా డీఈఓ మాట్లాడుతూ, ప్రభుత్వ బడులలో అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులు, మెరుగైన వసతులు ఉన్నాయని గుర్తుచేశారు. ప్రజల్లో చైతన్యం కల్పించేందుకు నిర్వహించిన ఈ కార్యక్రమంలో విద్యా ప్రాముఖ్యతను వివరిస్తూ నినాదాలు చేశారు. ప్రభుత్వ పాఠశాలలో చేరిన అంగన్‌వాడీ విద్యార్థులు అడ్మిషన్ల ప్రక్రియలో భాగంగా స్థానిక అంగన్‌వాడీ కేంద్రం నుండి ఆరుగురు విద్యార్థులను డీఈఓ స్వయంగా షరీన్ నగర్ ఎంపీపీఎస్ పాఠశాలలో చేర్పించారు. విద్యార్థులకు సాదరంగా స్వాగతం పలికి, వారికి విద్యా కానుకలను అందజేశారు. పాల్గొన్న ముఖ్యులు ఈ కార్యక్రమంలో కింది అధికారులు మరియు ప్రతినిధులు పాల్గొన్నారు: డిప్యూటీ ఈఓ: శ్రీధర్ బాబు ఏఎంఓ రఫీ ఎంఈఓలు: ఎం. శ్రీనివాసులు జి. వనజకుమారి ఇతర సిబ్బంది: అంగన్‌వాడీ సూపర్‌వైజర్లు, వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఎస్ఎంసీ చైర్మన్లు, సీఆర్పీలు, ఎంఐఎస్ కోఆర్డినేటర్, అకౌంటెంట్ మరియు విద్యా కమిటీ సభ్యులు. ప్రచురణార్థం: ఎం. శ్రీనివాసులు & జి. వనజకుమారి ఎం.ఈ.ఓ – 1 & 2, కల్లూరు మండలం.

# మైక్రోసాఫ్ట్‌లో స్వచ్ఛంద విరమణ ఆఫర్

**శాన్‌ఫ్రాన్సిస్కో:**




దిగ్గజ సాఫ్ట్‌వేర్ కంపెనీ మైక్రోసాఫ్ట్ 50 ఏళ్ల తన ప్రస్థానంలో తొలిసారిగా ఉద్యోగుల కోసం స్వచ్ఛంద నిష్క్రమణ పథకం (విఆర్ఎస్) ప్రోగ్రామ్‌ను ప్రకటించింది. గతంలో ఖర్చుల తగ్గింపు కోసం ఉద్వాసనలు చేపట్టిన కంపెనీ.. ఈసారి సుదీర్ఘకాలం సేవలు అందించిన సీనియర్ ఉద్యోగుల కోసం రూల్ ఆఫ్ 7 అనే నిబంధనను తీసుకొచ్చింది. దీని ప్రకారం, ఉద్యోగి వయస్సు, కంపెనీలో వారి సర్వీస్ కలిపి 70 ఏళ్లు దాటితే ఈ పథకానికి అర్హులు. అమెరికాలోని మైక్రోసాఫ్ట్ వర్క్‌ఫోర్స్‌లో సుమారు 8,750 మంది ఉద్యోగులు ఈ ఆఫర్‌ను వినియోగించుకుంటారని కంపెనీ అంచనా వేస్తోంది. విరమణ పొందిన మొదటి ఏడాది పూర్తి ఆరోగ్య బీమా ఖర్చులను కంపెనీయే భరించడంతో పాటు, సీనియారిటీని బట్టి గరిష్టంగా 39 వారాల మూల వేతనాన్ని నగదు రూపంలో అందిస్తోంది. దీనికి అదనంగా భారీగా స్టాక్ ప్రయోజనాలను కూడా కల్పించింది. అమెరికాలోని మైక్రోసాఫ్ట్ వర్క్‌ఫోర్స్‌లో సుమారు 8,750 మంది ఉద్యోగులు ఈ ఆఫర్‌ను వినియోగించుకుంటారని కంపెనీ అంచనా వేస్తోంది. విరమణ పొందిన మొదటి ఏడాది పూర్తి ఆరోగ్య బీమా ఖర్చులను కంపెనీయే భరించడంతో పాటు, సీనియారిటీని బట్టి గరిష్టంగా 39 వారాల మూల వేతనాన్ని నగదు రూపంలో ఈ కార్యక్రమం కోసం కంపెనీ దాదాపు 900 మిలియన్ డాలర్లు కేటాయించింది. ఇది మైక్రోసాఫ్ట్ కేవలం ఒక్క రోజు ఆదాయంతో సమానం కావడం గమనార్హం. ఈ అవకాశంపై నిర్ణయం తీసుకోవడానికి ఉద్యోగులకు 30 రోజుల గడువు ఇచ్చింది.

## డిజిటల్ ఫార్మాట్లో ఓటర్ లిస్టులు

ఎన్నికల అధికారులను కోరిన వైసిపి



అమరావతి బ్యూరో :

రాష్ట్రంలో ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ ప్రక్రియ కోసం ఉపయోగించబోయే ఓటర్ల జాబితాను డిజిటల్ ఫార్మాట్‌లో అందించాలని వైసిపి ఎమ్మెల్సీ లేళ్ల అప్పిరెడ్డి రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారిని కోరారు. ఈ మేరకు గురువారం లేఖ రాశారు. ఓటర్ల అక్రమ తొలగింపులు, డూప్లికేట్ ఎంట్రీలు, ఓటర్ల మార్పిడి వంటి అంశాలపై తీవ్ర ఆందోళనలు వ్యక్తమవుతున్నాయని పేర్కొన్నారు. ఓటర్ల చేర్పులు, తొలగింపులు, సవరణలు, వలసల ప్రక్రియలో అనుసరిస్తున్న విధానాలు, భద్రతా చర్యలను వెల్లడించాలని కోరారు. సరైన ప్రక్రియ లేకుండా ఏ ఒక్క నిజమైన ఓటరునూ ఓటు హక్కు నుండి దూరం కారాదన్నారు. అలాగే ఎస్ఐఆర్‌పై అన్ని గుర్తింపు పొందిన రాజకీయ పార్టీలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు. ఎస్ఐఆర్ ప్రక్రియలో అనుసరించే విధానాలు, టైమ్‌లైన్లు, భద్రతా చర్యలు, ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ, రాజకీయ పార్టీల బాధ్యతలపై పూర్తి వివరాలు తెలియజేయాలని కోరారు. అలాగే సెంబ్లీ నియోజకవర్గాల వారీగా బూత్ లెవల్ ఆఫీసర్ల జాబితాను గుర్తింపు పొందిన రాజకీయ పార్టీలకు అందించాలని కోరారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ తరఫున బూత్ లెవల్ ఏజెంట్ల నియామకానికి సంబంధించిన దరఖాస్తులను స్వీకరించేలా అన్ని ఈఆర్వోలకు ఆదేశాలు జారీ చేయాలని కోరారు.

## రానున్న రెండు రోజులు పిడుగులతో కూడిన వర్షాలు

విపత్తుల నిర్వహణ సంస్థ



అమరావతి బ్యూరో :

రాష్ట్రంలోని దిగువ ట్రోపో ఆవరణములో ఆగ్నేయ, నైరుతి గాలులు వీస్తున్నాయని, దీని ప్రభావంతో మరో రెండు రోజులపాటు పలు జిల్లాల్లో పిడుగులతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉందని రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ వెల్లడించింది. ఈ నెల 8వ తేదీ శుక్రవారం అల్లూరి సీతారామరాజు, పోలవరం, విశాఖపట్నం, అనకాపల్లి, కాకినాడ, బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ, తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి, ఏలూరు, కృష్ణా, ఎన్టీఆర్, శ్రీసత్యసాయి, వైఎస్సార్ కడప, చిత్తూరు, తిరుపతి జిల్లాల్లో అక్కడక్కడ పిడుగులతో కూడిన తేలికపాటి వర్షాలు కురిసే అవకాశం ఉందని ఆ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ ప్రఖర్ జైన్ గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ నెల 9వ తేదీ శనివారం అల్లూరి సీతారామరాజు, పోలవరం, విశాఖపట్నం, అనకాపల్లి, కాకినాడ, బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ, తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి, ఏలూరు, కృష్ణా, ఎన్టీఆర్, గుంటూరు, బాపట్ల, నెల్లూరు, కర్నూలు, నంద్యాల, శ్రీసత్యసాయి, చిత్తూరు, తిరుపతి జిల్లాల్లో అక్కడక్కడ పిడుగులతో కూడిన తేలికపాటి వర్షాలు కురిసే అవకాశం ఉందని వెల్లడించారు. రైతులు వ్యవసాయ పనుల్లో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఉరుములతో కూడిన వర్షం పడేటప్పుడు పొలాల్లో పని చేసే రైతులు, కూలీలు, పశు కాపరులు చెట్ల కింద నిలబడరాదని హెచ్చరించారు. మరోవైపు అల్లూరి సీతారామరాజు జిల్లాలోని జికే వీధి మండలంలో తీవ్ర వడగాడ్పులు వీచే అవకాశం ఉందని, అలాగే అల్లూరి సీతారామరాజు జిల్లాలోని ముంచింగిపుట్టు, పెదబయలు, తూర్పుగోదావరి జిల్లాలోని గోకవరం, పోలవరం జిల్లా చింతూరు, కూనవరం, పని చేసే రైతులు, కూలీలు, పశు కాపరులు చెట్ల కింద నిలబడరాదని హెచ్చరించారు. మరోవైపు అల్లూరి సీతారామరాజు జిల్లాలోని జికే వీధి మండలంలో తీవ్ర వడగాడ్పులు వీచే అవకాశం ఉందని, అలాగే అల్లూరి సీతారామరాజు జిల్లాలోని ముంచింగిపుట్టు, వర రామచంద్రాపురం, గుర్తేడు మండలాల్లో వడగాడ్పులు వీచే అవకాశం ఉందన్నారు. కొన్ని జిల్లాల్లో అక్కడక్కడ ఎండ ప్రభావం చూపే అవకాశం ఉందని వెల్లడించారు.

## డ్వాక్రా మహిళలకు వార్షిక రుణాలపై అవగాహన



కర్నూలు జిల్లా డీఆర్డీఏ వెలుగు ప్రాజెక్ట్ డైరెక్టర్ రమణారెడ్డి



నందవరం పల్లె వెలుగు మే 07

డ్వాక్రా పొదుపు మహిళలకు ఏసీఎల్పీ 2026-27 ఆర్థిక రుణాలపై పీడీ రమణరెడ్డి, అవగాహన కల్పించారు. కర్నూలు జిల్లా నందవరం మండలము ముగతి గ్రామములో కర్నూలు జిల్లా ప్రాజెక్ట్ డైరెక్టర్గా రమణారెడ్డి ఆధ్వర్యంలో 2026-27 వార్షిక రుణాలు మరియు జీవనోపాదుల ప్రణాళిక కార్యక్రమము నిర్వహించడం జరిగినది. కర్నూలు జిల్లా డిఆర్డిఏ పిడి రమణారెడ్డి మాట్లాడుతూ, మహిళలకు రుణాల వినియోగం, పొదుపు విధానాలు, ఆర్థిక స్వావలంబనపై వివరించారు. మహిళలకు ఏసీఎల్పీ రుణాల వివరాలు, రుణాల మంజూరు విధానం, తిరిగి చెల్లింపు పద్ధతులపై వివరణ ఇచ్చారు.మహిళలు స్వయం సహాయక సంఘాల ద్వారా ఆర్థికంగా ఎదగాలని సూచించారు. ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. పొదుపులో ఉన్నటువంటి మహిళలకు ఈ సంవత్సర కాలములో సభ్యుల జీవనోపాదుల మరియు ఇతర ఇంటి అవసరాల కొరకు తీసుకొనే రుణాల గూర్చ ఈ ప్రణాళిక తయారు చేయడం జరుగుతున్నది. అలాగే గ్రామములో నూతన జీవనోపాదుల కల్పన కొరకు సభ్యులకు అవగాహన కల్పించడం జరిగినది. అలాగే గ్రామములో ఉన్న పారిశ్రామిక వేత్తలతో పాటు కొత్తగా దాదాపు 45 మందిని పారిశ్రామిక వేత్తలుగా తీర్చి దిద్దుటకు ప్రణాళిక లో పొందుపరచడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రాజెక్ట్ డైరెక్టర్, డీఆర్డీఏ వెలుగుగ్రా రమణా రెడ్డి, డిపియం సిబిఓ ఫైనాన్స్ రహిమాన్, ఏపీఎం ఉన్నతి కరుణాకర్,నందవరం ఏపీఎం రాఘవేంద్ర, ఎల్ సి జనార్ధన్,సీసీలు చిన్నమ్మ మల్లేష్,వసుంధర, భీమేష్, శ్రీనిధి మేనేజర్ మాలతి, వివో ఏలు, దస్తగిరి,మంగమ్మ, మార్తమ్మ వెంకటరామిరెడ్డి, వివో ఓబీలు సీఆర్పీలు, పొదుపు మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## నిధులు లేక కునారిల్లుతున్న గ్రామ పంచాయతీలు

పల్లె వెలుగు మే 07

కేంద్ర ప్రభుత్వం గతవారం దేశంలోని గ్రామ పంచాయతీల పని తీరు, అభివృద్ధి కార్యక్రమాలపై "పంచాయితీల అభివృద్ధి ఇండెక్స్" నివేదిక విడుదల చేసింది. పేదరిక నిర్మూలన, మెరుగైన జీవనోపాధి కల్పన, ఆరోగ్య సేవల లభ్యత, మంచి నీటి సదుపాయం, పారిశుధ్యం, మౌలిక సదుపాయాల అందుబాటు, సామాజిక న్యాయం, సుపరిపాలన తదితర ప్రమాణాల ఆధారంగా గ్రామ పంచాయతీలకు గ్రేడ్లు కేటాయించారు. దేశంలోని మొత్తం 2.59 లక్షలకు పైగా పంచాయతీల స్థితిగతులను విశ్లేషించారు. వాటిలో ఏ ఒక్కటీ "ఏ ప్లస్" గ్రేడ్ సాధించలేకపోవడం మన దేశ పల్లెల దుస్థితికి అద్దం పడుతున్నది. 78 ఏళ్ల స్వతంత్రం అనంతరం కూడా నూటికి 65 శాతం మంది ప్రజలు జీవిస్తున్న గ్రామీణ భారతం దయనీయ స్థితిలో కొనసాగడం ఎంతో ఆందోళనకు గురిచేస్తున్నది. "ఏ" గేడ్ వచ్చిన వాటిని చూస్తే దేశ వ్యాప్తంగా కేవలం 3,635 పంచాయతీలు మాత్రమే ఉన్నాయి. అంటే మొత్తం పంచాయతీలలో కేవలం 1.36 శాతం మాత్రమే! ఈ ప్రమాణాల్లో 60 శాతం బెంచ్ మార్క్ దాటినవి చూస్తే కేవలం 48 శాతం పంచాయతీలు మాత్రమే ఉన్నాయి. దేశంలో 1.23 లక్షల (సగానికి పైగా) గ్రామ స్థానిక సంస్థలు కనీస స్థాయిలో కూడా ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పించలేక విలవిలలాడిపోతున్నాయి. ఈ లెక్కలు కూడా ప్రభుత్వ పరిశోధనా సంస్థలు స్వతంత్రంగా క్షేత్ర స్థాయిలో సర్వే చేసి విడుదల చేసినవి కాదు. కేవలం రాష్ట్ర ప్రభుత్వాలు కేంద్ర ప్రభుత్వ పోర్టల్‌లో అప్‌లోడ్ చేసిన వివరాలివి. వీటిల్లో ఎంత వాస్తవికత ఉంటుందో అర్థం చేసుకోవచ్చు. ఇక మన రాష్ట్రంలో పరిస్థితి చూస్తే అత్యంత ఘోరంగా ఉంది. ఎ.పి లో మొత్తం 13,351 గ్రామ పంచాయతీలు న్నాయి. వీటిలో ఏ ఒక్కటి కూడా "ఏ ప్లస్" గ్రేడ్ సాధించలేక పోయింది. కేవలం 591 (4.42 శాతం) పంచాయతీలు మాత్రమే "ఏ" గ్రేడ్‌కు ఎంపికయ్యాయి. మిగిలినవన్నీ బి, సి గ్రేడ్‌లలో ఉన్నాయి. ఇవి కనీస స్థాయిలో కూడా పౌరులకు సదుపాయాలు కల్పించ లేకపోతున్నాయి. ఈ దుస్థితికి కారణం ఏమిటి? త్వరలో భారత దేశం ప్రపంచంలో మూడో అతి పెద్ద ఆర్థిక వ్యవస్థగా మారబోతుందని కేంద్ర బిజెపి ప్రభుత్వం ఊదరగొడుతున్నది. ఆంధ్ర ప్రదేశ్ కూడా రాబోయే 20 ఏళ్లలో దేశంలో అత్యంత సంపన్నమైన రాష్ట్రంగా మారి 2.4 బిలియన్ డాలర్ల (రూ. 200 లక్షల కోట్లు) ఆర్థిక వ్యవస్థకు చేరుకుంటుందని, స్వర్ణాంధ్ర సాధిస్తామని తెలుగుదేశం కూటమి ప్రభుత్వం గొప్పలు చెబుతున్నది. కానీ సాధిస్తున్న ఈ అభివృద్ధి, సృష్టిస్తున్న సంపదలో కనీస స్థాయిలో కూడా 65 శాతం పైబడి ఉన్న పల్లె ప్రజల అభివృద్ధికి చేరటం లేదనడానికి నేటి పల్లెల దుస్థితే నిలువెత్తు సాక్ష్యం. తాగడానికి సురక్షిత మంచినీరు, పారిశుధ్యం, మురుగు నీరు పారుదల, కాలువలు, రోడ్లు, వీధి లైట్లు వంటి ఐదారు సదుపాయాలు కూడా కనీస స్థాయిలో కల్పించలేక పంచాయతీలు వెలవెలపోతున్నాయి. బ్లీచింగ్ పౌడర్ చల్లడానికి డబ్బులు లేని ఆందోళనకర పరిస్థితిలో ఉన్న పంచాయతీలు కోకొల్లలు. దళిత, గిరిజన జనాభా




ఉండే పంచాయతీలు, కాలనీల పరిస్థితి అత్యంత దారుణంగా ఉండటంతో పాటు అన్ని రకాల సామాజిక వివక్షతకు గురవుతున్నాయి. కేంద్రం విడుదల చేసిన గణాంకాలే దీనిని ధృవీకరిస్తున్నాయి. ఇక ప్రాథమిక ఆరోగ్య సదుపాయాలు కూడా పది శాతం పంచాయతీల్లో లేని పరిస్థితి. స్థానిక సంస్థలు అనేవి రాజ్యాంగ బద్దంగా ఏర్పడిన పరిపాలనా వ్యవస్థలు. ఇవి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల అంగాలు కాదు. కేంద్ర ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వం వలె స్థానిక ప్రభుత్వాలు ఇవి. వీటికి కూడా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల వలె కొన్ని అధికారాలు, విధులు, నిధులు, స్వయం పరిపాలనకు రాజ్యాంగ బద్ధత కల్పించబడ్డాయి. కేంద్ర, రాష్ట్రాల దయాదాక్షిణ్యంపై ఆధారపడేవి కాదు. స్థానిక సంస్థలకు కూడా తమ పరిధిలో పరిమిత పన్నుల వసూళ్లు కేంద్ర, రాష్ట్ర పన్నుల ఆదాయాల్లో నిధుల వాటా కల్పించబడ్డాయి. కానీ ఇవేవీ అమలు చేయబడటంలేదు. రాజ్యాంగంలోని షెడ్యూల్ 11లో 29 అధికారాలు, విధులు మూడు దశాబ్దాల క్రితమే గ్రామ పంచాయతీలకు కల్పించబడ్డాయి. కాని, నేటికి కేవలం 10 మాత్రమే బదిలీ చేశారంటే వీటి పట్ల పాలకులు ఎంత నిర్లక్ష్యంగా ఉన్నారో అర్థం చేసుకోవచ్చు. తెలుగుదేశం కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఈ రెండేళ్లలో గ్రామ పంచాయతీలకు రాష్ట్ర బడ్జెట్ నుండి ఒక్క రూపాయి కూడా నిధులు బదిలీ చేయలేదు. పైగా గ్రామ పంచాయతీలకు కేంద్ర ఆర్థిక సంఘం నుండి బదిలీ అయ్యే నిధులను కూడా ఇవ్వకుండా తీవ్ర ఇబ్బందులు పెడుతున్నది. గత ఆరు నెలల నుండి కేంద్ర ఆర్థిక సంఘం నిధులు బదిలీ చేయకుండా రాష్ట్ర అవసరాలకు వినియోగించుకుంటున్నది. అంతేగాక గ్రామ పంచాయతీల సొంత పన్నుల ఆదాయాలను రాష్ట్ర ప్రభుత్వాధీనంలో ఉండే సి.ఎఫ్.ఎం.ఎస్ కు తరలించుకుపోతూ వాడుకుంటున్నది. భూములు, భవనాలు, అమ్మకాల కొనుగోళ్లపై వసూలు చేసే స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ చార్జీలపై విధించే సర్ చార్జీని కూడా గత రెండేళ్ల నుండి ఇవ్వకుండా దౌర్జన్యంగా రాష్ట్ర ఖర్చులకు దారిమళ్లిస్తున్నది. 2025-26 ఆర్థిక సంవత్సరంలో స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ కింద సుమారు రూ.11,500 కోట్ల ఆదాయం రాష్ట్ర ప్రభుత్వానికి వచ్చింది. ఇందులో సర్ చార్జీ (రిజిస్ట్రేషన్ విలువలో 1.5 శాతం చొప్పున) గ్రామ పంచాయతీలకు కనీసం రూ.2300 కోట్లు బదిలీ చేయాలి. ప్రతి మూడు నెలలకు ఒకసారి వీటిని ఇవ్వాలి. కానీ ఇవ్వడం లేదు. వృత్తి పన్ను కూడా గత కొన్నేళ్ల నుండి ఇవ్వడం లేదు. సినరేజి చార్జీలు, మినరల్స్, మైనింగ్‌లపై రాయల్టీ ద్వారా వచ్చే ఆదాయంలో కూడా చట్టబద్ధంగా గ్రామ సంస్థలకు వాటా ఇవ్వాలి. అవి కూడా గత 15 ఏళ్ల నుండి ఇవ్వడం లేదు. ఇటీవల వ్యవసాయ భూములను వ్యవసాయేతర కార్యకలాపాలకు మార్చుబడినప్పుడు చెల్లించే నాలా రుసుముల్లో కూడా వాటా ఇస్తామని చెప్పి ఇవ్వడంలేదు. చివరికి గ్రామాల ఆస్తి పన్నును కూడా గుంజుకెళ్తున్నది. ఆస్తి పన్నులో ఉండే జనరల్ ఫండ్‌ను అక్రమంగా ఫ్రీజ్ చేసింది. ప్రభుత్వం తన సొంత అవసరాలకు వాడుకుంటున్నది. రోజువారీ ఖర్చులు కూడా ప్రభుత్వాన్ని ప్రాధేయపడాల్సిన స్థితికి పంచాయతీలను దిగజార్చారు. ఈ ఏడాది పంచాయతీల ఆస్తి పన్ను వసూళ్లపై రాష్ట్ర ప్రభుత్వం హడావుడి చేస్తున్నది. 2025-26లో పంచాయతీల ద్వారా రూ.1013 కోట్ల ఆస్తి పన్ను వసూలు చేశామని గొప్పలు చెప్పుకుంటున్నది. దీని పరిమాణం చూస్తే రాష్ట్రంలో ఒక్కో పంచాయతీకి సగటున రూ.7.5 లక్షలు. ఈ సొమ్ముతో పంచాయతీలు ఏ అభివృద్ధి పనులు చేపట్టగలవు? ఇప్పుడు ఆస్తి పన్ను ద్వారా పంచాయతీలకు చాలా తక్కువ ఆదాయం వస్తున్నదని మరో దుష్ప్రచారానికి కూటమి ప్రభుత్వం ఒడిగడుతున్నది. దీనిని కనీసం రాష్ట్ర స్థూల ఉత్పత్తి విలువలో ఒక్క శాతానికైనా పెంచాలని, భవిష్యత్‌లో రాష్ట్ర ప్రభుత్వంపై నిధుల కోసం స్థానిక సంస్థలు ఆధార పడకూడదని అంటున్నది. ఒకవైపు స్థానిక సంస్థల పన్నుల ఆదాయాలను అక్రమంగా దారి మళ్లించి వినియోగించుకుంటూ నిస్సిగ్గుగా స్థానిక సంస్థలపై అభాండాలు వేస్తున్నది. ప్రజల నుంచి అదనంగా వసూలు చేయాలని హితబోధ చేస్తోంది. ఇక రాష్ట్ర ప్రభుత్వం రాజ్యాంగబద్ధంగా తన పరిధిలో క్రమం తప్పకుండా ప్రతి ఐదేళ్లకు ఒకసారి రాష్ట్ర ఆర్థిక సంఘాన్ని నియమించాలి. అది చేసే సిఫార్సులకు అనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వం తన సొంత పన్నుల ఆదాయం నుండి నిధులు బదిలీ చేయాలి. అభివృద్ధి నిధులు, గ్రాంట్లను ఇవ్వాలి. గ్రామ పంచాయతీలకు ఇదో ముఖ్యమైన ఆదాయ వనరు. ఇది రాజ్యాంగం కల్పించిన ఆర్థిక వనరు. చంద్రబాబు నాయుడు 2014 నుండి ఈ పక్రియను గాడి తప్పించేశారు. స్థానిక సంస్థలకు రాష్ట్ర బడ్జెట్ నుండి నిధులు ఇవ్వాల్సి వస్తుందనే దుర్బుద్ధితో రాష్ట్ర ఆర్థిక సంఘాన్నే నియమించడానికి నిరాకరించారు. రాష్ట్ర ఆర్థిక సంఘాన్ని ఒక ప్రహసనంలా మార్చారు. గత 15 ఏళ్ల నుండి రాష్ట్ర ఆర్థిక సంఘం నిధులు గ్రామ పంచాయతీలకు ఇవ్వడం లేదు. ఆఖరుకు గ్రామ పంచాయతీలకు రూ.25, మండల ప్రజా పరిషత్తులకు రూ.50, జిల్లా ప్రజా పరిషత్‌లకు రూ.25 చొప్పున జనాభా ప్రాతిపదికన తలసరి గ్రాంటును లెక్కగట్టి పంచాయతీలకు ఇవ్వాలి. గత రెండేళ్ల నుండి టిడిపి కూటమి ప్రభుత్వం వాటినీ ఇవ్వడానికి నిరాకరిస్తున్నది. గడిచిన రెండేళ్లలో రూ.700 కోట్లు ఎగ్గొట్టింది. భవిష్యత్‌లో కూడా తలసరి గ్రాంటు ఇస్తారనే గ్యారంటీ లేదు. గతంలో వైసిపి ప్రభుత్వం కూడా ఇవ్వలేదు. 2019-24 మధ్య కాలంలో రూ.1750 కోట్లు తలసరి గాంట్లు ఇవ్వకుండా వైసిపి ప్రభుత్వం వాడుకుంది. నేడు గ్రామ పంచాయతీలు వీధిలైట్లు, మంచినీటి సరఫరాకు వినియోగించే మోటార్ విద్యుత్ బిల్లులు కూడా చెల్లించుకోలేని దీన స్థితిలో ఉన్నాయి. పాడైపోయిన వీధి లైట్ల బల్బులను కూడా వెంటనే పునరుద్ధరించుకోలేక పోతున్నాయి.రాష్ట్ర ప్రభుత్వానికి ఏడాది క్రితమే నివేదిక ఇచ్చింది.

# గుక్కెడు నీటి కోసం 42 మంది మృతి

**పల్లె వెలుగు మే 07**



సాంకేతిక విప్లవం ఆకాశాన్ని తాకుతున్న వేళ, కృత్రిమ మేధస్సుతో ప్రపంచం పరుగులు తీస్తున్న తరుణంలో.. ఆఫ్రికా నేల మీద చిందిన నెత్తురు మానవ నాగరికతకే మాయని మచ్చగా మిగిలింది. 2026 ఏప్రిల్ చివరి వారంలో, చార్డ్ దేశంలోని వాదీ ఫిరా ప్రావిన్స్‌లో వున్న ఒకే ఒక నీటి బావి వద్ద జరిగిన మారణకాండ చూస్తే గుండె తరుక్కుపోతుంది. అక్కడ దాహం చావలేదు కానీ, ఆ దాహాన్ని తీర్చుకోవాల్సిన 42 మంది మనుషులు పీనుగులై పడి ఉండటం అంతర్జాతీయ సమాజం విస్మయానికి గురిచేసింది. రెండు కుటుంబాల మధ్య మొదలైన చిన్న ఘర్షణ, క్షణాల్లో తెగల మధ్య యుద్ధంగా మారి పల్లెలను నిలువునా దహనం చేసింది. ప్రాథమిక హక్కుగా ఉండాల్సిన నీటి చుక్క కోసం నిలువునా ప్రాణాలు కోల్పోవడం, నాగరిక సమాజం అని చెప్పుకుంటున్న అందరికీ సిగ్గుచేటు. ఇది కేవలం ఒక స్థానిక గొడవ కాదు, ప్రకృతి వనరులు అంతరిస్తున్న వేళ మనిషి ఉనికి కోసం సాగిస్తున్న అత్యంత దారుణమైన జీవన్మరణ పోరాటం. ఎండిన జలాశయాలు.. నిండిన శ్మశానాలు. దశాబ్దాల పర్యావరణ విధ్వంసం చార్డ్ దేశాన్ని మరుభూమిగా మార్చేసింది. ఒకప్పుడు ఆఫ్రికాలోనే అతిపెద్ద మంచినీటి వనరుగా వెలిగిన చార్డ్ సరస్సు, 1960వ దశకంతో పోలిస్తే ఇప్పుడు 90 శాతం మేర ఎండిపోయింది. ఐక్యరాజ్యసమితి, ప్రపంచ బ్యాంకు నివేదికల ప్రకారం, 25,000 చదరపు కిలోమీటర్ల మేర విస్తరించిన ఈ జలాశయం ఇప్పుడు కేవలం 1,500 చదరపు కిలోమీటర్లకు కుంచించుకు పోయింది. దీనివల్ల 3 కోట్ల మంది ప్రజల జీవనాధారం ప్రమాదంలో పడింది. యునిసెఫ్ 2026 అంచనాల ప్రకారం, సాహెల్ ప్రాంతంలో 40 శాతం గ్రామీణ జనాభాకు కనీసం సురక్షితమైన తాగునీరు అందుబాటులో లేదు. పశువుల మరణాలు పెరగడం, వ్యవసాయ దిగుబడులు 30 శాతం పడిపోవడం వంటి గణాంకాలు అక్కడ నెలకొన్న భయానక కరువు పరిస్థితులకు ప్రత్యక్ష సాక్ష్యాలు. మంచు పర్వతాల కన్నా వేగంగా కరుగుతున్న మానవత్వం గ్లోబల్ వార్మింగ్ అనేది కేవలం సమావేశాల్లో మాట్లాడుకునే మాట కాదని, అది గొంతు కోసే నిజమని ఈ రక్తపాతం నిరూపిస్తోంది. సాహెల్ ప్రాంతం ప్రపంచ సగటు కంటే 1.5 రెట్లు వేగంగా వేడెక్కుతోంది. 2024లో తూర్పు ఆఫ్రికాలో సంభవించిన కరువు వల్ల 23 మిలియన్ల మంది ఆహార భద్రత సమస్యలను ఎదుర్కొన్నారు. ప్రపంచ బ్యాంకు విశ్లేషణల ప్రకారం, 2050 నాటికి నీటి ఎద్దడి వల్ల ప్రపంచ జిడిపి లో 6 శాతం తగ్గుదల సంభవించడమే కాకుండా, అనేక దేశాల్లో అంతర్గత యుద్ధాలు వచ్చే ప్రమాదం ఉంది. మంచు పర్వతాలను కరిగించడమే కాదు, కనీస అవసరాల కోసం మనుషులు ఒకరినొకరు చంపుకునేలా వాతావరణ మార్పులు మనల్ని మార్చేస్తున్నాయని ఈ ఘోర సంఘటన నిరూపించింది. శరణార్థుల సెగ.. వనరుల వేట పొరుగున ఉన్న సూడాన్ నుండి వలస వస్తున్న లక్షలాది మంది వల్ల పరిమితంగా ఉన్న వనరులపై ఒత్తిడి తారాస్థాయికి చేరింది. ఐక్యరాజ్య సమితి శరణార్థుల విభాగం 2026 గణాంకాల ప్రకారం, చార్డ్ దేశం ఇప్పుడు 10 లక్షలకు పైగా శరణార్థులకు ఆశ్రయం ఇస్తోంది. అంతర్జాతీయ వలసల సంస్థ నివేదికల ప్రకారం, 2030 నాటికి నీటి కొరత వల్ల ప్రపంచ వ్యాప్తంగా సుమారు 70 కోట్ల మంది నిరాశ్రయులయ్యే ప్రమాదం ఉంది. అశాస్త్రీయ నీటి నిర్వహణ, వ్యవస్థాగత లోపాల వల్ల ప్రశాంతంగా ఉండాల్సిన జలవనరులు ఇప్పుడు యుద్ధ క్షేత్రాలుగా మారుతున్నాయి. ఐక్యరాజ్యసమితి 2010లో నీటిని మానవ హక్కుగా ప్రకటించినప్పటికీ, ఖండానికో పరిమితమైనది కాదు. ఇది సమస్త మానవాళికి ప్రకృతి ఇస్తున్న తుది హెచ్చరిక. 'గ్రేట్ గ్రీన్ వాల్' వంటి ప్రాజెక్టులు వేగవంతం కాకపోతే, రేపటి యుద్ధాలు సరిహద్దుల కోసం కావు, కేవలం గుక్కెడు నీటి కోసం మాత్రమే జరుగుతాయని 42 మంది శవాలు మనకు చెబుతున్నాయి. మనిషి మనుగడ నీటిపైనే ఆధారపడి ఉంది, కానీ ఆ నీటినే మనం నెత్తుటితో తడిపేస్తున్నాం.

# స్మార్ట్ ఫోన్ కాలంలో కార్మికోద్యమ పాత్ర

**పల్లె వెలుగు మే 07**



మేడే. ఎనిమిది గంటల పనిదినం కోసం జరిగిన పోరాట సంస్మరణగా ప్రపంచ కార్మిక వర్గ అంతర్జాతీయ దినోత్సవం మే 1వ తేదీన జరుగుతుంది. చికాగోలోని హే మార్కెట్ చౌక్‌లో జరిగిన సంఘర్షణలతో అది అజరామరమైంది. 1889లో అంతర్జాతీయ ఫెడరేషన్ దాన్ని నిర్ణయిస్తే ఇప్పుడు ప్రపంచమంతటా కార్మిక హక్కుల సంఘీభావ దినోత్సవంగా వారి హక్కులను చాటే రోజుగా గుర్తించబడింది. ఆ మే 1వ తేదీన చికాగో నగర కార్మికవర్గం భారీ వెల్లువగా కదిలివచ్చారు. నగరంలోని సంఘటిత కార్మికవర ఉద్యమ పిలుపు మేరకు పనిముట్లు పడేసి సమ్మెకు దిగారు. అప్పటికి కార్మికవర్గం అంత పెద్దఎత్తున కదలిరావడం అదే మొదలు. ఆ సమయంలో ఎనిమిది గంటల పనిదినం, ఆ ఉద్యమం సమ్మెకు ఇచ్చిన పిలుపు దాని స్వభావం వీటన్నిటికీ రాజకీయ ప్రాధాన్యత వుంది. హే మార్కెట్‌లో రక్తం పారింది. పార్సన్స్, స్పైస్, ఫిషర్, ఎంగెల్ లను ఉరి తీయడానికి, ఇతర సమరశీల చికాగో నాయకులను జైళ్లపాలు చేయడానికి దారితీసింది. వారి పోరాటానికి చికాగో అభివృద్ధి నిరోధక యాజమాన్యాల ప్రతీఘాత సమాధానమది. దేశమంతటా యజమానులు దాడి ప్రారంభించాలనే పిలుపు అది. 1885-86 సమ్మె ఉద్యమ కాలంలో పోగొట్టుకున్న తమ ప్రాబల్యాన్ని మళ్లీ స్థాపించుకోవడం కోసం 1886 ద్వితీయార్థమంతా యాజమాన్యాల దాడులు తీవ్రతరం కావడాన్ని చూసింది. చికాగో కార్మిక నాయకులను ఉరితీత తర్వాత ఏడాదికి 1888లో సెయింట్ లూయిస్‌లో జరిగిన ఫెడరేషన్ సదస్సులో 8 గంటల పనిదినం కోసం పోరాటాన్ని పున:ప్రజ్వలింపజేయాలని నిర్ణయించింది. కార్మికవర్గ సమస్యపై అప్పటికి రెండేళ్లుగా పోరాట సంప్రదాయంగా అమలవుతున్న మే1వ తేదీనే 8 గంటల పనిదినం కోసం మరింత శక్తివంతమైన కార్మికోద్యమం పునరారంభానికి సందర్భంగా తీసుకున్నది. వర్గ సమైక్యత, సంఘీభావం అమెరికా తీరాలను దాటి ప్రపంచమంతటా విస్తరించింది. చరిత్రను తీర్చిదిద్దే ఒక ప్రత్యేక వర్గంగా కార్మికలోకం సమిష్టి జోక్యానికి అత్యంత శక్తివంతమైన వ్యక్తీకరణగా రూపొందింది. మార్క్స్ మాటల నిర్ధారణ ఇప్పటి వరకూ వున్న సమాజ చరిత్ర అంతా వర్గ పోరాట చరిత్రేనన్న మార్క్స్ వ్యాఖ్యానం అత్యంత ప్రసిద్ధమైంది. మారిన వర్గ పోరాట పరిస్థితులు, దాని పాఠాలను జీర్ణం చేసుకోవడం ద్వారా అనుభవాలను అంచనా వేసుకోవడానికీ, రానున్న కర్తవ్యాలను నిర్ణయించుకోవడానికి నూతనావకాశం లభించినట్టవుతుంది. ఏ విధంగా చూసినా మేడే ఉత్సవాలు, వాటికి అంతర్జాతీయ గుర్తింపు లభించడం అన్నవి మార్క్స్ వాదనల సమంజసత్వానికి మహత్తరమైన నిదర్శనాలు. పెట్టుబడి లక్షణాలను గురించి మార్క్స్ చేసిన నిర్దిష్టమైన అధ్యయనం దోపిడీకి వ్యతిరేకంగా, సమాజ మార్పు కోసం పోరాడటానికీ ఒక మార్గ నిర్దేశం ఇస్తూనే వుంటుంది. పెట్టుబడి అనేది ఒకచోట పోగుపడటం, కేంద్రీకరించబడటం సహజసిద్ధమైన లక్షణమని మార్క్స్ అధ్యయనం స్పష్టమైన సంకేతమిచ్చింది. పెట్టుబడి నమూనా లక్షణం. ఏమైనా పెట్టుబడి నమూనా స్వతంత్రమైనదేమీ కాదు. శ్రామికులతో ఘర్షణకు దారితీస్తుంది. కార్మికుల స్పందన ఆ ఉత్పాదక శక్తుల అభివృద్ధికి లోబడి వుంటుంది. కనుకనే కార్మికోద్యమం కూడా ఉత్పత్తి సాధనాలలో నిరంతరాయంగా వచ్చే మార్పులకు సరిపెట్టుకోవలసి వుంటుంది. సాంకేతికతలో పెద్ద ముందంజలు కూడా అందులో భాగంగా వుండేవే. పెట్టుబడి యాజమాన్యం సాంకేతికతలో పురోగమనాన్ని ఉపయోగించుకుని మరింత లాభం కొల్లగొట్టాలనే చూస్తుంటుంది. కార్మికవర్గం ఈ విధంగా దోచుకోవడానికి జరిగే ప్రయత్నానికి తగినట్టు స్పందించవలసి వుంటుంది. ఈ పోరాటం కాలనుగుణంగా సాగుతుంటుంది. జాన్ హెన్రీ అతని వీరోచిత సుత్తి ఆవిరి యంత్రం తొలి రోజులలో కార్మికుల శౌర్య పోరాటాల గాథలను నమోదు చేశాయి.

# నిరంతర శ్రమ గెలుపే లక్ష్యంగా సాగాలి

**పల్లె వెలుగు మే 07**



పోటీ పరీక్షలకు సిద్ధమవ్వడం ఒక సుదీర్ఘ ప్రయాణం.సరైన ప్రణాళిక,కృషి, మోటివేషన్ తో విజయం సాధించొచ్చు. కలలను సాకారం చేసుకోవచ్చు. చదువు.. ఉద్యోగం.. జీవితంలో ఉన్నత స్థానండఇదీ నేటి యువత లక్ష్యం కావాలి. జీవితంలో ఏదైనా సాధించగలననే నమ్మకం, ఆత్మ విశ్వాసం, దృఢ నమ్మకాన్ని ఏర్పర్చుకోవాలి. సానుకూల దృక్పథంతో ముందుకు సాగితే అనుకున్న ఎలాంటి లక్ష్యాన్నైనా సాధించొచ్చు. ప్రయత్నించకుండా విజయం రాదు కదా..!.అందుకే ముందుగా ధైర్యంగా ముందుకు అడుగేయండి. ప్రతి ప్రయత్నం విజయతీరాలకు చేర్చదు.అలాగని ప్రతి ప్రయత్నం ఓటమి రాదు.గెలుపూ,ఓటముల మిళితమే జీవితం.అందుకే ఓర్పు, సహనం,నిరంతర కృషి, నమ్మకంతో ముందుకు సాగితే జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించొచ్చు.లక్ష్యం ఎంత పెద్దదైనా మొదటి అడుగు నుంచి సానుకూల దృక్పథంతోనూ,సాధించగలననే నమ్మకం, ఆత్మ విశ్వాసంతో ముందుకు సాగాలి.కొన్ని ఇబ్బందులు, కష్ట నష్టాలు, ఒడిదుడుగులు వస్తూ ఉంటాయి.వాటిని కూడా ధైర్యంగా ఎదుర్కొని ముందుకు సాగితే జీవితంలో విజయ తీరాలకు చేరుకోవచ్చు. ఆత్మవిశ్వాసమే ఆయుధంగా ముందుకు సాగితే జీవితంలో గెలుపు తథ్యం.జీవితంలో అన్నీ గెలుపులు రావు.కొన్నిసార్లు ఓడిపోవాల్సి వస్తుంది. గెలుపు, ఓటమి అనేది సహజం. ఓటమిని ఎదుర్కోవాల్సివచ్చినప్పుడు. నిరాశ చెందకుండాడదాని నుండి పాఠాలను నేర్చుకుని మరోసారి ప్రయత్నం చేస్తే విజయం పొందొచ్చు. గెలుపులు రావు.కొన్నిసార్లు ఓడిపోవాల్సి వస్తుంది. గెలుపు, ఓటమి అనేది సహజం. నిరంతరం శ్రమించే మనిషిని ఎవరూ ఎప్పుడూ ఓడించలేరని అర్థం చేసుకోవాలి. సాధించాలనే ఆలోచన మనసులో ఉన్నంతకాలం ఎన్ని అడ్డంకులు వచ్చినా విజయాన్ని ఆపలేవు. నిజాయితీ, ధైర్యం, తెలివి తేటలతో పాటుగా ఓర్పు, సహనంతో విజయ తీరాలకు చేరొచ్చు.ప్రస్తుత డిజిటల్ ప్రపంచంలోనూ, సమాజంలో చదువు, ఉద్యోగం,వృత్తి,ఉద్యోగాలు ఇలా అన్నింటిలోనూ పోటీతత్వం పెరిగిపోయింది. సమాజపరంగా,శాస్త్ర,సాంకేతిక రంగాల్లో వస్తున్న మార్పులకు అనుగుణంగా మనమంతా ఉన్నతీకరణ కావాల్సిందే. చదువైనా, ఉద్యోగమైనా, వృత్తి,వ్యాపార రంగాల్లో ఏదైనా సరే ఆత్మవిశ్వాసం, లక్ష్య సాధనవైపు గురితో ముందుకు సాగితే విజయాలు వరిస్తాయి.ఏ విషయంపైనైనా అధ్యయనం, అనుభవం,పరిశీలనా ధోరణి వంటివి పెంపొందించుకోవాలి. రాష్ట్ర,జాతీయస్థాయిలో వచ్చే నోటిఫికేషన్లను ఎప్పటికప్పుడు గమనించాలి. దరఖాస్తులు చేస్తుండాలి.సిలబస్,ప్రిపరేషన్,సమయం.ఇలా ప్రతి విషయంపైన అవగాహన పెంచుకోవాలి.తద్వారా'గ్రూప్స్,యూపీఎస్సీ..లాంటి పోటీ పరీక్షల్లోనూ సత్తా చాటొచ్చు.ఏదైనా కఠోర శ్రమ చేయాల్సిందే.దానికి ఓపిక ఉండాలి.ప్రిపరేషన్ సరిగ్గా సాగాలి.

# పెట్రోల్, డీజిల్ నిల్వలపై ఆందోళన వద్దు

**అమలాపురం పల్లె వెలుగు మే 07**




పెట్రోల్, డీజిల్ నిల్వలపై వినియోగ దారులు ఎటువంటి ఆందోళన చెందవద్దని కలెక్టర్ ఆర్.మహేష్ కుమార్ అన్నారు. మంగళవారం కలెక్ట రట్ నుంచి ఐఒసిఎల్, హెచ్‌పిసిఎల్, బిపిసిఎల్, నయారా ఆయిల్ కంపెనీల సేల్స్ అధికారులు జిల్లాలోని తహశీల్దార్లు, సిఎస్‌డిటిలతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి డీజిల్ సరఫరాపై వస్తున్న వదంతులపై దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆయిల్ కంపెనీల ప్రతినిధులు ఆయిల్ సరఫరా లేక మూతపడిన బంకులను తిరిగి దశలవారీగా పున ప్రారంభిస్తున్నారని అన్నారు. అదనంగా ఆయిల్ సరఫరాకై ట్యాంకుల ద్వారా గుమ్మలదొడ్డి నుంచి ఆయిల్ సరఫరా సజావుగా జరిగేందుకు చర్యలు తీసుకున్నట్లు వెల్లడించారు. గుమ్మలదొడ్డి పాయింటు వద్ద ఒక డిప్యూటీ తహశీల్దార్‌ను ఆయిల్ సరఫరా మానిటరింగ్ కోసం నియమించినట్లు తెలిపారు. దశలవారీగా బంకులు పున:ప్రారంభిస్తున్నట్లు ఆయిల్ కంపెనీల అధికారులు, తహశీల్దార్లు కలెక్టర్‌కు నివేదించారు. వరి కోతలకు సంబంధించి డీజిల్ సరఫరాకై సంబంధిత సచివాలయ వ్యవసాయ సహాయకులు కూపన్లు జారీ చేస్తారని, ఆక్వా రంగా రేడియేటర్ల వినియోగానికి సంబంధించి గ్రామ మత్స్య సహాయ కులు కూపన్లు జారీ చేస్తారని అన్నారు. గుమ్మలదొడ్డి పాయింటు వద్ద ఒక డిప్యూటీ తహశీల్దార్‌ను ఆయిల్ సరఫరా మానిటరింగ్ కోసం నియమించినట్లు తెలిపారు. దశలవారీగా బంకులు పున:ప్రారంభిస్తున్నట్లు ఆయిల్ కంపెనీల అధికారులు, తహశీల్దార్లు కలెక్టర్‌కు నివేదించారు. వరి కోతలకు సంబంధించి డీజిల్ సరఫరాకై సంబంధిత సచివాలయ వ్యవసాయ సహాయకులు కూపన్లు జారీ చేస్తారని, ఆక్వా రంగా రేడియేటర్ల వినియోగానికి సంబంధించి గ్రామ మత్స్య వీటి ఆధారం గా రోజువారి కేటాయింపులు జరిపి వ్యవసాయ, ఆక్వారంగాల పనులకు సమృద్ధిగా ఆయిల్ సరఫరా చేయాలన్నారు. అవుట్ లెట్ బంకులు యాజ మాన్యాలు డిమాండ్‌కు అనుగుణంగా ఇండెంట్లు పెట్టి ఆయిల్ కోరాలని సూచించారు. డీజిల్ సరఫరాకై సంబంధిత సచివాలయ వ్యవసాయ సహాయకులు కూపన్లు జారీ చేస్తారని, ఆక్వా రంగా రేడియేటర్ల వినియోగానికి సంబంధించి గ్రామ మత్స్య వీటి ఆధారం గా రోజువారి కేటాయింపులు జరిపి బ్లాక్ మార్కెట్, కృత్రిమ కొరతలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆదేశిం చారు. జిల్లా జాయింట్ కలెక్టర్ వైఖోమ నిధియాదేవి మాట్లాడుతూ జిల్లాలో పెట్రోల్, డీజిల్ నిల్వలపై ఆందోళన అవసరం లేదన్నారు. గతంలో కంటే 35 శాతం అమ్మకాలు పెరిగాయన్నారు. రైతులు, వాహన దారులు తదితర వినియోగదారులు సంయమనం పాటించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిఎస్ఓ ఎ.ఉదయభాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# పండ్లలో రసాయన ముప్పు

**కాకినాడ ప్రతినిధి**



మామిడి పళ్ల సీజన్ వచ్చేసింది. ప్రస్తుతం అనేక చోట్ల మామిడి విక్రయాలు జోరందుకున్నాయి. వ్యాపారులు తమ స్వార్థం కోసం ప్రజారోగ్యానికి ముప్పు తెచ్చేలా వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు ఎక్కువగా వినిపిస్తున్నాయి. మధుర ఫలంగా పేరొందిన మామిడి పళ్లను కాల్షియం కార్బైడ్‌తో మాగ పెడుతుండడంతో కొనేవారు అనారోగ్యాల బారిన పడుతున్నారని వైద్యులు హెచ్చరిస్తున్నారు. సహజ సిద్ధంగా పక్వానికి వచ్చిన మామిడి పండ్లను తినడం ద్వారా ఆరోగ్యానికి మేలు చేస్తాయని చెబుతున్నారు.జోరుగా అమ్మకాలుఉమ్మడి తూర్పు గోదావరి జిల్లాలో తుని, తొండంగి, జగ్గంపేట, పెద్దాపురం, పిఠాపురం, శంఖవరం, ప్రత్తిపాడు తదితర మెట్ట మండలాల్లో సుమారు 40 వేల ఎకరాల్లో మామిడి తోటలు సాగవుతున్నాయి. ఏటా దాదాపు 70 వేల మెట్రిక్ టన్నుల పళ్లు దిగుబడి వస్తున్నట్లు రైతులు తెలిపారు. బంగినపల్లి, రసాలు, కొబ్బరి మామిడి, సువర్ణరేఖ రకాలు ఎక్కువగా అమ్మకాలు జరుగుతున్నాయి. రాజమహేంద్రవరం నుంచి తుని వెళ్లే జాతీయ రహదారి గుండా మామిడి పళ్లు అమ్మకాలు జోరందుకున్నాయి. ఈ సీజన్‌లో ప్రతి ఒక్కరూ మామిడిపళ్లను తినడానికి ఆసక్తి చూపుతుంటారు. పండ్లలో ఉండే విటమిన్లతో రోగ నిరోధక శక్తి పెరుగుతుందని వైద్యులు చెబుతుంటారు. దీంతో పలుచోట్ల విక్రయాలు జోరందుకున్నాయి. విరివిగా రసాయనాలు వినియోగంమామిడి కాయలను చెట్ల పైనే పక్వానికి వచ్చే వరకూ ఉంచితే ఆ పండ్లు మధురంగా ఉండడంతో బాటు ఆరోగ్యాన్ని ఇస్తాయి. అలా కాక గడ్డిలో మాగ పెట్టినా కూడా ఆ పండ్లు రూచిగానే ఉంటాయి. గడ్డిలో పెట్టి పండించాలంటే 3, 5 రోజుల సమయం పడుతుంది. చిన్నారుల్లో వ్యాధి నిరోధక శక్తి తగ్గి శ్వాస సంబంధిత సమస్యలు వస్తాయి.అధికారుల చర్యలు నిల్ఆరోగ్యాన్ని హరించే రసాయనాలు వినియోగిస్తున్న నేపథ్యంలో ఆహార 2011 ఆహార భద్రత, ప్రమాణాల నిబంధనల ప్రకారం ప్రభుత్వం కార్బైడ్ ఎసిటిలిన్ రసాయనాలను నిషేధించింది. సహజంగా పండించే ఇథలీన్‌ను మాత్రమే 100 పిపిఎం వరకూ వినియోగించేందుకు అనుమతి ఉంది. నిబంధనల ప్రకారం 20 కేజీల మామిడి పళ్లకు 5 గ్రాముల ఇథలీన్‌ను మాత్రమే వినియోగించాలి. అయితే పళ్లు ఆకర్షణీయంగా కనిపించేందుకు కార్బైడ్‌ను వినియోగిస్తున్నారు. త్వరగా పక్వానికి రావడం కోసం కొందరు వ్యాపారులు అడ్డదారులు తొక్కుతున్నారు. ఇథలీన్ ధరతో పోలిస్తే కార్బైడ్, ఇతర రసాయనాలు మార్కెట్లో చౌకగా లభిస్తుండడంతో వాటిని వ్యాపారులు యథేచ్ఛగా వాడుతున్నారన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.రోగాలు తప్పవా..!రసాయనాలతో పక్వానికి వచ్చిన మామిడి పళ్ళను తింటే ఆరోగ్య సమస్యల బారిన పడే ప్రమాదముందని ఎప్పటికప్పుడు వైద్యులు హెచ్చరిస్తున్నారు. తూతు మంత్రంగా మాత్రమే తనిఖీలు నిర్వహిస్తున్నారని ప్రజలు తీవ్ర విమర్శలు గుప్పిస్తున్నారు. విషపూరితమైన పండ్లను తిని రోగాల పాలవుతున్నా అధికారులు వ్యాపారులు ఇచ్చే మామూళ్ల మత్తులో జోగుతున్నారని ధ్వజమెత్తుతున్నారు.

# బాలికల బంగారు భవిష్యత్తు కోసం 'కేజీబీవీలు'

**వల్లె వెలుగు వే 07**



డ్రాపౌట్స్‌ను తగ్గించటమే లక్ష్యంగా కస్తూరిబా గాంధీ బాలికా విద్యాలయాలు (కేజీబీవీ) కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల భాగస్వామ్యంతో నడిచే సమగ్ర శిక్షలో భాగంగా నిర్వహించబడే పాఠశాలలు. రాష్ట్రంలోని నిరుపేద, అణగారిన వర్గాలకు చెందిన బాలికల పాలిట కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయాలు (కేజీబీవీ) విద్యా ప్రదాయినిలుగా నిలుస్తున్నాయి. 2026-27 విద్యా సంవత్సరానికి సంబంధించి ఈ పాఠశాలల్లో ప్రవేశాల ప్రక్రియ ప్రారంభం కానుంది. దీంతో వేలాది మంది విద్యార్థినులకు ఉచితంగా నాణ్యమైన విద్యను అభ్యసించే సువర్ణావకాశం లభించనుంది. చదువు మధ్యలో ఆగిపోయిన వారు, బడికి దూరమైన పిల్లలు తిరిగి అక్షర ప్రపంచంలోకి అడుగు పెట్టడానికి ఇదొక గొప్ప వేదిక. కేవలం విద్య మాత్రమే కాకుండా వసతి, భోజనం వంటి సదుపాయాలను ఉచితంగా పొందుతూ ఉన్నత శిఖరాలను అధిరోహించడానికి ఇదొక మంచి మార్గం. రాష్ట్రంలో ఈ ప్రవేశాల ద్వారా ఆరో తరగతితో పాటు ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరంలో కొత్తగా అడ్మిషన్లు కల్పిస్తారు. ఇవే కాకుండా ఏడు, ఎనిమిది, తొమ్మిది, పదో తరగతుల్లో మిగిలిపోయిన ఖాళీ సీట్లను కూడా భర్తీ చేస్తారు. ఆసక్తి గల అభ్యర్థులు ఏప్రిల్ 20 వరకూ ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తులను సమర్పించాలి. దరఖాస్తు ప్రక్రియ అంతా పారదర్శకంగా, అధికారిక పోర్టల్ ద్వారానే జరుగుతుంది. దరఖాస్తుల స్వీకరణకు గడువు ముగిసిన తర్వాత అడ్మిషన్ల ప్రక్రియ ప్రారంభం కానుంది. గ్రామీణ ప్రాంతాల్లోని బాలికలకు సరైన విద్యను అందించడమే ఈ విద్యా సంస్థల ప్రధాన లక్ష్యం. అర్హతల విషయానికి వస్తే అనాథ బాలికలకు ఈ పాఠశాలల్లో మొదటి ప్రాధాన్యత లభిస్తుంది. పాఠశాల మధ్యలో మానేసిన డ్రాపౌట్లు, బడి బయట ఉన్న బాలికలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవచ్చు. ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలు, దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న వారు ఈ ప్రవేశాలకు అర్హులు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ తరగతులకు చెందిన విద్యార్థినులకు ప్రభుత్వం ప్రత్యేక అవకాశం కల్పించింది. నిరుపేద కుటుంబాల్లో పుట్టిన ఆడపిల్లలు చదువుకు దూరం కాకూడదనే ఆశయంతో ఈ నిబంధనలను రూపొందించారు. పేదరికంతోనూ..తల్లి లేదా తండ్రి కోల్పోయినవారుడకుటుంబ సమస్యలతో కొందరు చదువు మానేసి డ్రాఫ్‌అవుట్స్‌గా మిగిలిపోతున్నారు. ఇలాంటి వారికి కల్పతరువుగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సమన్వయంతో నడిచే ప్రభుత్వ సంస్థ కస్తూరిబా గాంధీ బాలిక విద్యాలయాలు (కెజిబివి)లు నిలుస్తున్నాయి. ఆహ్లాదకరమైన వాతావరణం..ఆడపిల్లలకు మంచి రక్షణ..మెరుగైన విద్యాబోధన, ఆరోగ్యం పరిరక్షణడచదువుకునేందుకు అనువైన అధునాతన వసతులు ఇవీ కెజిబివిల్లోని ప్రత్యేకతలు. గత కొన్నేళ్లుగా పరిశీలిస్తే ఇక్కడి బాలికలు చదువు, విజ్ఞానం, క్రీడలు, ప్రయోగాల్లో అన్నింటా రాష్ట్రస్థాయిలో ముందుంటున్నారంటే ఆశ్చర్యం కలుగకమానదు. ఒకసారి ఈ విద్యాలయంలో చేరితే ఇంటర్ పూర్తిచేసుకుని బయటకు రావొచ్చు. మట్టిలో మాణిక్యాలు ఎందరో ఇక్కడ చదువుకుని నేడు ఉన్నత చదువులు, ఉద్యోగాల్లో స్థిరపడిన వారు ఉన్నారు. ఇక్కడ సీటు పొందాలంటే విపరీతమైన గిరాకీ ఉంటుంది. కస్తూరిభా గాంధీ బాలిక విద్యాలయాలు (కెజిబివి)లు రాష్ట్రవ్యాప్తంగా 352 ఉన్నాయి. వీటిలో 6, 11 తరగతుల్లో ప్రవేశాలు, 7 నుంచి 10, 12 తరగతుల్లో మిగిలిన సీట్ల భర్తీ కోసం దరఖాస్తులు ఆహ్వానిస్తున్నాం. అన్ని కేజీవీబీల్లో కలిపి మొత్తం 32,079 సీట్లు ఉన్నాయి. ఇప్పటికే సుమారుగా 70 వేల వరకూ దరఖాస్తులు వచ్చాయి. 6 నుంచి 10 వరకూ ఒక్కో విద్యాలయంలో 200 మంది చొప్పున మొత్తం 70,400 మంది, ఇంటర్మీడియట్‌స్థాయిలో 28 వేల మందితో కలిపి మొత్తంగా సుమారు 90 వేలమంది వరకూ ఇక్కడ రెసిడెన్షియల్ పద్ధతిలో విద్యాభ్యాసం పొందుతున్నారు. ఇంటర్‌లో రెగ్యులర్ కోర్సులైన ఎంపిసి, బైపిసి, సిఇసి, హెచ్‌ఇసి వంటివే కాకుండా వృత్తి విద్యాకోర్సులైన ఫిజియోథెరపీ, ల్యాబ్ టెక్నీషియన్, ప్రీ ప్రైమరీ టీచర్, ఎఎన్ఎం వంటివి కూడా ఉన్నాయి. రాయలసీమ, ఉత్తరాంధ్ర ప్రాంతాల్లోనే ఈ విద్యాలయాలు ఎక్కువగా ఉన్నాయి. కొన్ని జనావాసాలకు దూరంగా ఉన్నా పగడ్బందీగా బాలికల రక్షణ చర్యలు తీసుకుంటున్నాం. ఆరోగ్యం విషయంలో 24 గంటలపాటు పర్యవేక్షణకు ప్రతి కేంద్రంలోనూ ఎఎన్ఎం అందుబాటులో ఉంటారు. సుమారు 3900 మంది మహిళా ఉపాధ్యాయునిలు ఇక్కడ ఎంతో అంకితభావంతో పనిచేస్తూ గ్రామీణ బాలికల్లో నిభిడీకృతమైన సృజనాత్మక శక్తులను వెలికితీస్తున్నారు. ప్రతి బాలికకు ప్రతినెలా రూ.1400 నుంచి రూ.1600 వరకూ మెనూ ఛార్జీల రూపంలో ప్రభుత్వం అందజేస్తోంది. మంచి రుచికమైన ఆహారాన్ని మెనూ ప్రకారం అందజేస్తుండటంతో ఇక్కడి విద్యార్థినులు బాగా చదువుకుంటూ చదువుతోపాటుగా ఆటలు, సాంస్కృతిక, ప్రయోగాల్లో కూడా ముందుంటున్నారు. 2025-2026లో ఇప్పటి జరిగిన రాష్ట్ర, జాతీయస్థాయి ఆటలు, పాటల పోటీలు, క్విజ్, ఇతర పోటీల్లో వీరు తమ సత్తాచాటుతున్నారు. ఆదర్శ పాఠశాలలు, ప్రత్యేక గురుకులాలతో పోలిస్తే ఇంకా మెరుగైన పరిస్థితులు, వాతావరణం, చదువుకు ప్రాధాన్యతా అంశాలు కస్తూరిబా బాలికా విద్యాలయాల్లో ఉన్నాయనే చెప్పొచ్చు. డ్రాపౌట్స్‌ను తగ్గించటమే లక్ష్యంగా రాయలసీమ ప్రాంతంలో డ్రాపౌట్స్ తగ్గించటానికి ఇవి ఎంతగానో ఉపయోగపడుతున్నాయి. బాలికలు చక్కగా చదువుకుంటూ అన్ని అంశాల్లోనూ ముందుపీఠిన నిలుస్తున్నారు. ఉత్తరాంధ్ర ప్రాంతంలోనూ ఎక్కువగా దళిత, గిరిజన బాలికలు కూడా తమ తల్లిదండ్రుల కష్టాన్ని అర్థంచేసుకుంటూ చక్కగా చదువుకుంటూ చదువుతోపాటుగా మిగతా అంశాల్లోనూ మెరుగ్గా ఉంటూ మంచిగా రాణిస్తున్నారు. ఆయా విద్యాలయాల్లో ల్యాబులు, రక్షిత మంచినీరు వంటి సదుపాయాలు ఉన్నాయి. బాలికల బంగారు భవిష్యత్తుకోసం బాలికలు చదువుకోవటం ద్వారానే జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించగలరనీ, మరో మార్గమంటూ ఏదీలేదనీ, కష్టపడి చదివితే ఏదైనా సాధించటం సాధ్యమేనని అక్కడి హెచ్‌ఎంలు, ఉపాధ్యాయులు, అధ్యాపకులు నిరంతరం వారిని ప్రోత్సహిస్తున్నారు. వీటిలో పనిచేసే సిబ్బంది, ఉపాధ్యాయులు సైతం ఎంతో అంకితభావంతో పనిచేస్తున్నారు. సెలవు రోజులను తమ వ్యక్తిగత పనులకు ఉపయోగించుకోకుండా బాలికల బంగారు భవిష్యత్తు కోసం వినియోగిస్తున్నారు.

# రైతు సేవా కేంద్రాల్లో ధాన్యాన్ని విక్రయించాలి

**కౌలు రైతులతో మాట్లాడుతున్న శ్రీనివాసరావు**



**రామచంద్రపురం వల్లె వెలుగు వే 07**

రైతులు దాళ్వాలో పండించిన ధాన్యాన్ని నేరుగా రైతు సేవా కేంద్రాల ద్వారా విక్రయించుకుని ప్రభుత్వం అందించే అధిక ధరలు, హమాలీ ఛార్జీలు పొందాలని సివిల్ సప్లయిస్ జిల్లా మేనేజర్ పి. శ్రీనివాసరావు తెలియజేశారు. ఆయన రామచంద్రపురం మండలంలోని వేగాయమ్మ పేటలో ధాన్యం ఆరబెట్టుకుంటున్న రైతుల వద్దకు నేరుగా వెళ్లి ప్రభుత్వం అందజే+స్తున్న మద్దతు ధరలు రైతులకు వివరించారు. ప్రస్తుతం బొండాల రకం ధాన్యం అధికంగా పండిందని దీనికి 75 కేజీలకు రూ.1770 ప్రభుత్వం చెల్లిస్తుందన్నారు. అదే విధంగా హమాలీ ఛార్జీలు రూ.24 చొప్పున చెల్లిస్తున్నామని డిఎం వివరించారు. రైతు మిత్ర ద్వారా ధాన్యం అమ్ముకునే మిల్లులకు తరలిం చుకోవాలని ఆయన ఈ సందర్భంగా తెలిపారు. బొండాలు రకం ధాన్యాన్ని ఆడే మిల్లులు రామచంద్రపురం డివిజన్ ఏరి యాలో 17 ఉండగా, అందులో 11 యాక్టివ్‌గా ఉన్నాయని ఆయన తెలిపారు. దంగేరు, కె.గంగవరం, ఆలమూరు రావులపాలెం ప్రాంతాల్లో బాయిల్డ్ రైస్ మిల్లులు బొండాలు రకానికి కొనేందుకు సిద్ధంగా ఉన్నాయని ఈ సందర్భంగా రైతులకు తెలిపారు. ప్రస్తుతం ఎండలు అధికంగా ఉండడంతో తేమశాతం మూడు రోజులు ఎండబెడితే సరిపోతుందని ఆయన సూచించారు. ఆయన వెంట రామచంద్రపురం తహశీల్దార్ మృత్యుంజయరావు, విఆర్‌ఒలు, విఎఎలు, సివిల్ సప్లయిస్ శాఖ టెక్నికల్ టీం తదితరులు పాల్గొన్నారు.డిఎం వద్ద కౌలు రైతుల ఆవేదన ప్రభుత్వం నిర్దేశించిన ధరలకు ధాన్యం అమ్మేందుకు సేవా కేంద్రాల్లో కేవలం సిబ్బంది మాత్రమే ఉంటున్నారని, తూకం వేసేందుకు జట్టు కూలీలు, సరైన ఏర్పాట్లు లేక దళారులకే ధాన్యం విక్రయిస్తున్నామని రైతులు డిఎంకు వివరించారు. అదేవిధంగా హమాలీ ఛార్జీలు యజమానికి వెళుతున్నాయని కౌలు చేసే రైతులకు హమాలీ ఛార్జీలు అందడం లేదని రైతులు వివరించారు. ధాన్యం దళారులు ఏడాది పొడవునా కౌలు రైతు లకు అవసరమైన అప్పులు ఇవ్వడంతో పాటు చేను పెట్టుబడు లకు ఎరువులకు అవసరమైన డబ్బులు అందజేస్తారని రైతుల అన్నారు. అందుకని దళారులకు ధాన్యం విక్రయించడం తప్పడం లేదని, దీంతో పాటుగా ధాన్యం విక్రయించేందుకు దళా రులు వద్ద జట్టు కూలీలు పదిమంది ఎప్పుడూ సిద్ధంగా ఉంటారన్నారు.

# ప్రభుత్వ విద్యారంగ అభివృద్ధికి కృషి

**ఎంఎల్ఎ బండారు**

**కొత్తపేట , వల్లె వెలుగు వే 07**



ప్రభుత్వ విద్యారంగ అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని ఎంఎల్ఎ బండారు సత్యానందరావు అన్నారు. మంగళవారం స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో రూ.14.44 లక్షలతో నిర్మించిన అదనపు తరగతి గదులను ఎంఎల్ఎ ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో మాట్లాడి వారికి కావలసిన అవసరాలను అడిగి తెలుసుకున్నారు.కంప్యూటర్లు కావాలని విద్యార్థులు కోరారు. దీనిపై రూ.2లక్షలతో కంప్యూటర్లు కొనుగోలు చేస్తామని కళాశాల అభివృద్ధి కమిటీ ప్రతినిధులు ఎంఎల్ఎకు తెలిపారు. అనంతరం రావులపాలెం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో రూ.45.52 లక్షలతో నిర్మించిన అదనపు తరగతి గదులను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా అంతర్గత సిసి రహదారులు నిర్మించాలని, డిజిటల్ క్లాస్ రూము కోసం ప్రొజెక్టర్ కావాలని విద్యార్థులు ఆయనను కోరారు. కళాశాల అభివృద్ధి కమిటీతో మాట్లాడి ఆయా పనులను త్వరలోనే చేపడతామని ఎంఎల్ఎ హామీ ఇచ్చారు. కళాశాలలో ఏర్పాటు చేసిన జిమ్‌ను పరిశీలించారు. ప్రభుత్వ పాఠశాలల్లో, కళాశాలల్లో ఉన్న మెరుగైన ఫ్యాకల్టీని, విద్యార్థులకు ప్రభుత్వం కల్పిస్తున్న అత్యాధునిక సౌకర్యాలను విద్యార్థులు ఉపయోగించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా కొత్తపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాల మాజీ ప్రిన్సిపల్ కంకటాల సత్యనారాయణ పాదాలకు ఎంఎల్ఎ నమస్కారం చేశారు. ఈ కార్యక్రమంలో కూటమి పార్టీల నాయకులు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# సర్పంచ్‌ల నిర్ణయం గ్రామ భవిష్యత్తుపై ప్రభావితం చేస్తుంది




**ఎంఎల్ఎ గిడ్డి బెల్లంపూడి మాజీ సర్పంచ్ బండి మహాలక్ష్మి సన్మానిస్తున్న ఎంఎల్ఎ గిడ్డి, ప్రజా ప్రతినిధులు**

**పి.గన్నవరం వల్లె వెలుగు వే 07**

గ్రామ పంచాయితీలు, పాలకవర్గ సభ్యులు తీసుకునే కీలక నిర్ణయాలు భవిష్యత్తరాలను ప్రభావితం చేస్తుందని ఎంఎల్ఎ గిడ్డి సత్యనారాయణూ చించారూా. క్రవారం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవ వేడుకల్లో ఎంఎల్ఎ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మండల పరిధిలో టిడిపి మండల అధ్యక్షురాలు, వాడ్రేవుపల్లి మాజీ సర్పంచ్ ప్రత్తిపాటి ఉమామహేశ్వరి, బెల్లంపూడి మాజీ సర్పంచ్ బండి మహాలక్ష్మి లతో పాటు అన్ని గ్రామాల మాజీ సర్పంచులకు శాలువాలు కప్పి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఎంఎల్ఎ గిడ్డి సత్యనారాయణ మాట్లాడుతూ గ్రామ స్వరాజ్యానికి ప్రతీకగా, ప్రజాస్వామ్యానికి పునాదిగా, అభివృద్ధికి దిశానిర్దేశం చేసే మహత్తరమైన సందర్భంగా అభివర్ణించారు."గ్రామం బలంగా ఉంటేనే రాష్ట్రం బలంగా ఉంటుంది, రాష్ట్రం బలంగా ఉంటేనే దేశం అభివద్ధి చెందుతుంది" అనే సత్యాన్ని కార్యరూపంలో చూపించేది పంచాయతీరాజ్ వ్యవస్థేనని ఆయన అన్నారు. ఎంపిపి గనిశెట్టి నాగలక్ష్మి మాట్లాడుతూ ప్రజల సమస్యలను ప్రజలే పరిష్కరించుకునే శక్తి ఈ వ్యవస్థలో ఉందని, అదే నిజమైన ప్రజాస్వామ్యమని ఆమె పేర్కొన్నారు. మండల టిడిపి అధ్యక్షురాలు ఉమామహేశ్వరి మాట్లాడుతూ రాష్ట్రంలో పంచాయతీరాజ్ వ్యవస్థను మరింత బలోపేతం చేయడానికి పంచాయతీరాజ్ శాఖ మంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ తీసుకుంటున్న చర్యలు గ్రామాభివద్ధికి కొత్త దారులు చూపుతున్నాయని ప్రశంసించారు. పారదర్శకత, బాధ్యత,ప్రజల భాగస్వామ్యం అనే మూడు సూత్రాలతో గ్రామ పాలనను ప్రజల దగ్గరికి తీసుకువస్తున్నారని తెలిపారు. ఎఎంసి ఛైర్మన్ పెనుమాల లక్ష్మి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు దూరదృష్టి నాయకత్వం గ్రామాల భవిష్యత్తును మారుస్తోందని, సాంకేతికత, మౌలిక సదుపాయాలు, సంక్షేమ పథకాల ద్వారా గ్రామాలను స్వయం సమృద్ధిగా తీర్చిదిద్దే దిశగా ప్రభుత్వం కృషి చేస్తోందని ఆమె అన్నారు.సర్పంచులు, వార్డు సభ్యులు, అధికారులు గ్రామానికి వెన్నెముక్క అని వారు తీసుకునే ప్రతి నిర్ణయం గ్రామ భవిష్యత్తును ప్రభావితం చేస్తుందని పేర్కొన్నారు. యువత, మహిళలు పాలనలో భాగస్వాములు కావాలని,ప్రతి ఒక్కరూ గ్రామాభివృద్ధిలో తమ వంతు పాత్ర పోషించాలని కోరారు. కార్యక్రమం అనంతరం అన్ని గ్రామాల సర్పంచులతో పాటు పంచాయతీ సెక్రటరీలు, పారిశుధ్య కార్మికులను ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో కూటమి నాయకులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర స్థాయి మెగా రైతు మేళాలో పాల్గొన్న మంత్రులు

- హన్మకొండలో ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం
- రైతులకు ఆధునిక వ్యవసాయంపై అవగాహన
- కార్యక్రమంలో పాల్గొన్న తుమ్మల నాగేశ్వర్ రావు, కొండా సురేఖ

**హన్మకొండ, వే 07 వల్లె వెలుగు**



హన్మకొండ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల మైదానంలో ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా నిర్వహించిన రాష్ట్ర స్థాయి మెగా రైతు మేళా ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు, మంత్రి కొండా సురేఖ సహచర ఎమ్మెల్యేలతో కలిసి పాల్గొన్నారు. రైతులకు ఆధునిక వ్యవసాయ పద్ధతులు, ప్రభుత్వ పథకాలు, సాంకేతిక పరిజ్ఞానంపై అవగాహన కల్పించే ఉద్దేశంతో ఈ మేళాను నిర్వహించారు. వ్యవసాయ రంగంలో కొత్త విధానాలు, అధిక దిగుబడులు సాధించే మార్గాలపై అధికారులు రైతులకు వివరించారు. ఈ సందర్భంగా మంత్రులు మాట్లాడుతూ రైతు సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. వ్యవసాయ రంగాన్ని మరింత బలోపేతం చేసేందుకు ప్రభుత్వం అనేక కార్యక్రమాలు అమలు చేస్తోందన్నారు. వినియోగించుకుని లాభదాయక వ్యవసాయం వైపు అడుగులు వేయాలని సూచించారు. మేళాలో ఏర్పాటు చేసిన వివిధ శాఖల స్టాళ్లను మంత్రులు సందర్శించి వివరాలు తెలుసుకున్నారు. వ్యవసాయ యంత్రాలు, విత్తనాలు, ఎరువులు, సాగు పద్ధతులకు సంబంధించిన ప్రదర్శనలు రైతులను ఆకట్టుకున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం రైతులకు అన్ని విధాలుగా అండగా నిలుస్తోందని నాయకులు పేర్కొన్నారు. పంట ఉత్పత్తి పెంపు, మార్కెటింగ్ సదుపాయాల విస్తరణ, సాగునీటి సౌకర్యాల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు, అధికారులు, వ్యవసాయ శాఖ సిబ్బంది, రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. రైతు మేళా ద్వారా వ్యవసాయ రంగంలో కొత్త అవకాశాలపై అవగాహన పెరుగుతుందని అధికారులు అభిప్రాయపడ్డారు.

# నాట్య వసుందరి 2026 అవార్డును కైవసం చేసుకున్న చిన్నారి శ్రీనిధి





**కేసముద్రం, మే 07**

:కేసముద్రం మండలం కోరుకొండపల్లి గ్రామానికి చెందిన సట్ల పావని ప్రభాకర్ ల కుమార్తె చిన్నారి సట్ల శ్రీనిధి ఎంతో ప్రతిష్టాత్మకమైన “నాట్య వసుందరి 2026” అవార్డును అందుకొని గ్రామానికి, మండలానికి, తెలంగాణ రాష్ట్రానికి గర్వకారణంగా నిలిచింది. న్యూఢిల్లీలోని తెలంగాణ భవన్‌లో అత్యంత వైభవంగా గత మూడు రోజులుగా నిర్వహించిన నేషనల్ డాన్స్ అవార్డు ఫెస్టివల్‌లో ఈ అరుదైన గౌరవాన్ని చిన్నారి శ్రీనిధి సొంతం చేసుకుంది. దేశంలోని పలు రాష్ట్రాల నుండి పాల్గొన్న ప్రతిభావంతుల మధ్య తెలంగాణ సంస్కృతి, సంప్రదాయ నృత్య కళను అద్భుతంగా ప్రదర్శించి అందరి ప్రశంసలు అందుకుంది. చిన్న వయసులోనే అసాధారణమైన నాట్య ప్రతిభను కనబరిచిన శ్రీనిధి తన కృషి, పట్టుదలతో ఈ స్థాయికి చేరుకోవడం అభినందనీయం. న్యాయ నిర్ణేతలు సైతం శ్రీనిధి ప్రతిభను ప్రశంసిస్తూ ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈ అవార్డు కేవలం శ్రీనిధికే కాకుండా తెలంగాణ సాంస్కృతిక వైభవానికి లభించిన గౌరవంగా అందరూ కొనియాడుతున్నారు. చిన్నారి విజయంలో తల్లిదండ్రులు సట్ల ప్రభాకర్, పావని ల ప్రోత్సాహం ఎంతో కీలకమైంది. పిల్లల ప్రతిభను గుర్తించి చిన్నప్పటి నుంచే కళల వైపు నడిపించడం వారి గొప్పదనానికి నిదర్శనం. విద్యతో పాటు కళలకు కూడా సమాన ప్రాధాన్యం ఇస్తూ శ్రీనిధిని ప్రోత్సహించిన తల్లిదండ్రులను అందరూ అభినందిస్తున్నారు. కుమార్తె భవిష్యత్తు కోసం వారు చేసిన కృషి ఈ విజయంతో నమోదు అయిందని వారు సంతోషపడుతున్నారు. శ్రీనిధి సాధించిన ఈ ఘనత కోరుకొండపల్లి గ్రామానికి ప్రత్యేక గుర్తింపును తీసుకొచ్చింది. గ్రామ ప్రజలు చిన్నారిని అభినందిస్తూ ఆనందం వ్యక్తం చేస్తున్నారు. భవిష్యత్తులో మరిన్ని జాతీయ, అంతర్జాతీయ అవార్డులు సాధించాలని అందరూ ఆశీర్వదిస్తున్నారు. ఈ విజయానికి ప్రధాన కారకులైన నాట్య గురువు సరిత కి ప్రత్యేక ధన్యవాదాలు, నాట్య కళాకారిని తల్లిదండ్రులు తెలిపారు. శ్రీనిధిలోని ప్రతిభను వెలికితీసి సరైన శిక్షణ అందించిన గురువు సేవలు ప్రశంసనీయం. కళ పట్ల అంకితభావంతో విద్యార్థులకు శిక్షణ ఇస్తూ అనేక మందిని ఉన్నత స్థాయికి తీసుకెళ్తున్న సరిత నిజమైన కళామాతగా నిలుస్తున్నారు. శ్రీనిధి ప్రతి అడుగులోనూ గురువు మార్గదర్శకత్వం ఎంతో తోడ్పడింది. క్రమశిక్షణ, సాధన, నిబద్ధతతో కళను నేర్పించిన ఫలితమే ఈ అవార్డు అని అందరూ భావిస్తున్నారు. న్యూఢిల్లీలో జరిగిన ఈ జాతీయ స్థాయి కార్యక్రమంలో తెలంగాణ పేరు మారుమోగించడం విశేషం. అక్కడికి హాజరైన పలువురు ప్రముఖులు చిన్నారి ప్రదర్శనను ప్రశంసించారు. చిన్నారి నాట్యం చూసి ప్రేక్షకులు చప్పట్లతో అభినందించారు.

# పిఠాపురం నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జి తొలగింపు

## పార్టీ నిర్వహణ కోసం ప్రత్యేక కమిటీ నియామకం



**కాకినాడ ప్రతినిధి :**

కాకినాడ జిల్లా పిఠాపురంలో రాజకీయాలు అనూహ్య మలుపులు తిరుగుతున్నాయి. రెండు దశాబ్దాల కాలంగా టిడిపిని అంతా తానై అన్నట్టు నడిపిస్తున్న ఎస్‌విఎస్‌ఎన్.వర్మపై ఆ పార్టీ అధిష్టానం వేటు వేసింది. ఇన్‌ఛార్జి బాధ్యతల నుంచి తప్పించింది. పార్టీ కార్యకలాపాల నిర్వహణ కోసం ప్రత్యేక కమిటీ నియమించబోతున్నట్టు ప్రకటించింది. అధిష్టానం నిర్ణయంపై వర్మ స్పందిస్తూడ పార్టీ ఏ నిర్ణయం తీసుకున్నా దానికి కట్టుబడి ఉన్నానని ప్రకటించారు. తనతో మంత్రి లోకేష్ మాట్లాడిన తర్వాతే టిడిపిలో నూతన కమిటీ ఏర్పాటు నిర్ణయం జరిగిందని చెప్పారు. జనసేన అధినేత, డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్ ప్రాతినిథ్యం వహిస్తున్న పిఠాపురంలో ఆధిపత్య జోరు ఇరుపార్టీలకు తలనొప్పిగా మారుతోంది. ప్రోటోకాల్ కోసం తరుచూ పట్టుబడుతున్న వర్మపై వేటు వేయడం ద్వారా అడ్డు తొలగించుకునే ప్రయత్నం చేసింది. 2024 అసెంబ్లీ ఎన్నికల్లో సీటు ఆశించగా చివరి నిమిషంలో పవన్ కల్యాణ్ పోటీ చేయడంతో వర్మ త్యాగం చేయాల్సి వచ్చింది. దీంతో పవన్ కల్యాణ్ గెలుపు కోసం వర్మ పనిచేశారు. తన కోసం సీటును వదులుకున్న వర్మను చట్ట సభలకు పంపించే బాధ్యత తీసుకుంటా అని పిఠాపురం ఎన్నికల సభలో పవన్ కల్యాణ్ పలుమార్లు చెప్పుకొచ్చారు. మొదటి విడతలోనే ఎమ్మెల్సీ పదవి ఇస్తానని చంద్రబాబు సైతం ప్రకటించారు. తీరా అధికారంలోకి వచ్చిన తర్వాత వర్మకు ఎటువంటి పదవి దక్కలేదు. ఎమ్మెల్సీ వస్తుందని ఆశించినా భంగపాటు తప్పలేదు. వర్మ స్థానంలో రాజ్యసభ సభ్యులు సాన సతీష్ బాబుకు నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జిగా అప్పగించే అంశంపై అధిష్టానం పరిశీలన చేస్తున్నట్లు సమాచారం.

# గురుకులాల్లో ‘ఆక్వా ప్రాన్’ ఏర్పాటుకు చర్యలు



గురుకుల పాఠశాలలో ఆక్వా ప్రాన్ యూనిట్ ఏర్పాటు చేసే ప్రాంతాన్ని పరిశీలిస్తున్న కలెక్టర్ మహేష్ కుమార్

**ముమ్మిడివరం**

గురుకుల పాఠశాలల్లో నీటిశుద్ధి యంత్రాలతో నీటి సమస్యను అధిగమించేందుకు ఆక్వా ప్రాన్ యూనిట్ ల ఏర్పాటుకు చర్యలు చేపడుతున్నామని కలెక్టర్ ఆర్.మహేష్ కుమార్ పేర్కొన్నారు. ఠానేలంక పంచాయతీ పరిధిలోనిఅంబేద్కర్ సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలను శనివారం ఆయన ఆకస్మికంగా సందర్శించారు. ఆయన మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా వర్షాకాలంలో అధిక వర్షపాతం, తేమ నమోదౌతున్న దృష్ట్యా గురుకుల పాఠశాలలకు ఆక్వా ప్రాన్ పద్ధతి అత్యంత అనువైనదన్నారు. పాఠశాల ఆవరణలో నిర్మాణంలో ఉన్న ‘ఆక్వా ప్రాన్’ విధానంలో నీటి నుంచి మలాన్ని విడదీసి నీటిని శుద్ధి చేసే ప్లాంట్ నిర్మాణాన్ని ఆయన పరిశీలించారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు అధికంగా ఉండే గురుకుల పాఠశాలల్లో సెప్టిక్ ట్యాంకులు త్వరగా నిండిపోవడం ప్రధాన సమస్యగా మారిందన్నారు. దీనికి పరిష్కార మార్గంగా మరుగుదొడ్ల నుంచి వచ్చే వ్యర్థాలతో పాటు విపరీతమైన నీరు కూడా ట్యాంకులోకి చేరడం కారణమన్నారు. సెప్టిక్ ట్యాంకులోకి వెళ్లే నీటిని మధ్యలోనే మళ్లించి, మలాన్ని విడదీసి, శుద్ధి నీటిని మొక్కలకు సరఫరా చేసే ఆధునిక ఆక్వా ప్రాన్ విధానంలో 11 యూనిట్లను రూ.1.10 కోట్లతో నిర్మిస్తున్నట్లు ఆయన వెల్లడిం చారు. ఈ మురికి నీటిని విభజన చేసిన పిదప మలాన్ని సెపరేట్‌గా విడదీసి సేంద్రియ ఎరువుగా మార్చడం జరుగుతుందన్నారు. ఈ నీటిని నేరుగా మొక్కలకు వాడుకోవచ్చునన్నారు. నీటిని ఆర్‌ఒ ద్వారా శుద్ధి చేసి సమీపంలోని మొక్కల పెంపకానికి వినియోగించవచ్చన్నారు. అత్యంత సహజ మైన, ఖర్చు తక్కువ విధానం సెప్టిక్ ట్యాంకును తరచుగా ఖాళీ చేయాల్సిన అవసరం ఉండదన్నారు.ఈ విధానంలో సెప్టిక్ ట్యాంక్ క్లీనింగ్ కోసం చేసే ఖర్చు తగ్గుతుందన్నారు. అలాగే దోమల వ్యాప్తిని అరికట్టేందుకు పర్యావరణానికి మేలు చేస్తుంద న్నారు.అంతే కాకుండా పరిసర ప్రాంతాల్లోని మొక్కలు పచ్చద నంతో నిండి ఉండే ఉండ టమే కాకుండా ఆరోగ్యకర మైన వాతావరణం ఏర్పడు తుందన్నారు. అనంతరం ముమ్మిడివరం సిహెచ్‌సిని ఆకస్మికంగా సందర్శించారు. ఆసుపత్రి నవీకరణ పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ఆయన వెంట ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్ ఇ ఎవిఎస్.రాజన్, డిసిహెచ్‌ఎస్ కార్తీక్, డిఇలు రాంప్రసాద్, రాజేంద్ర, సుబ్బరాజు, నగర పంచాయతీ కమిషనర్ పి.రవివర్మ, తహశీల్దార్ టి.సుభాష్, సంబంధిత శాఖల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# ఉచిత ఇసుక విధానంలో అక్రమాలు అరికట్టాలి : సిపిఐ డిమాండ్

**అమరావతి బ్యూరో :**

రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఉచిత ఇసుక విధానం ఆచరణలో అనేక అక్రమాలు, దందాలకు వేదికగా మారిందని, ఇసుక మాఫియాను అరికట్టి సామాన్య ప్రజలకు సక్రమంగా ఇసుక అందించాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి జి.ఈశ్వరయ్య డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఉచితంగా ఇసుక అందిస్తున్నట్లు ప్రకటిస్తున్నప్పటికీ, వినియోగదారులకు మాత్రం అదనపు భారం తప్పడం లేదని గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. సీనరేజ్, లోడింగ్, రవాణా ఖర్చుల పేరుతో మధ్యవర్తులు, లారీ యజమానులు ఇష్టారాజ్యంగా ధరలు నిర్ణయిస్తున్నారని పేర్కొన్నారు. ప్రస్తుతం ఒక ట్రక్కు ఇసుక ధర రూ.5 వేల నుంచి రూ.10 వేల వరకు పలుకుతోందన్నారు. అధికారికంగా బుకింగ్ చేసుకునేందుకు వెళ్లిన ప్రజలకు ‘స్టాక్ లేదు’, ‘సర్వర్ సమస్య’ వంటి సమాధానాలనిస్తూ, మరోవైపు బ్లాక్ మార్కెట్‌లో ఇసుక విక్రయాలు బహిరంగంగా నిర్వహిస్తున్నారని తెలిపారు. ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతూ అనధికారికంగా ఇసుక తరలిస్తున్నట్లు పేర్కొన్నారు. ఇసుక కొరత, అధిక ధరల ప్రభావంతో సామాన్యులు ఇళ్ల నిర్మాణాలను మధ్యలోనే నిలిపివేస్తున్నారని, మేస్త్రీలు, నిర్మాణ కార్మికులు ఉపాధి కోల్పోతున్నారని ఈశ్వరయ్య ఆందోళన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో క్షేత్రస్థాయిలో కఠిన పర్యవేక్షణ ఉండాలని, ఇసుక మాఫియాను అరికట్టాలని డిమాండ్ చేశారు.

# గ్రోయిన్ల నిర్మాణంతో నదీ కోతకు అడ్డుకట్ట

## బడుగువానిలంకలో గ్రోయిన్స్ నిర్మాణానికి భూమి పూజ చేసి, శిలాఫలకం ఆవిష్కరించిన ఎమ్మెల్యే బండారు

**ఆలమూరు**

నదీ పాతానికి గురవుతున్న రైతుల భూముల పరిరక్షణ కోసం గ్రోయిన్ల నిర్మాణంతో రక్షణ గట్లు పటిష్టపరిచే చర్యలు చేపడుతున్నామని ఎంఎల్ఎ బండారు సత్యానందరావు అన్నారు. బడుగువానిలంకలో గౌతమీ నదిలో రిలయన్స్ పైప్లైన్ ఇండియా లిమిటెడ్ రూ.63.80 కోట్లతో చేపట్టిన నాలుగు గ్రోయిన్ల నిర్మాణానికి ఆయన, కొత్తపేట జనసేన ఇన్‌చార్జి బండారు శ్రీనివాస్‌తో కలిసి శనివారం భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బడుగువానిలంక గ్రామంలో రిలయన్స్ కంపెనీ వారిచే పైప్లైన్ రక్షణ చర్యలు చేపట్టడంతో పాటు, నదీ కోత నివారణ కోసం ఈ పనులు చేపట్టామన్నారు. ఐఐటి మద్రాస్ వారి చేత గ్రోయిన్ల డిజైన్లను పరిశీలింపచేసినట్లు తెలిపారు. బడుగువానిలంకకు చెందిన రైతులు ఎప్పటినుంచో నదీకోతను నివారించాలని కోరుతు న్నారని, దానికి తగ్గట్టుగా గ్రోయిన్ల నిర్మాణం చేపడతారన్నారు. నాణ్యతతో కూడి, ఎక్కడ లోటుపాట్లు



బడుగువానిలంకకు చెందిన రైతులు ఎప్పటినుంచో నదీకోతను నివారించాలని కోరుతు న్నారని, దానికి తగ్గట్టుగా గ్రోయిన్ల నిర్మాణం చేపడతారన్నారు. నాణ్యతతో కూడి, ఎక్కడ లోటుపాట్లు లేకుండా పూర్తి ఆయన అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 EDITOR; M Mahesh Babu RNI No: APTEL/2012/46499Phone No 9849499960,9059696959 Email id: Pallevelugunews9@gmail.com